ఆ మేరకు యస్సీలకు కూడా రిజర్వేషన్ పెంచవలసిన అవసరం ఉంది. దీనిపై ఆలోచన చేస్తారా? మీరు చెప్పిన రిజర్వేషన్ అమలైతే మొత్తం రిజర్వేషన్ శాతం 50 నుంచి 75 శాతానికి చేరే అవకాశం ఉంది, దీనిపై మీ ఆలోచన ఏమిటో చెప్పాలి . According to Art.16(F) of the Constitution of India, reservation should not exceed 50%. That being the case, how it is possible for you to implement the reservation exceeding 50%? అది కూడా చెప్పవలసిన అవసరం ఉంది. ఈ విషయంపై చాలా మంది confusion లో ఉన్నారు. చాలా విషయాలు చెప్పాల్సి వుంది, కాని సమయం లేదంటున్నారు. నేను ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే వున్నారు, వారు కూడా మాట్లాడవలసి ఉంది కాబట్టి నేను ఎక్కువ సమయం తీసుకోను, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

శ్రీ కె. చంద్రశేఖర్ రావు ( గజ్వేల్ ) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మన కౌన్సిల్‌లో జరిగిన చర్చలో ఇంతకు ముందే మాట్లాడిన మిత్రులు ప్రభాకర్ గారితో కలుపుకుని మొత్తం 22 మంది పాల్గొన్నారు. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు, శ్రీ స్వామిగౌడ్ గారు, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, డాక్టర్ కె. నాగేశ్వర్ గారు, శ్రీ కె. జనార్థన్ రెడ్డి గారు, శ్రీ సయ్యద్ అల్తాఫ్ రజ్వీ గారు, శ్రీ మహమ్మూద్ అలీ గారు, శ్రీ ఎ. నర్సారెడ్డి, లీడర్ ఆఫ్ అపోజిషన్ శ్రీ డి.శ్రీనివాస్ గారు, శ్రీ వి. భూపాల్ రెడ్డి గారు, శ్రీ టి. భానుప్రసాదరావు గారు, శ్రీ యస్. జగదీశ్వర్ రెడ్డి గారు, శ్రీ పోట్ల నాగేశ్వరరావు గారు, శ్రీ కె. యాదవరెడ్డి గారు, శ్రీ డి. రాజేశ్వరరావు గారు, శ్రీ బలసాని లక్ష్మీనారాయణ గారు, శ్రీ యం. రంగారెడ్డి గారు, శ్రీ పూల రవీందర్ గారు, శ్రీ యన్. రాజలింగం గారు, శ్రీ గంగాధర్ గౌడ్ గారు, చివరగా శ్రీ ప్రభాకర్ గారు ప్రసంగించి తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు.

వాస్తవానికి నేను ఇక్కడికి కొంచెం ముందుగా రావాలి. కానీ శాసనసభలో సభ్యులు చాలా క్లారిఫికేషన్స్ అడగడం వల్ల కొంచెం సమయం తేడాతో ఇక్కడికి రావడం జరిగింది. ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రం అవతరించి తెలంగాణా శాసనసభ, శాసన మండలి, లెజిస్లేచర్ ఆఫ్ తెలంగాణ కొలువు తీరి రాజ్యాంగబద్ధమైన, రాజ్యాంగ విహితమైన కార్యాకలాపాల నిర్వహణలో మనం ఉన్నాం . నూతనంగా ఏర్పడిన రాష్ట్రం మనది, మనదేమో totally new state, అవతలి వైపు ఉన్నది అవశేష ఆంధ్రప్రదేశ్, State of Andhra Pradesh. ఆ ప్రక్క అన్నీ ఉన్నాయి. మనకి ఇక్కడ కేవలం 71 మంది ఐఏయస్, ఐపియస్, ఐయఫ్‌యస్ అధికారులు మాత్రమే ఉన్నారు. అది కూడా provisionally allocated officers. Districts and towns లో మనకు అడ్మినిస్ట్రేషన్ ఉంది కానీ రాష్ట్ర స్థాయిలో మాత్రం చాలా vacuum ఉంది. అఫీషియల్స్‌కి సంబంధించి ప్రొవిజనల్ ఎలోకేషన్ మాత్రమే జరిగింది గానీ శాశ్వతంగా, పూర్తి స్థాయి ఎలోకేషన్ జరగలేదు. ఒక్కొక్క అధికారిని ఐదు నుంచి ఎనిమిది డిపార్టుమెంట్లకు ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టి ఒక విచిత్రమైన పరిస్థితుల్లో, డోలాయమాన పరిస్థితుల్లో మనం ఉన్నాం . నేను ఇటీవల ఢిల్లీకి వెళ్లినపుడు ప్రధానమంత్రి గారిని కలిసి ఈ విషయం చెప్పడం జరిగింది. వీలైనంత త్వరలో మనకు అధికారులను సమకూరుస్తామన్నారు. ఏమైనప్పటికీ ఉన్నంతలో ఈ రాజ్యాంగ బాధ్యతను పూర్తి చేయవలసిన అవసరం ఉంది.

మిత్రులు మాట్లాడుతూ – గవర్నర్ ప్రసంగంలో ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేదు, వివరాలు లేవు, టైమ్‌బౌండ్ లేదని అంటున్నారు. అధ్యక్షా, గత 40 సంవత్సరాలుగా నేను శాసన ప్రక్రియలో ఉన్నాను, వివిధ హోదాలలో ఉన్నాను. అసలు వాస్తవానికి గవర్నర్ ప్రసంగం గానీ, రాష్ట్రపతి ప్రసంగం గానీ ... Governor's Address is a broad outline of the government policy. Financial support, ఇతర వివరాలన్నీ కూడా బడ్జెట్ స్పీచ్‌లో ఉంటాయి. అందులో చాలా వివరంగా ఉంటాయి, మైక్రో లెవెల్‌లో ఉంటాయి. బడ్జెటులో ఏ పనికి ఎంత, ఏ ప్రాజెక్టుకి ఎంత అన్నది స్పెసిఫిక్ ఎలోకేషన్ ఉంటుంది. ఇది గవర్నర్ స్పీచ్, మ్యాక్రో లెవెల్‌లో ఉంటుంది. మైక్రో లెవల్‌లో ఉండే వివరాలు గవర్నర్ స్పీచ్‌లో ఉండవు. ఉంటాయని గౌరవ సభ్యులు ఎక్స్‌పెక్ట్ చేయకూడదు. Broad perspective of the

government మాత్రమే గవర్నర్ అడ్రస్‌లో చెబుతారు. ఆల్‌మోస్ట్ ఇక్కడ జరిగిన చర్చలే అక్కడ శాసనసభలో కూడా జరిగాయి. ఇవే అభిప్రాయాలు వ్యక్తం చేయడం జరిగింది. కొన్ని స్పెసిఫిక్ అంశాలు మినహాయిస్తే వేరే కొత్తగా తేడాలేమీ లేవు.

అధ్యక్షా, ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్‌యస్ పార్టీ – మేమిద్దరమూ కూడా విడివిడిగా పోటీ చేశాం. ఎన్నికలు మధ్యలో ఉన్న సందర్భంలో యన్‌డిటివి ఛానల్‌కి చెందిన రిపోర్టర్ ఇక్కడికి వచ్చినపుడు నన్ను ఒక క్వశ్చన్ వేశాడు. నేను స్పష్టంగా ఆన్ రికార్డు చెప్పడం జరిగింది. " ఇందులో ఎవ్వరికీ ఎటువంటి అనుమానం ఉండనక్కర్లేదు. పార్లమెంటులో బిల్లు పాసై యాక్ట్ అయింది, ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. రేపు అపాయింటెడ్ డేఅయిన తర్వాత తెలంగాణ ప్రాంతం ఒక రాష్ట్రంగా అవతరించబోతోందంటే, దానికి ఎవరైనా ప్రధాన కారకులున్నారంటే దానికి definite గా శ్రీమతి సోనియా గాంధీ గారే " – అని చెప్పాను. అందులో ఎటువంటి అనుమానం అక్కర్లేదు. I have placed it on record. ఎన్నికలు జరుగుతున్నాయి, అతను నన్ను అడిగాడు – ఏమండీ, ఒకవైపు సోనియా గాంధీ గారి వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని చెబుతున్నారు, at the same time కలిసి పోటీ చేయడం లేదు, భిన్నంగా పోటీచేస్తున్నారు అని క్వశ్చన్ వేశాడు. మేము భిన్నంగా వివిధ కారణాల చేత ఎన్నికలలో పోటీ చేస్తుండవచ్చు, కానీ this will remain in the annals of the history, వారి చొరవతోటే, వారి active initiative వల్లే ఇది పాజిబుల్ అయిందని చెప్పాను. ఈరోజు వారి పుణ్యంతోటే వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో నిల్చొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను officially once again I am placing on record, I want to go on record . Today Telangana State has become possible only because of the serious initiative of Smt. Sonia Gandhi. (సభలో సభ్యుల కరతాళ ధ్వనులు) వారికి తెలంగాణ ప్రజల పక్షాన, మన కౌన్సిల్ పక్షాన హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వారితోబాటు నేడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, దేశ హోం మినిష్టర్‌గా ఉన్న రాజ్‌నాథ్‌సింగ్ గారికి కూడా కృతజ్ఞతలు

తెలియజేస్తున్నాను. వారు వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రులు. బిల్లు పాసు కావడానికి మూడు సంవత్సరాల ముందు నేను వ్యక్తిగతంగా కలిసి నాబాధలు, మంచి చెడులు చెప్పినపుడు, వారు కూడా చాలా గౌరవంగా తీసుకుని ఖచ్చితంగా మేము చేస్తామని నాకు మాట ఇచ్చి, 15 రోజుల్లో వాళ్ల పార్టీ జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో పాస్ చేసి చివరి వరకు నిలిచారు.

తప్పకుండా వారికి ఈ సందర్భంలో మన పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తు న్నాను. ఈ రెండు పార్టీలే గాకుండా జాతీయ స్థాయిలో మాయావతి నేతృ త్వం వహించే బియస్పీ కావచ్చు, లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వం వహించే ఆర్ జెడి కావచ్చు, శరద్ పవార్ కావచ్చు, రామ్ విలాస్ పాశ్వాన్ కావచ్చు, అజిత్ సింగ్... లోక్‌సభలో ప్రాతినిథ్యం వహించే 33 పార్టీలు తెలంగాణ అంశం పట్ల సానుభూతితో ఉండడమే గాకుండా బిల్లు పాస్ అయ్యే సందర్భంలో కొంత గొడవ ఉన్నా, డిస్టర్బెన్స్ ఉన్నా, వాళ్లంతా అవుట్‌రైట్‌గా నిలబడి ఈ బిల్లు పాస్ కావడానికి దోహదపడ్డారు. ఆ పార్టీలకు కూడా ఈ సందర్భంగా నా బాధ్యతగా, తెలంగాణా సంస్కారానికి ప్రతీకగా, గౌరవంగా ఉండే విధంగా ఈ సభా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సహకరించిన వాళ్లు ఎవరైనప్పటికీ కూడా ఇందులో ప్రధాన భూమిక పోషించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వ్యక్తి మాత్రం శ్రీమతి సోనియా గాంధీ గారేనని తప్పకుండా చెప్పవలసిన బాధ్యత మన మీద ఉందని నేను ఆ మాట మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి స్పీచ్ డ్రాఫ్ట్ చేస్తు న్నపుడు మేము ఆలోచించాం. శ్రీమతి సోనియా గాంధీ గారి పేరు అఫీషియల్ డాక్యుమెంటులో పెడితే ఒక వివాదం చేస్తారేమో, ఒక రకమైన ఇబ్బంది వస్తుందేమోనని ఆలోచించి, మనం చెప్పదలుచుకుంది బాజాప్త హౌస్‌లోనే చెప్పవచ్చు, అది హౌస్ రికార్డుల్లో కూడా ఉంటుంది, రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకి తెలుస్తుందని అనుకున్నాం . Today I made it clear in Assembly also. కౌన్సిల్‌లో కూడా నా బాధ్యతగా ఆ విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, టిఆర్‌యస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన మాటకి నూరు శాతం కట్టుబడి ఉంటుంది. Number one priority of the government will be Welfare. నేను ఎందుకు ఈ మాట పదేపదే మనవి చేస్తున్నానంటే – ఉద్యమ సందర్భంగా కావచ్చు, మరొక సందర్భంలో కావచ్చు, గత 40 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్న అనుభవాల ఫలితం కావచ్చు, అందుబాటులో ఉన్న గణాంక వివరాల వల్ల కావచ్చు, నేను చాలాసార్లు చెప్పాను. తెలంగాణ రాష్ట్రంలో సోషల్ కాంపోజిషన్ చూస్తే, ఇక్కడ 85శాతం మంది బలహీన వర్గాల ప్రజలున్నారు. అగ్ర కులాలు కేవలం 15శాతం మాత్రమే. Telangana State is definitely a weaker sections State. కాబట్టి వీకర్ సెక్షన్స్ సంక్షేమానికి మా ప్రభుత్వం అగ్ర తాంబూలం ఇస్తోంది. తెలంగాణాలో యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వాళ్లు 85శాతం ఉన్నారు. తెలంగాణా సోషల్ కాంపోజిషన్ అలా ఉంది. ఈ వర్గాలు సంతోషంగా ఉన్నపుడే, ఈ వర్గాలు అన్ని రకాల అవకాశాలు పొందినప్పుడే తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు సార్థకత ఉంటుంది కాబట్టి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నాం .

అధ్యక్షా, రాబోయే ఐదు సంవత్సరాల ప్రణాళికలో ఖచ్చితంగా ఈ వర్గాల సంక్షేమం కొరకు ఒక లక్ష కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాలని నిర్ణయించాం. ఆ విషయం గవర్నర్ గారి ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. దళితుల అభివృద్ధి కోసం రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తాం . ఈ ఖర్చు విషయంపై చాలా మందికి చాలా అనుమానాలున్నాయి. మిత్రులు ప్రభాకర్‌గారు ఇంతకు ముందు చెప్పారు. గత ప్రభుత్వం, అంతకు ముందున్న ప్రభుత్వాలు, అధికారంలో ఏపార్టీలున్నప్పటికీ విమర్శ కోసం చెప్పడం లేదు . కాంగ్రెస్, టిడిపి కావచ్చు, మరొకరు కావచ్చు. యస్సీ కాంపోనెంట్ నిధులు ఖర్చు చేయడంలో చాలా దారుణంగా వ్యవహరించారు. కొన్ని వేల కోట్ల రూపాయలను డైవర్ట్ చేయడం జరిగింది. ఇది చరిత్ర, మనం కాదనలేం, ఈ ఫండ్స్ డైవర్ట్ అయ్యాయి, సాక్ష్యాలున్నాయి.

4.20 సా. అధ్యక్షా, గత ప్రభుత్వం ఎస్సీ కాంపొనెంట్ నిధులు ఖర్చు చేయడంలో చాలా దారుణంగా ప్రవర్తించారు. కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించడం జరిగింది. దీనిని ఎవరూ కాదనలేరు. చాలా సందర్భాలలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్) ఈ విషయాన్ని పాయింట్ అవుట్ చేసింది కూడా. అందువల్ల గత ప్రభుత్వం అంటే. గతించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక బిల్లును తీసుకువచ్చింది. ఆ బిల్లును తీసుకువచ్చినా కూడా కొత్త పద్ధతిన ఎస్సీల సంక్షేమం కోసం వేరేగా పెట్టారు. ఆ పద్ధతిని మేము వద్దనుకొని ప్రక్కన పెట్టాం.

కచ్చితంగా ఎస్సీ సంక్షేమం కోసం ఖర్చుపెట్టే రూ.50,000కోట్లు ప్రభుత్వంలో ఉండే 54 శాఖలకు ఇచ్చి ఖర్చు పెట్టండి అని చెప్పి వాటిని వృథా చేయడం మాకు ఇష్టం లేదు. ఉదాహరణకు ఈరోజు as it is గా జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 15.4 శాతం మంది ఎస్సీలున్నారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వ ప్లాన్ బడ్జెట్‌లో ఉదాహరణకు రూ.30వేల కోట్లు కాని, రూ.40వేల కోట్లు కాని కేటాయిస్తారనుకుంటే దానిలో 15.4 శాతం ఎంతైతే అంత అంటే దాదాపు రూ.6,000 కోట్లను ప్రభుత్వంలో ఉన్న 54 డిపార్ట్‌మెంట్లకు కేటాయించడం కాకుండా ఆ నిధులను ఎస్సీ వెల్ఫేర్ మినిస్ట్రీకి కేటాయించడం జరుగుతుంది. ఎస్సీ వెల్ఫేర్ మినిస్ట్రీయే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధి కోసం ఏ విధంగా ఖర్చు పెట్టాలనే దాని మీద ప్రణాళికను తయారుచేసి స్ట్రాటజీ రూపకల్పన చేయడం జరుగుతుంది. ఆ డబ్బులో ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా పగడ్బందీగా అనుకున్నవి అనుకున్నట్లు ఆ కార్యక్రమాలు జరగాలంటే ఆ పోర్ట్‌ఫోలియోలు వేరే వారి దగ్గరుంటే ఆ ట్రస్ట్ రాదు, ఆ ఫోకస్ రాదనే ఉద్దేశ్యంతో నా దగ్గరే ఉంచుకొన్నాను. దాని వల్ల నా పని భారం పెరుగుతుంది. అది లెబోరియస్ వర్క్. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ శాఖలను నా దగ్గరనే ఉంచుకున్నాను. ఇంత డబ్బును తీసుకుంటున్నప్పుడు ఈ వర్గాలు ఎందుకు అభివృద్ధి చెందరనే విషయాన్ని ఛాలెంజ్‌గా తీసుకొని ఈ నాలుగు పోర్ట్‌ఫోలియోలను నా దగ్గరనే ఉంచుకున్నాను. తప్పనిసరిగా ఆ అభివృద్ధిని చేసి చూపెడతామని మనవి

చేస్తున్నాను. నూరు శాతం ఫలితాలను సాధిస్తామనే సంపూర్ణ విశ్వాసం నాకుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే దీనిలో పర్టిక్యులర్‌గా దళితుల అభివృద్ధికి సంబంధించి స్ట్రాటజీని డెవలప్ చేద్దామనుకున్నాము. రాబోయే కొద్ది రోజులలో మేము ఆ వివరాలన్నీ మీకు తెలియజేస్తాం.

మరొక మాటను కూడా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని కొత్తగా కొట్లాడి సాధించలేదు. ఎవరో ఒకరు కొట్లాడి తీసుకువచ్చింది కాదు. ఈ దఫా ఉద్యమం నేను ప్రారంభించాను. నాకన్నా ముందు కూడా కొన్ని ప్రయత్నాలు జరిగాయి. చెన్నారెడ్డి గారు ఒక ప్రయత్నం చేశారు. తెలంగాణ జన సభ వచ్చింది. ఇంద్రారెడ్డి గారు చేశారు. తెలంగాణ మహాసభ వచ్చింది. రకరకాల ప్రయత్నాలు జరిగాయి. నేను టిఆర్ఎస్ పార్టీ ప్రారంభించకు ముందే చేసిన వర్క్ గురించి ప్రపంచానికి తెలియని విషయాలు చాలా ఉన్నాయి. అప్పటికే అంతర్గతంగా కొన్ని ప్రణాళికలను రూపొందించుకోవడం జరిగింది. ఈ విషయాలను నిన్న స్పీకర్‌గారి ఫెలిసిటేషన్ సందర్భంగా అక్కడ అసెంబ్లీలో కూడా చెప్పాను. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం 2001 ఏప్రిల్, 27న జరిగింది. కాని వాస్తవంగా అంతకు 10 మాసాలకు ముందే మా మెదళ్లలో తెలంగాణ ఉద్యమం ఉద్భవించింది. దీనికి మేము ప్రణాళికా రచనలు చేస్తూ కూర్చున్నాం.

గౌరవ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి గారు దానిలో మాతో భాగస్వాములు. వారు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ అక్కడ చెప్పడం జరిగింది. దాదాపు 2001 ఏప్రిల్, 27 కు ముందు 10, 11 మాసాలకు ముందే ప్రణాళిక వ్యూహ రచన చేశాము. ఈ దఫా గెలిచి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావాలనే పట్టుదలతో ఆ కార్యక్రమం చేశాము. అంతకుముందే పెద్దలు శ్రీ డి.శ్రీనివాస్‌గారు శాసన సభలో ఉన్నారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు దాదాపు 42 మంది కూడా వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వాలని చెప్పి కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కు మెమోరాండమ్‌ను ఇవ్వడం జరిగింది. తెలంగాణ గురించి వాయిస్‌ను రెయిజ్ చేయడం జరిగింది. ఇవన్నీ చేయడం జరిగింది. కాని, ఒక క్రమపద్ధతిలో, ఒక రాజకీయ పంథాలో, ఒక ప్రత్యేకమైన ప్రజాస్వామ్య

పద్ధతిలో శాంతియుత అహింసా ఉద్యమానికి పెద్ద ఎత్తున స్వీకారం చుట్టింది నేను అధ్యక్షా. తదనంతరం చాలామంది మిత్రులు వచ్చారు. కాని, ఒక పార్టీ పని చేసింది, ఫలానా పార్టీ పని చేయలేదు, ఫలానా సెక్షన్ పనిచేసింది, ఫలానా సెక్షన్ తెలంగాణ కోసం పనిచేయలేదనే పరిస్థితి లేదు. యావత్ తెలంగాణ సొసైటీ కలిసి సాధించుకున్న విజయం ఇది. ఈ గౌరవం, ఈ క్రెడిట్ మొత్తం తెలంగాణ సమాజానికి దక్కుతుంది. మేము ఉంటే అగ్రభాగాన ఉండవచ్చు. We might have championed the cause, but everybody has participated in it. ఒక దశలో కొందరు వచ్చారు. మరొక దశలో మరికొంతమంది వచ్చారు. మొత్తం తెలంగాణ అంతా ఒక్కవైపు నిలబడి బరిగీసి నా తెలంగాణ కావాలని కొట్లాడి సాధించుకున్నాం. మొత్తం తెలంగాణ సమాజాన్ని, దీనిలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాను. వారందరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

ఈ సంక్షేమంలో భాగంగానే పెన్షన్లను మేము ప్రకటించి ఉన్నాము. ఈ పెన్షన్లను ఒక్క మన దేశంలోనే కాదు. చాలా దేశాలలో ఇస్తున్నారు. ఇచ్చే సమయంలో దానికి ఉద్దేశమంటూ ఒకటి ఉంటుంది. ఊరకే ఇవ్వరు. కారణం ఏమిటంటే. that should serve the purpose. ఒక ఆబ్జెక్టివ్ ఉంటుంది. కాని మన దగ్గర రకరకాల ప్రభుత్వాలు కొందరు రూ.70లు ఇచ్చి సరిపెట్టుకున్నారు. కొందరు రూ.200లే ఇచ్చారు. అది సమంజసం కాదని మేము భావించాము. దీనికి సంబంధించి ఎన్నికల ముందు మా పార్టీ కార్యాలయంలో ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించేటప్పుడు ఈ పెన్షన్ల గురించి ఒకరోజు మొత్తం చర్చించాము. ప్రైస్ ఇండెక్స్‌ను కూడా తెప్పించుకున్నాము. ఎంతవరకు దీనిని తీసుకుపోవచ్చు. ఇచ్చి ఏమి ప్రయోజనం? మనం ఏమి ఆశిస్తున్నామని చాలా లోతుగా, విపులంగా చర్చించాము. ఆ విధంగా చర్చించిన తరవాత వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.1000లు పెన్షన్, వికలాంగులకు నెలకు రూ.1500ల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.

అలాగే, చిన్నప్పటి నుంచి నేను హైస్కూల్ విద్యను అభ్యసించేటప్పుడు బీడీ కార్మికుల ఇళ్లల్లో ఉండి చదువుకున్నాను. కాబట్టి వాళ్ల బాధలు నాకు తెలుసు. నేను ఎం.ఎల్.ఏగా ఉన్న నియోజకవర్గంలో కూడా బీడీ కార్మికుల వెతలు అలాగే

ఉండేవి. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని వారు చేస్తున్న పనికి వారికి లభించే భృతి ఏదైతే ఉందో అది వారు సతమతయ్యే విధంగా ఉంది. వారికి సరిపోని విధంగా ఉంది. వారు రకరకాల జబ్బులతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ బాధలు వారికి ఉండకూడదనే ఒక మానవతా దృక్పథంతో నెలకు రూ.1000ల భృతి కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. దానిని కూడా అమలు చేస్తామని తెలియజేస్తున్నాను. చాలా మంది మిత్రులు శాసన సభలో అడిగారు. ఇక్కడ కూడా సభ్యులు రేయిజ్ చేసినట్లు మినిట్స్‌లో రాసుకున్న విషయాన్ని నాకు చేరవేశారు. దీనిని ఎప్పటినుండి అమలు చేస్తారనే వివరాలు చెప్పాలని అడిగారు. నేను ఒక్క మాటను మనవి చేస్తున్నాను. ఇంతకుముందు చెప్పినట్లు... తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రెడిట్ మొత్తం తెలంగాణ ప్రజలది. అందుకోసం పాటుబడ్డ ప్రతిఒక్కరిదని మనవి చేశాను. దానికి కట్టుబడి ఉన్నాము.

ఈ తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాల వల్ల, ఎన్నో ప్రాణ బలిదానాల వల్ల, ఎన్నో పోరాటాలు, ఎన్నో, దీక్షలు, ఎన్నో లాఠీ దెబ్బల వల్ల, ఎన్నో కష్టాలు పడ్డ తరవాత ఇది మనకు సాకారమైంది. దీనికి మేమే ఛాంపియన్లం. మాకు ప్రజలు అవకాశం ఇచ్చారు కాబట్టి మేమే తీర్చిదిద్దుతామనే గర్వం మాకు లేదు. నేను మీ అందరికి హామీ ఇస్తున్నాను. తప్పనిసరిగా ఒక సంయమనంతో, హృదయపూర్వక విధానంతో అందరం కలసి మనం తెలంగాణను నిర్మించుకోవాలి. ఇది మనందరి బాధ్యత. మేము ఒక్కరమే చేస్తామని ఒంటెద్దు పోకడ మేము పోదలచుకోలేదు. ఏ పాలసీని రూపకల్పన చేసినా కచ్చితంగా అన్ని పార్టీలను పిలిచి కూర్చుని మాట్లాడి చేస్తాం. ఎందుకంటే.. ఇక్కడ తెలంగాణకు పునాదిని వేస్తున్నాము. నూతన తెలంగాణ రాష్ట్రం ఎలా ముందుకు వెళ్లాలనే దానికి ఒక మార్గం తయారు చేస్తున్నాము. మేము ఏ ఒక్క చిన్న తప్పు చేసినా అది ముందు తరాల వారికి దెబ్బకొడుతుంది. అటువంటి దెబ్బ తగలవద్దు. భవిష్యత్ తెలంగాణ మంచి పద్ధతిలో తయారుకావాలంటే నిర్మాణాత్మకమైన పద్ధతిలో ముందుకు పోవాలంటే కచ్చితంగా ప్రస్తుతం తెలంగాణలో రోల్ ప్లే చేస్తున్నటువంటి అన్ని పార్టీలు దానికి బాధ్యులు కావలసిందే. అందరం కూర్చుందాం. ప్రతి విషయంలో అఖిల పక్ష

సమావేశం పెడతాం. అఖిలపక్షసమావేశాలను గత ప్రభుత్వాలు కూడా పెట్టాయి. అఖిలపక్ష సమావేశాలను ఎప్పుడు ఏర్పాటు చేసినా అన్ని పార్టీల నుండి అటు అసెంబ్లీ వైపు నుండి, ఇటు కౌన్సిల్‌నుండి కనీసం ఒక్కరికైనా ప్రాతినిధ్యం కల్పిస్తాం. ఏ ముఖ్య విషయంపైన అయినా నిర్ణయం తీసుకునేటప్పుడు అందరం కలిసి కూర్చుని కూలంకషంగా చర్చించి నిర్ణయాలు చేద్దాం. అమలులో కూడా అలాగే భాగస్వాములవుదాం. మాకేమి ఒంటెద్దు పోకడ పోవాలని లేదు. ప్రజలు మాకు అధికారం ఇచ్చారు కాబట్టిమేమే సుప్రీం అనేది మాకు లేదు. అల్టిమేట్‌గా మనందరి కోరిక అందరూ కోరుకుంటున్నట్లుగా, ప్రజలు కోరుకుంటున్నట్లుగా తెలంగాణ ప్రజలు కోటి ఆశలతో ఉన్నారు. వాళ్ల ఆశలు వమ్ము కాకుండా ఉండాలంటే సమిష్టి బాధ్యతగా మనందరం మార్గదర్శకం చేస్తేనే ఒక పగడ్బందీ ప్రణాళికకు రూపకల్పన జరుగుతుంది కాబట్టి అందరం కలసి కూర్చుని ఆ పని చేద్దాం. Day today నిర్ణయాలలో అన్ని పార్టీలను సంప్రతించడం సాధ్యం కాదు కాబట్టి ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలు చేసేప్పుడు మాత్రం అన్ని పార్టీలను భాగస్వాములను చేస్తామని చెప్పి తమ ద్వారా హామీ ఇస్తున్నాను.

ఈ పెన్షన్లతోపాటు గిరిజన వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు ఉపాధి కోసం భూములను కూడా కొని ఇస్తామని చెప్పాం. తప్పకుండా దానిని అమలు చేస్తాం. దళితులకు స్ట్రాటజీ ఏర్పాటు చేసే దానిలో కచ్చితంగా మనం రూరల్ దళితుల గురించి మాట్లాడుకోవాలి. అన్ని రాజకీయ పార్టీలు సమావేశానికి వచ్చినప్పుడు ముందుగానే ప్రిపేరై వస్తారనే ఉద్దేశ్యంతో ముందుగానే చెప్పుతున్నాను. రూరల్‌లో ఉండే దళితులను ఏ విధంగా డీల్ చేయాలి, సెమీ అర్బన్‌లో ఉండే దళితులను ఏ విధంగా డీల్ చేయాలి, పక్కా హైదరాబాద్‌లో అర్బన్‌లో ఉండే దళితులను ఏ విధంగా డీల్ చేయాలి, వాళ్ల అభివృద్ధి కోసం కార్యక్రమాలు పెడితే గ్రామీణ ప్రాంతాలలో ఉండే దళితుల అభివృద్ధి కోసం ఎటువంటి కార్యక్రమాలు ఉండాలి, సెమీ అర్బన్‌లో ఉండే దళితుల కోసం ఎటువంటి కార్యక్రమాలు ఉండాలి, పక్కా హైదరాబాద్‌లో ఉండే దళితులకు ఎటువంటి కార్యక్రమాలు ఉండాలి. గిరిజనులైతే ఎక్కువగా రూరల్‌లోనే ఉన్నారు. కేవలం

ఐదారు శాతం మంది మాత్రమే నగరాలలో ఉంటున్నారు. 95 శాతం మంది వారి, వారి తండాలలోనే, వాళ్ల వాళ్ల ఆదివాసీ గూడేలలోనే ఉంటున్నారు.

అదే విధంగా బీసీలలో కూడా అనేక కుల వృత్తులున్నాయి. వాళ్లలో కొందరు వృత్తులను కోల్పోయినవారున్నారు. కొందరి వృత్తులు బాగానే ఉన్నాయి. వాళ్లను ఏ విధంగా డీల్ చేయాలి, అర్బన్ బీసీలకు, రూరల్ బీసీలకు, ఆర్టిజన్ బీసీల గురించి చాలా లోతుగా చర్చించాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇటువంటి ప్రతిపాదనలతో ఎవరికైనా మంచి ఐడియాలుంటే, ఎవరైన కంట్రిబ్యూట్ చేయదలచుకుంటే దయచేసి రేపు అఖిలపక్ష సమావేశానికి పిలిచేలోపు తమ, తమ అభిప్రాయాలను కంట్రిబ్యూట్ చేస్తే వాల్యుబుల్‌గా ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

ఇకపోతే మైనార్టీల సంక్షేమం విషయానికి వస్తే.. మైనార్టీలంటే వేరే మతస్థుల వారు కూడా వస్తారు. క్రైస్తవులు, సిక్కులు మొదలైనవారున్నారు. కాని, తెలంగాణలో దాదాపు 95 శాతం ముస్లిం మైనార్టీలే ఉంటారు. మిగతా వాళ్లు తక్కువ శాతం ఉంటారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం ఒక క్రిటికల్ యాంగిల్ అధ్యక్షా. గతంలో గ్రామాలలో కూడా ముస్లింలు ఉండేవారు. ఇప్పుడు అక్కడ ముస్లిం జనాభా చాలావరకు తగ్గిపోయింది. ఇప్పుడు ముస్లిం జనాభా అంతా కూడా సెమీ అర్బన్ లోనో, అర్బన్ ఏరియాలలోనో ఉంటున్నారు. వాళ్ల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు ఏమిటి? చర్యలు ఏమిటి? ఏ పద్ధతిలో చేయాలనే దాని గురించి మిత్రులు సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. వాళ్ల సంక్షేమానికి కూడా పెద్ద ఎత్తున నిధులను కేటాయించబోతున్నాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా.. Never before in the history of Andhra Pradesh, ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ఈసారి రూ.1000కోట్ల బడ్జెట్‌ను కేటాయించడానికి మేము శ్రీకారం చుట్టబోతున్నాం. కేవలం ఆ బడ్జెటే కాకుండా జనరల్ బడ్జెట్‌లో కేటాయించే నిధులలో కూడా వాళ్లవాటా ఉంటుంది కాబట్టి వాళ్ల అభివృద్ధి కోసం సూచనలను అందించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, రైతు రుణాల మాఫీ గురించి కొందరు కొన్ని అపోహలను కలిగించడం జరిగింది. చాలా స్పష్టంగా చెప్పాం. రైతుల యొక్క పంట రుణాలు మాఫీ చేస్తామని మేము చెప్పిన దానికి నూటికి నూరు శాతం కట్టుబడి ఉన్నాం. ఎంత ఖర్చు అయినా సరే భరించడానికి సిద్ధంగా ఉన్నాం. ఎందుకంటే.. నేను కూడా రైతునే. చాలాసార్లు చాలా ప్రభుత్వాలు చాలా రకాల రుణాలను మాఫీ చేశాయి కాని మొత్తం భారతదేశ చరిత్రలో చూసుకుంటే ఒకటి, రెండు సార్లు మాత్రమే రైతుల రుణమాఫీ జరిగింది. వేరే ఏ సమయంలో కూడా రైతుల రుణమాఫీ జరగలేదు. వాళ్ల నిర్లక్ష్యానికి గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ శుభ సందర్భంలో రైతాంగానికి కొంత రిలీఫ్ రావాలనే ఉద్దేశ్యంతో ఈ రుణమాఫీ నిర్ణయాన్ని తీసుకున్నాం. ఆ రుణాల మాఫీ గురించి కొన్ని పత్రికలలో కొన్ని తప్పుడు వార్తలు వచ్చాయి. కొన్ని ఆంధ్రా మీడియా చిలువలువలు కూడా చేశాయి. ఉన్నవి లేనట్లుగా, లేనివి ఉన్నట్లుగా కొన్ని అపోహలను కొన్ని మీడియా సంస్థలు సృష్టించాయి. దానిలో లిమిట్స్ ఏమీ పెట్టలేదు. 2013వ సంవత్సరంలో తీసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని, 2014వ సంవత్సరంలో తీసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందనే నిబంధనలు ఏమీ పెట్టలేదు. పంట రుణాలను తీసుకున్న మొత్తానికి ఎటువంటి రెస్ట్రిక్షన్స్ లేకుండా చెల్లిస్తాము. వాటన్నింటిని మాఫీ చేస్తాం. కొన్ని సందర్భాలలో రైతులకు నేరుగా రుణాలు దొరకకపోతే బంగారాన్ని కుదవపెట్టి పంట రుణాలను తీసుకున్నారు. అటువంటి అప్పులను కూడా మాఫీ చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

దీనిలో ఎవరికీ అనుమానం ఉండాల్సిన అవసరం లేదు. పంట రుణమాఫీని తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలను తీసుకున్నాం. 33 శాతం అడ్వాన్స్ చెల్లించాలని సోయాబిన్ రైతులకు గత ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది. మేము అటువంటి ఆంక్షలను ఎత్తి వేశాం. ఇప్పుడు ఆ 33 శాతాన్ని అడ్వాన్సుగా రైతులు చెల్లించాల్సిన అవసరం లేదు.

విత్తనాలు సిద్దంగా ఉన్నాయి. As usual గా వాటిని రైతులు తీసుకోవచ్చు. ఎందుకో తెలియదు కాని, ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం నల్గొండ, మెదక్ రెండు జిల్లాలలో వరి విత్తనాల మీద ఇస్తున్న సబ్సిడీని ఎత్తి వేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని ఎత్తి వేసినా ఆ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందనీ, వాళ్లకు రాయితీ మీద విత్తనాలు సరఫరా చేయాలని, పాత పద్దతినే కొనసాగించాలని అధికారులకు ఆదేశాలనివ్వడం జరిగింది. పాత విధానంలోనే నల్గొండ, మెదక్ రైతాంగానికి కూడా వరి విత్తనాలు సబ్సిడీ పద్దతిపై అందించబడతాయని నేను మనవి చేస్తున్నాను.

దీని తదనంతరం, జనరల్‌గా సభ్యులు చెప్పిన విషయాలు చాలా ఉన్నాయి. ప్రజలు కూడా ఎదురుచూస్తున్నటువంటి, కోరుకుంటున్నటువంటి, తప్పనిసరిగా అమలు కావాల్సిన కొన్ని ముఖ్యమైన ఐటమ్స్ ఉన్నాయి. అన్నింటికన్నా ప్రధానమైనది సాగునీటికి సంబంధించిన విషయం. తెలంగాణ రాష్ట్రం విషయంలో సాగునీటిలో జరిగిన వివక్ష, అన్యాయాలు, ఆ అవమానం, ఆ ఘోష రాసుకుంటే రామాయణం రాసుకోవాలి, వింటే భారతం వినాలి అన్న విధంగా వర్ణనాతీతం. వర్ణనాతీతమైన కష్టాలు తెలంగాణ రైతాంగం అనుభవించింది. 15వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మనందరికి తెలుసు. మనం కూడా కన్నీటితో వాటిని భరించాం. పాలమూరు జిల్లాలో పల్లె పల్లెలో పల్లేరు మొలిచే పాలమూరులోనే అని చెప్పి కవులు పద్యాలు రాసే పరిస్థితి వచ్చింది. ఫ్లోరైడ్‌తో నల్గొండ జిల్లా నాశనమైపోయింది. ఇది తమరి జిల్లానే. ఈ విషయం తమరికి కూడా తెలుసు అధ్యక్షా. గొప్పగా బ్రతకాల్సిన లక్షలాది మంది పిల్లల భవిష్యత్తు నాశనమైపోయింది. ముచ్చర్ల సత్యనారాయణ అనే వ్యక్తి ఆ పిల్లలను తీసుకెళ్లి ప్రధానమంత్రి కాళ్లమీద పడి అయ్యా మా బ్రతుకు ఇలా ఉంది మాకు ఈ దేశ రాజ్యాంగం రక్షణ ఇవ్వదా అని అడగడం జరిగింది. ఇక్కడున్న ముఖ్యమంత్రుల కాళ్లు పట్టుకున్నారు, ఏడ్చారు. దరఖాస్తులు ఇచ్చారు. దండాలు పెట్టారు కాని ఆ బాధ తీరలేదు. చాలా వివక్షకు గురి అయినాము.

నల్గొండ జిల్లా గురించి చెబుతాను. WHO (World Health Organization) చెప్పిన మాటలివి. నా సొంత మాటలు కాదు. పరిస్థితి ఎక్కడ దాక పోయిందంటే.. Struggle for existence.. బోర్లు వేయాలి. ఉన్న భూమిని సాగుచేయాలి. ఉన్నంతలో పంటలు పండించాలి. లేదా వలసపోవాలి. ఆ ఆర్తిలో రైతులు పాపం.. 30, 40, 50 బోర్లు వేసిన రైతులున్నారు. నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న ముచ్చింపల్లి అనే గ్రామంలో బైరా రామిరెడ్డి అనే ఒక్క రైతే తన పొలంలో దాదాపు 54 బోర్లు వేశాడు. దానితో ఆయన పేరే మారిపోయింది. బైరా రామిరెడ్డి కాస్తా బోర్ల రామిరెడ్డి అని పిలవడం జరిగింది. మనందరమూ ఒక భ్రమలో ఉన్నాం. కాని, జరిగిందేమిటంటే.. నల్గొండలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా ఉన్న నీటిని త్రాగడం ద్వారా ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుందని మనందరమూ భావిస్తున్నాము. అది కరెక్ట్ కాదు. WHO కు ఒక పద్ధతి ఉంటుంది. WHO వారు ప్రపంచం మొత్తం మీద ఏ మూలన ఉన్న వారికైనా ఏదైనా పర్టిక్యులర్‌గా ఒక వ్యాధి ఎక్కువగా వస్తుంటే సుమోటోగా వారు వచ్చి సర్వేలు నిర్వహిస్తారు. వాళ్ల సైంటిష్టులు వస్తారు. వాళ్లు సర్వేలు నిర్వహించి ఆ దేశ ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సొల్యూషన్స్ ఇచ్చి పోతారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా ఇచ్చి వెళ్లారు. Those records are there with the Government. వారి దగ్గర ఉన్నాయి. కాని ఆ ప్రభుత్వాలకు దయరాలేదు. ఏమి జరిగిందంటే అధ్యక్షా.. ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న నీటిని బోర్ల ద్వారా లాగి, లాగి పంటపొలాలకు వినియోగించారు కాబట్టి భూమి పై పొర ఫ్లోరైడ్‌తో నిండి ఉంది. ఈ ఫ్లోరైడ్ వల్ల నల్గొండ జిల్లాలో కల్లు తాగినా ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది. అక్కడ పండిన పంటను తింటే దాని ద్వారా ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది. నల్గొండ జిల్లాలో గడ్డి మేసిన పశువులు ఇచ్చిన పాలను తాగిన వాళ్లకు ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది.

ఇవి నా ఫైండింగ్స్ కాదు. WHO వారి ఫైండింగ్స్. It is very much there with the Government of AP. ఈ రకంగా చెప్పి, ఫైనల్‌గా వాళ్లు చెప్పిందేమిటంటే.. కనీసం ఒక దశాబ్దంపాటు ఈ జిల్లా బ్రతకాలంటే ఈ జిల్లాకు సాగునీటికి, తాగునీటికి కచ్చితంగా సర్ఫేస్ వాటర్‌ను సప్లై చేయడం తప్ప వేరే మార్గం లేదు, otherwise, this District is bound to become 'no man zone'. అని అన్నారు.

అంత బాధ పడ్డాం. ఎంత బాధ పడినా కంబైన్డ్ స్టేట్‌లో రిలీఫ్ రాలేదు. ఇప్పుడు రావాలి. వచ్చి తీరాలి. Because this is the Telangana State కాబట్టి ఇప్పుడైనా సరే ఆ జిల్లా ప్రజలకు న్యాయం జరగాలి. ఆ జిల్లా ప్రజల కడగండ్లు దూరం కావాలి. ఉద్యమ ప్రస్తానంలో సాగునీటి రంగానికి సంబంధించి నేనే చాలా పాటలు రాసాను. "గోదావరి, కృష్ణమ్మలు మన తీరంవైపు మళ్లాలి, పచ్చని మాగాణిలలో పంటలు సిరులు పండాలి, సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలి, తెలంగాణ స్వర్ణయుగం కావాలనే" పాటను నేనే రాసాను. ఈ రోజు కావాలి, అయి తీరాలి. అందరికి అనుభవం ఉంది. పెద్దలు డి.శ్రీనివాస్ గారికి అపారమైన అనుభవం ఉంది. 40, 50 సంవత్సరాల నుండి వాళ్లు ప్రజా జీవితంలో ఉన్నారు. వాళ్లు అనేక హోదాలలో పని చేశారు. పిసిసి అధ్యక్షులుగా కూడా పని చేశారు. అందరూ కూడా తెలిసిన వాళ్లు ఉన్నారు. సీనియర్లు ఉన్నారు. అనుభవజ్ఞులున్నారు. ఇంటలెక్చ్యువల్స్ ఉన్నారు. ఎవరో ఒకరం చేయడం కాదు. దయచేసి అందరూ కలిసి ఏ లెక్కన సాధించాలో తెలియజెప్పాలి. దానికి ఆలోచన చేయాలి.

రెండు విషయాలు ప్రస్తావిస్తాను. అధ్యక్షా, ముందుగా గోదావరి బేసిన్ వివరాలు చెబుతాను. మన ప్రాంతంలోనివి కాకపోయినా మనకు ఇతర నదులు కొన్ని వచ్చాయి. మన బేసిన్‌లో లేకపోయినా ప్రాణహిత, ఇంద్రావతి, శబరి మొదలైనవి కావచ్చు.

**4.40 సా.** మన బేసిన్‌లో లేకపోయినా మనం అదృష్టవంతులం. బయటనుంచి వచ్చిన ప్రాణహిత, కడియం, లోయర్ పెన్‌గంగ, శబరి మొదలైనవన్నీ మన తెలంగాణా రాష్ట్రంలో లేకపోయినా అవన్నీ మన తెలంగాణా ప్రాంతానికి వస్తాయి. ముఖ్యంగా మన రాష్ట్రంలో ప్రవహించే నదులు రెండు ఉన్నాయి అవి కృష్ణా, గోదావరి నదులు. మనకు ఈ రెండు నదుల వలన చాలా అన్యాయం జరిగింది. కంబైన్డ్ స్టేట్‌లో గతించిన ఆంధ్రప్రదేశ్‌లో అధికారిక లెక్కల ప్రకారం గోదావరి నదిలో మైనర్, మేజర్, మీడియం అన్ని లెక్కలు కలిపి సుమారు 900 టిఎంసిల నీరు మనకు కేటాయించబడింది. అందులో లేటెస్ట్‌గా ప్రాణహిత నుంచి సుమారు 150 టిఎంసిల నీరు ఉంది. ఈనాడు నిజంగా మనకు 900 టిఎంసిల

నీటిని కేటాయించి ఉంటే సుమారు 90 లక్షల ఎకరాలకు నీరు పారేది. మరి అవి ఎక్కడికి పోయాయి? ఒక్క ఎస్ఆర్ఎస్పి తప్ప, నిజాంసాగర్, కొన్ని చిన్న వాగులు తప్ప భూతద్దం పెట్టి చూసినా సరైన ఆయకట్టు మనకు ఎక్కడా లేదు. వీటికి సంబంధించిన కేటాయింపులు పేపర్లలో ఉన్నాయి, ప్రాజెక్టులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని చెప్పారు కానీ, అవి ఎక్కడా అమలు కాలేదు.

2001వ సంవత్సరంలో మేము ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించారు. దానిని దాదాపు 18 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. దీనికి సంబంధించి మీడియాలోనూ, పత్రికలలోనూ పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాశారు. కానీ 18 నెలలో పూర్తి కాలేదు. మొత్తానికి దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి, దానికి లిఫ్ట్ పెట్టి, స్విచ్ వేయగానే ఆ ప్రాజెక్టు పైపులు పగిలిపోయాయి. ఇది మనం చేసుకున్న ఖర్మ. అలాగే కాంతానపల్లి, ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2 ప్రాజెక్టు మొదలైనవాటివల్ల నీళ్లు రావడం లేదు. అన్ని ప్రాజెక్టుల పనులు పెండింగులోనే ఉంటున్నాయి. ఈ రకంగా అనేక పద్ధతులు జరిగాయి. ఇప్పుడు మనం వీటన్నింటిని ఖచ్చితంగా పూర్తి చేసుకోవలసినవసరం ఉంది.

మొదటగా మీకు బేసిన్ల వివరాలను తెలియజేస్తాను. మన రాష్ట్రంలో ఉత్తర తెలంగాణాలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఈ నాలుగు జిల్లాలు గోదావరి బేసిన్లో ఉన్నాయి. ఇవి వందశాతం గోదావరి బేసిన్లో ఉన్నాయి. ఇక్కడ కురిసిన ప్రతి వర్షపు నీరు గోదావరి నదిలోకే వెళుతుంది. ఇక దక్షిణ తెలంగాణాకు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్, నల్గొండ జిల్లాలు వందశాతం కృష్ణా బేసిన్లో ఉంటాయి. మిగిలిన వరంగల్, ఖమ్మం జిల్లాలు 50శాతం చొప్పున ఈ బేసిన్లలో ఉంటాయి.

ఇక వరంగల్ జిల్లాకు సంబంధించి చూస్తే, హైదరాబాదు నుంచి వరంగల్ వెళ్ళే జాతీయ రహదారికి ఎడమ వైపు గోదావరి బేసిన్, కుడివైపు కృష్ణా బేసిన్ ఉంటుంది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో సుమారు 50శాతం కిన్నెరసాని ఇంకా ఇతర వాగులు గోదావరి నదిలోనూ, వైరా మొదలైనవి కృష్ణా బేసిన్లో కలుస్తాయి.

ఈవిధంగా ఈ ప్రాంతాలన్నీ కృష్ణా గోదావరి బేసిన్‌లో ఉన్నాయి. పై అంశాలన్నీ సభలో ఉన్న పెద్దలు, అనుభవజ్ఞులు అయిన అందరికీ తెలిసిన విషయాలే. అంతేగాకుండా, గోదావరి నదీ ప్రవాహ ఒరవడి ఆంధ్రాప్రాంతానికి అనుకూలంగానూ, తెలంగాణాకు వ్యతిరేకంగానూ ఉన్నది. అలాగే ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. తెలంగాణానికి సంబంధించి లిఫ్ట్ ఉండడం వలన మీ ప్రాంతాలకు నీళ్లురావనే ప్రచారం ఒకటి ఉంది. కానీ, అది సరైనది కాదు. కృష్ణా, గోదావరి నదులలో నీరు తీసుకునే పద్ధతికీ, **we have to re-invent Telangana and we have to re-orient Telangana.** మనమందరం అన్ని పార్టీలు కలిపి కూర్చుని, గతంలో ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కార్యక్రమాలన్నీ పరిశీలించి అన్నీ సమీక్ష చేసి తెలంగాణాకు అవసరమైనవిధంగా మన ప్రజలకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలి. **Telangana certainly needs to be re-invented and it needs to be re-oriented too.** వీటికి సంబంధించిన క్రొత్త ప్రణాళికలు రావాలి. ఉదాహరణకు కాళేశ్వరం తీసుకుంటే అది ఎగువ ప్రాంతంగా ఉంది. మహారాష్ట్ర నుంచి మనకు వచ్చే గోదావరి నదితోబాటు, మానేరు, మంజీర ఉపనదులే కాకుండా, ప్రాణహిత నది వచ్చి కలుస్తుంది. అది జీవనది. ఆ నది ద్వారా మనకు సుమారు 350 నుంచి 450 టిఎంసిల నీరు వచ్చి కలుస్తుంది. మన స్ట్రాటజీ ఈ విధంగా ఉండి, ఆ నీటిని ఉపయోగించుకోవాలి. అలాగే మనకు సింగూరు ప్రాజెక్టు కూడా ఉంది. ఇంకా ఇచ్చంపల్లి ప్రాజెక్టు మొదలుపెట్టలేదు, అది కుట్రల వల్ల ఆగిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో దేవులపల్లి ప్రాజెక్టు కూడా అలాగే ఉంది. ఆ విషయాలన్నీ మనకు తెలిసినవే. ఇవన్నీ గతంలో జరిగినవని మీకు ఒకసారి పునశ్చరణ చేసే ప్రయత్నం చేశాను తప్ప ఎవరినీ నిందించడానికి కాదు. ప్రాజెక్టులలో సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ రెండింటికీ లింక్ ఉంది. నిజాం సాగర్ సుమారు 58 టిఎంసిలతో కట్టబడిన ప్రాజెక్టు.

ఇక నిజాంసాగర్ ప్రాజెక్టు యొక్క చరిత్ర గురించి మీకు చెప్పవలసినవసరం ఉంది. గతంలోనే నిజాముల కాలంలో ఈ ప్రాజెక్టు ప్రారంభించబడడంతో దీనికి నిజాముల పేరు పెట్టడం జరిగింది. సుమారు 110 సంవత్సరముల క్రితమే ఈ

ప్రాజెక్టును నిజాముల కాలంలో ప్రారంభించారు. నిజాములు చాలా గొప్పవారు ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటి ఇరిగేషన్ ప్రాజెక్టు నిజాంసాగర్‌ను సుమారు 58 టిఎంసిలతో కట్టారు. ఆ రోజులలో అంత పెద్ద ప్రాజెక్టు ఎక్కడా లేదు. ఆ నాడు స్థానిక నాయకుల చొరవతో దాదాపు మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడంతో పంటలు పండించడం జరిగింది. **At one point of time, the richest District in Telangana was Nizamabad.** మన ఖర్మకాలి ఈ రోజున తారుమారైంది కానీ, **Nizamabad is known to be the richest District.** ఇక సింగూర్ ప్రాజెక్టుకు సంబంధించి పునాది రాయి వేసిన నాడు నిజామాబాద్ నుంచి బస్సులు వేసుకుని వచ్చారు. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా కర్కశంగా ప్రవర్తిస్తూ, ఘన్‌పూర్ ప్రాంత రైతులకు మట్టికొట్టి దానిని తీసుకున్నారు. ఈనాడు మనకు ఖచ్చితంగా సింగూరు ప్రాజెక్టు కావాలి. నిజాంసాగర్, సింగూరు ప్రాజెక్టుల సిస్టములు పాతగా ఉన్నాయి కాబట్టి, వాటిని అభివృద్ధి చేసుకోవాలి. అదేవిధంగా జుక్కల్‌ను కూడా అభివృద్ధి చేస్తే, సుమారు 15వేల ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంటుంది. వీటికి లిఫ్ట్ లేకుండానే సహజంగా నీరు వచ్చే ప్రాజెక్టులు. వీటిని తక్షణం అమలు చేయవలసినవసరం ఉంది. మన సభ్యుల సహాయసహకారాలతో, అండదండలతో మనమందరం కలిసి కూర్చుని వీటిపై చర్చించి ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసి త్రాగు, సాగునీరును తెలంగాణా ప్రజలకు అందించడానికి అవకాశం ఉంటుంది.

ఈ రాష్ట్రంలో ఎగువన ఉన్న ప్రాంతాలలో కాళేశ్వరం, ఆదిలాబాదులో కడెం ప్రాజెక్టులు ఉన్నాయి. వాటికి సంబంధించి శ్రీరాంసాగర్ నుంచి కడెం వరకు లోయర్ మానేర్ డ్యాం మొదలైనవన్నీ మనకు ఉన్నాయి. మనకున్నటువంటి ఫ్లడ్ ఫ్లో కెనాల్స్, కాకతీయ కెనాల్, ఎస్ఆర్ఎస్పి కాలువలను మరమ్మత్తులు చేసుకోవలసినవసరం ఉంది. అలాగే ఈ ప్రాజెక్టులను అభివృద్ధిచేయడంలో ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ఆలోచించవలసినవసరం ఉంది. అలాగే మిడ్‌మానేరుకు, ఎస్ఆర్ఎస్పి మధ్య మరొక డ్యాం లేదు. ఎందుకంటే ఎస్ఆర్ఎస్పి డ్యాం దెబ్బతినకుండా మధ్యలో ఒక డ్యాం కట్టడం మంచిదని ఇంజనీర్లు కూడా

చెపుతున్నారు కాబట్టి అక్కడ కూడా ఒక డ్యాం కట్టే ఏర్పాటు చేద్దాము. ఈవిధంగా మనం ప్రాజెక్టులకు సంబంధించి ఒక సిస్టమును ఏర్పాటుచేసుకుంటే – దుబ్బాక, సిద్ధిపేట, గజ్వేల్ ప్రాంతాలతోపాటు, నల్గొండ జిల్లాలోని ఆలేరు, భువనగిరి ప్రాంతాలకు మిడ్‌మానేరు ప్రాజెక్టు ద్వారా నీరు ఇచ్చేందుకు అవకాశం ఉంది. అలాగే ఘన్‌పూర్ ప్రాంతాలకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంది. నిజాంసాగర్ ఆయకట్టుకు కూడా సింగూరు ప్రాజెక్టు వలన నీరు రావడానికి ఆస్కారం ఉంది. కాబట్టి, ఆ ప్రకారంగా ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసుకోవలసినవసరం ఎంతైనా ఉంది.

కడెం ప్రాజెక్టు ఫ్లాష్ రివర్‌కు సంబంధించినది. మహారాష్ట్ర నుంచి మన ప్రాంతానికి వస్తున్నది. మిగిలిన నీరు అంటే సుమారు 500 కి.మీ.ల మేర సర్‌ప్లస్ అయ్యి నేరుగా ధవళేశ్వరం వరకూ వెడుతుంది. గతంలో శ్రీ ఎన్.టి.రామారావుగారి హయాములో వెల్లంపల్లి ప్రాంతంలో అందుకు సంబంధించిన పునాది రాయి అక్కడే ఉంది. మనం అక్కడకు వెళ్లితే ఆ రాయి మనల్ని చూసి నాఖర్మానికి నేను ఇక్కడే ఉన్నానని మన తెలంగాణా రైతులను చూసి వెక్కిరించినట్లుగా ఉంటుంది. కడెం ప్రాజెక్టుకు సంబంధించి కొంతమేర అటవీ ప్రాంతం కూడా ఉంది. మనం అటవీ శాఖ అధికారులను అప్రోచ్ అయి వారి నుంచి అనుమతులు తీసుకుని, పనులు చేపట్టవచ్చు. ఆవిధంగా సుమారు 25 టిఎంసిల సామర్థ్యాన్ని మనం తెచ్చుకోవడం ద్వారా చెందూరు ప్రాజెక్టుకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా సదరం ప్రాజెక్టును కూడా బాగుచేసుకుంటే మరి కొంతమేర ఆయకట్టుకు నీరు వచ్చే అవకాశం ఉంది. అదే కోవకు చెందినది మహారాష్ట్రలోని లోయర్ మిడ్‌మానేరు ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆ రాష్ట్రశాసనసభ్యుడు ఆమరణ నిరాహార దీక్షచేస్తే, ఆ రాష్ట్రముఖ్యమంత్రి శాసన సభలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఆ వార్తహిందూ పత్రికలో వస్తే నేను దానిని ఇక్కడ శాసనసభలో కూడా చూపించడం జరిగింది. ఇక లోయర్ పెన్‌గంగకు కూడా ఎక్కువ వరదలు వచ్చే అవకాశం ఉంది. దానివలన థామ్సీ, బేలన్ మొదలైన మూడు మండలాలకు నీరు అందుతుంది. అక్కడ దొరికే మట్టి చాలా మంచిమట్టి. అక్కడ ఎక్కువగా సోయా, కాటన్, మిర్చిలాంటి కమర్షియల్ క్రాప్ వేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి ఆ లోయర్ పెన్‌గంగకు వరదలు రావడం, ఆ పంటలన్నీ కొట్టుకుపోవడం, మనమంతా వెళ్ళి ఆ ప్రాంతాలను పరిశీలించడం జరుగుతుంది. ఆ లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టును పూర్తి చేస్తే, వరద ముప్పు తప్పడమే కాకుండా, ఆ ప్రాంతాలలో సుమారు కొన్ని వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంటుంది. ఈ అంశానికి సంబంధించి మేము మహారాష్ట్ర ప్రభుత్వానికి మొత్తుకున్నాం కానీ, ఏమీ ప్రయోజనం లేకపోయింది. ప్రస్తుత పరిస్థితులు మారాయి కాబట్టి, మనం మరొకసారి ఆ ప్రభుత్వంతో చర్చలు జరిపి త్వరితగతిన ఆ ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే ఆదిలాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది. తెలంగాణా ప్రాంతం మరొక కాశ్మీర్‌లా మారడానికి అవకాశం ఉంటుంది.

మన భారత దేశంలో అత్యధిక వర్షపాతం కురిసే అస్సాంలోని చిరపుంజి తరువాత 12 శాతం అత్యధిక వర్షపాతం గల జిల్లా ఆదిలాబాద్. ఈ ప్రాంతంలో సుమారు 40 శాతం మేర అటవీ ప్రాంతం ఉంది. మిగిలిన 50 శాతం సిటీలు, గ్రామాలు మొదలైనవి ఉన్నాయి. తూర్పు ఆదిలాబాదులో సింగరేణి భూములు, ఇతర పరిశ్రమల భూములు మొదలైనవి ఉన్నాయి. ఇక అక్కడ ఉన్న చెరువులు, కుంటలు తీసేస్తే నికరంగా సాగుకు సంబంధించి వ్యవసాయానికి అనుకూలంగా ఉండే భూమి కేవలం 30 నుంచి 35 శాతం మేర ఉంటుంది. ఈ ప్రాంతం విశాఖ పట్టణంలాగా అభివృద్ధి చెందితే ఎంతో బాగుంటుంది. ఈ ప్రాంతంలో ఎన్నో వాగులు, సెలయేళ్లు ఉన్నాయి. స్వర్ణవాగు, సుద్ధవాగు, పట్టివాగు మొదలైనవి సుమారు 20 నుంచి 25 వరకూ వాగులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో అనేకమైన ప్రకృతి సంపద ఉంది. కాబట్టి, వీటిని వృధా చేసుకోకుండా జాగ్రత్త తీసుకుంటే అసలు నీటికొరతకు ఆస్కారమే ఉండదు. కేవలం రెండు, మూడు వేల కోట్ల రూపాయలతో ఒక ఇంచ్ కూడా ఊరికే ఉండకుండా ఆదిలాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంది. అయినా, మనకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతం ద్వారా అనేక రకాలుగా నష్టం జరిగింది. మనం త్వరితగతిన ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తే, రైతులకు సాగునీరు అందించడానికి ఆదిలాబాదు జిల్లాను కూడా

సస్యశ్యామలం చేయడానికి అవకాశం ఉంటుంది. రాబోయే కొన్ని సంవత్సరాలలో సమస్యలు లేని ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉంటుంది. అలాగే ఆంధ్రాలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా ఎలా ఉంటాయో, కరీంనగర్ కూడా ఆ విధంగానే ఉంటుంది. అంతకు దీటుగా అక్కడ గ్రావిటీ, లిఫ్ట్ఇరిగేషన్ కూడా తక్కువగానే ఉంది. అక్కడ ఎస్ఆర్ఎస్పి, ఫ్లడ్ఫ్లో కెనాల్ కూడా ఉంది. అలాగే తాండూరుకు లిఫ్ట్ పెట్టినట్లయితే, ఎగువ ప్రాంతాలకు కూడా అద్భుతంగా నీరు వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా చేయడం వలన దాదాపు 95 శాతం మేర కరీంనగర్ జిల్లా పూర్తిగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది.

**5.00 సా.** తక్కువ ఖర్చుతో తొందరగా పనులు పూర్తి చేసే ఆస్కారం ఉంది. ఆ దిశగా కరీంనగర్ జిల్లా ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేయవచ్చు. నిజామాబాదు జిల్లాకి సంబంధించి ఇంతకు ముందు కూడా చెప్పాను. అలీసాగర్, గుత్పా వంటి లిఫ్టులు ఈ మధ్యన వచ్చాయి. వాటిని ఎఫెక్టివ్‌గా వాడుకుంటాం . ప్రాణహిత–చేవెళ్ల నుంచి కొంత వాటా ఉంది. దాన్ని కూడా ఎఫెక్టివ్‌గా వాడుకుంటాం. సింగూరు – పిజెసి కూడా చేసుకుంటాం . కౌలాసనాల, వేంపల్లి, మత్తడి ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటాం . ఎల్లారెడ్డి, కామారెడ్డిలో కొన్ని ప్రాంతాలకు ప్రత్యేకంగా నీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. దానికి ఒక స్పెషల్ ప్లాన్ చేసుకుంటే జిల్లాకు సంపూర్ణంగా పాత వైభవం వస్తుంది. కొంత క్రిటికల్‌గా ఉన్నది మెదక్ జిల్లా . మిడ్ మానేరు నుంచి సిద్ధిపేట, దుబ్బాక, గజ్వేల్, నర్సాపూర్ విధంగా 50శాతం తూర్పు మెదక్ జిల్లాకి నీరు వచ్చే ఆస్కారం ఉంది. తూర్పు మెదక్ జిల్లాతోబాటు నల్గొండ జిల్లాలో ఉండే ఆలేరు, భువనగిరి లకు కూడా ఇక్కడ నుంచే నీరు పోయే అవకాశం ఉంది. కాంటూరు లెవెల్స్ కలుస్తున్నాయి. దాంతోబాటు వెస్ట్ మెదక్ జిల్లాకి నీరు రావాలంటే సింగూరు ఫ్రీ అయితే, మెదక్‌లో ఘన్‌పూర్ ఆయకట్టు ఇంప్రూవ్ అయితే పశ్చిమ మెదక్ కళకళలాడే పరిస్థితి వస్తుంది. ఈవిధంగా గోదావారిలో 900టియంసిలు కేటాయింపు ఉండడమే గాకుండా దండిగా గోదావరిలో నీరుంది కాబట్టి సర్ప్లస్ వాటర్ ఎంతైనా

వాడుకునే అవకాశం మనకి ఉంది, అది వేరే వాళ్లకు ఎవ్వరికీ అభ్యంతరం కాదు. కాబట్టి ఈ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి.

వరంగల్ జిల్లాకి సంబంధించి కంతనపల్లి, దేవాదుల ప్రాజెక్టులు పెట్టారు. మనం అనుకున్న ప్రకారం వరంగల్ జిల్లాలో రెండు అర్బన్ సెగ్మెంట్స్‌ఉన్నాయి, అవి వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్ . పది రూరల్ నియోజకవర్గాలున్నాయి. వాటికి నీరు సంపూర్ణంగా రావాలంటే, టిఆర్‌యస్ ఇచ్చిన హామీల మేరకు పది లక్షల ఎకరాలకు నీరు రావాలంటే ఈ రెండు పెద్ద ప్రాజెక్టులు పూర్తి కావాలి. గోదావరి బేసిన్ లో 50 టియంసిల ప్రాజెక్టు ఒకటి, కృష్ణా బేసిన్‌లో ఒక ప్రాజెక్టు కట్టుకున్నట్లయితే వరంగల్ జిల్లా సుభిక్షం అవుతుంది. దేవాదుల క్రింద ఒక రిజర్వాయర్ నింపుకోవాలి. అలాగే కంతనపల్లి క్రింద ఒకటి నింపుకోవాలి. యస్ ఆర్‌యస్‌పి ఎక్సెస్ వాటర్ వస్తే, ప్రాణహిత–చేవెళ్ల ఎక్సెస్ వాటర్ మనకు వస్తే, ఎగ్జిస్టింగ్ కెనాల్ యల్‌యండి ఏదైతే ఉందో దానికి వాటర్ వస్తే, వరంగల్ టౌన్‌తో సహా సదరన్ పార్ట్స్ ఆఫ్ వరంగల్ స్టేషన్ ఘన్‌పూర్, జనగాం లకు నీరు తీసుకొని పోయే అవకాశం ఉంటుంది. గోదావరి నీటితో వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేయవచ్చు. గోదావరి వరంగల్ జిల్లాను ఒడుసుకుంటూ పోతోంది కాబట్టి అది కష్టమైన పనేమీ కాదు. దాన్ని సంపూర్ణంగా చేసుకోవచ్చు. ఇలా ఉత్తర తెలంగాణాలో ఐదు జిల్లాలకు గోదావరి నుంచి తీసుకున్న తర్వాత ఇంకా గోదావరిలో ఎక్సెస్ వాటర్ ఉంటుంది కాబట్టి ఒక రవ్వ హైదరాబాదుకి తాగునీటికి, నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, కోదాడ వరకు తవ్విన కాలువలను ఉపయోగించుకునే స్ట్రాటజీలో గోదావరి జలాలను మనం వాడుకునే అవకాశం మనకి కొంత ఉంటుంది. ఖమ్మం జిల్లాలో 50 శాతం వరకు ఎఫెక్టివ్‌గా వాడుకునే అవకాశం మనకి ఉంటుంది.

కృష్ణా నదిలో మనకి నికర జలాల కేటాయింపు 300టియంసిలు. ఇది అస్యూర్డ్ వాటర్. మిగులు జలాలు77 టియంసిలు ఉంది. నెట్టెంపాడు, కల్వకుర్తి, నల్గొండ జిల్లాలోని యస్‌యల్‌బిసి లకు ఈ 77 టియంసిలు ఉంది. మిగతా వాటికి 300 టియంసిలు ఉంది. ఇక్కడ ఒక మాట చెప్పక తప్పదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి కౌన్సిల్ కొలువు తీరింది. I want to place it

on record. చరిత్రలో ఉండిపోయేది కాబట్టి చెబుతున్నాను, కౌన్సిల్ రికార్డులో ఉండాలని నేను కోరుకుంటున్నాను. రేపు ట్రిబ్యునల్ ముందు వాదించేటప్పుడు కూడా ఇది మనకి ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. చాలా దుఃఖం వస్తుంది, బాధ కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో చేరి తెలంగాణ జీవనం ఎంత విధ్వంసం అయిందో, ఎంత చిక్కి శిథిలమయిందో -ఈ ఉదంతాలను నెమరు వేసుకుంటే మనకి తెలుస్తుంది.

ఒర్జినల్‌గా మనం నిజాం స్టేటులో ఉన్నపుడు, ఆంధ్ర రాష్ట్రం తమిళనాడులో అంతర్భాగంగా ఉన్నపుడు ప్రపోజ్ చేయబడిన ప్రాజెక్టు నందికొండ ప్రాజెక్టు. ప్రస్తుతం ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి ఒర్జినల్‌గా ఆ పేరు కాదు, దాని పేరు నందికొండ ప్రాజెక్టు. నిజాం నవాబు గారు అప్పర్ మానేరు, కోయిల్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులను ఉప నదుల మీద కట్టారు. ఆ తర్వాత ఫ్రెంచ్ ఇంజినీర్లతో గోదావరి మీద ఇచ్ఛంపల్లి కి సంబంధించి సర్వే చేయించారు. అదే ఫ్రెంచి ఇంజినీర్లతో నందికొండ ప్రాజెక్టును కూడా సర్వే చేయించారు. రికార్డులున్నాయి, నేను స్టోరీ చెప్పడం కాదు. ఆర్కిలాజికల్ డిపార్టుమెంటులో మ్యాపులున్నాయి. అది చూస్తే మన కళ్లల్లో జలా జలా నీళ్లు రాలుతాయి. నాగార్జునసాగర్‌కి సంబంధించి ఒర్జినల్‌గా కన్సీవ్ చేసిన సైట్ ఇప్పుడున్నది కాదు. ఇప్పుడున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు సైట్ కాదు. ఇప్పుడున్న సైట్‌కి 19కిలో మీటర్ల ఎగువన ఏలేశ్వరం సైటు ఒర్జినల్ సైటు. ఒకవేళ ఏలేశ్వరం దగ్గర కనుక ప్రాజెక్టు వచ్చి వుంటే నల్గొండ జిల్లాకి పుష్కలంగా నీరు వచ్చేది. నల్గొండ జిల్లాకి ఫ్లోరైడ్ ఖర్మ వచ్చేది కాదు. మన గాచారం బాగాలేక ఆంధ్రప్రదేశ్‌లో నాశనం అయిపోయాం . ఆ నీటిని పూర్తి స్థాయిలో వాడుకునే అదృష్టం మనకి దక్కలేదు. ఒర్జినల్‌గా కన్సీవ్ చేసిన నందికొండ ప్రాజెక్టులో ఆనాడు మద్రాసు స్టేటులో అంతర్భాగంగా వున్న ఆంధ్రకి 60 టియంసి లు, మన తెలంగాణాకి 180 టియంసిలు కేటాయించారు. కానీ మన ఖర్మ 1954లో ఎందుకు ఆనాడు పెద్దలు పొరపాటు చేశారో తెలియదు. I am sorry to say this. మొదట్లో మనకి 180 టియంసిలు, వాళ్లకి 6 0 టియంసిలు అన్నారు. తెలంగాణా భవన్‌లో దీనికి సంబంధించిన మొత్తం సమాచారం సేకరించి పెట్టాం.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జునసాగర్‌కి ఫౌండేషన్ వేయడానికి వచ్చినపుడు మన ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు గారు ఒక ప్రక్క , ఇంకొక ప్రక్కన బెజవాడ గోపాల్‌రెడ్డి గారు నిలబడి వున్నారు, ఆ ఫోటోలు కూడా ఉన్నాయి. ఆ పైలాన్ ప్రోగ్రాములో వీళ్లు పాల్గొన్నారు. ఆరోజు లెఫ్ట్ కెనాల్‌కి 132 టియంసిలు, రైట్ కెనాల్‌కి 132టియంసిలు కేటాయించారు. ఆ తద నంతరం కె.యల్.రావు అనే పుణ్యాత్ముడు మనకు ద్రోహం చేశాడు. ఆంధ్రా వాళ్లకి ఆయన మహనీయుడే, ఎందుకంటే ఆయన మన నోరు నొక్కాడు కాబట్టి. ఆయన ఈ 132 టియంసిలో మరొక 25 టియంసిలు గండి కొట్టాడు, జగ్గయ్య పేట, నందిగామ ప్రాంతాలకు నీరివ్వడానికి. కెనాల్ ఎలైన్‌మెంటు మార్చారు. వాస్తవానికి పాలేరు రిజర్వాయర్‌కి ఆ కెనాల్ రాదు. పాలేరు రిజర్వాయర్‌కి బ్రాంచ్ కెనాల్ వస్తుంది, అంతే. పాలేరు రిజర్వాయర్‌కి ఎగువన గార్ల వరకు ఆ కాలువ రావాలి. కానీ దాన్ని వంకర చేసి ఖమ్మం క్రింద నుంచి తీసుకుని పోయారు. ఖమ్మం జిల్లాకి చెందిన పొంగులేటి సుధాకర్ రెడ్డిగారికి ఆవిషయం తెలుసు. ఎవరు కుట్ర చేశారు, కుట్రదారులు ఎవరో వారికి తెలుసు. ఆ రకంగా ఇందులో కుట్ర జరిగింది. Today I want to place on record . 180 టియంసి ల నుంచి 132టియంసిలకి, తర్వాత మరో 25టియంసిలు తగ్గించారు As on today, according to records, 117 tmc లు మనకి రావాలి. But what we are realising.. పోట్ల నాగేశ్వరరావు గారికి తెలుసు, ఆ బాధ వర్ణనాతీతం . పశ్చిమ గోదావరి జిల్లాకి పోయే కాలువ అక్రమ కాలువ. వాస్తవానికి ఆ కాలువ ఖమ్మం వరకు రావాలి. నేను ఉద్యమంలో ఉన్నపుడు, రైతాంగం వచ్చి – సార్ మీరు మా ప్రాంతానికి ఒకసారి వస్తే బాగుపడతామని అడిగితే, నేను ఖమ్మం జిల్లా ఎల్చూరు మండలానికి పోయాను. అక్కడ ఉన్న పరిస్థితిని చూసి నేను లిటరల్‌గా ఏడ్చాను అధ్యక్షా! ఆ కెనాలు మీద నడిచి తిరిగి వస్తున్నపుడు తెలంగాణా రైతు వచ్చి నాచేతులు పట్టుకున్నాడు. మామిడి తోటలు, బత్తాయి తోటలు పెట్టుకుని ఏదో ఒక విధంగా బతుకుతున్నారు. మోటర్ల ద్వారా వారానికి ఒకసారి ఆ తోటలకు నీళ్లు వాడుకుంటుంటే మోటర్లను పట్టుకపోతున్నారని చెబుతూ దండం పెట్టి నా

చేతులు పట్టుకుని, సార్ మీరు ఆంధ్రోళ్లను బెదిరించండన్నాడు. తెలంగాణాలో పుట్టి, తెలంగాణ బిడ్డలైవుండి, తెలంగాణా నుంచి అక్రమంగా నీరు పోతుంటే, వారానికోసారి తడి మామిడి, బత్తాయి తోటలకు పెట్టుకుంటుంటే, బెగ్గర్స్‌లా పరిస్థితి ఉందంటే నిజంగా చెబుతున్నాను, నా కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగాయి. ఎప్పుడు తెలంగాణాకి ఈ పరిస్థితి నుంచి విముక్తి కలుగుతుందోనని బాధ పడ్డాను.

అధ్యక్షా, నల్గొండ జిల్లాకి చెందిన ఎమ్మెల్సీ పూల రవీందర్ గారు ఇక్కడే ఉన్నారు. వాస్తవానికి నల్గొండ జిల్లాకి సంబంధించి మన బతుక్కి ఈనాటికి ఆయకట్టు 3.5లక్షల నుంచి 4లక్షల ఎకరాలు దాటదు. ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారి నియోజకవర్గం కట్ట మొదటే ఉంటుంది. పేరు నాగార్జునసాగర్ నియోజకవర్గం కానీ ఆ నియోజకవర్గంలో టెయిలెండ్ భూములకు మాత్రం నీళ్లు రావు. ముత్యాల బ్రాంచ్ కెనాల్ ఉంది, 14 ఏళ్ల నుంచి చూస్తున్నాను, నీళ్లు మాత్రం పోవు. అంతా కలిపి చూస్తే, ఖమ్మం జిల్లాలోని లక్షలు ఎకరాలు, నల్గొండ జిల్లాలో లిబరల్‌గా ఆంధ్రా దొరలు ఇస్తే 3.5లక్షల నుంచి 4లక్షల ఎకరాలు అంటే మొత్తం ఐదు లక్షల ఎకరాల ఆయకట్టు . Really what we realise from Nagarjuna Sagar left canal is 55tmc only. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌కి సంబంధించి 180 టియంసి ల నుంచి 55 టియంసిలకి వస్తే, ఎక్కడికి పోయాయి ఆనీళ్లన్నీ . కాకి ఎత్తుకపోయిందా, కొంగ ఎత్తుకపోయిందా, ఎవరు తీసుకెళ్లారు? మా నీళ్లు మాకు కావాలి. ఆ చరిత్ర తవ్వాలి. ఆరోజు సోనియాగాంధీ గారిని కలిసి రిక్వెస్ట్ చేశాను, ఆమె చొరవ తీసుకుని ప్రధాన మంత్రి గారికి ఫోను చేసి మాట్లాడితే, బ్రజేష్ ట్రిబ్యునల్‌ను పొడిగించారు. ఆ తీర్పు ఫైనల్ కాలేదు. ఈలోపు మన అదృష్టం కొద్దీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. రాజ్యాంగపరమైన ప్రక్రియ అంతా పూర్తయి దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడ్డాం .

Now, we will implede in the Krishna tribunal as Telanga State. Southern Statesలో మనం కూడా ఒక స్టేట్ అయ్యాం కాబట్టి మనం ఇంప్లీడ్ కావలసిందే ట్రిబ్యునల్‌లో. అందరమూ కలిసి ఒక స్ట్రేటజీ ఎవాల్వ్ చేయవలసిందే. అడ్వకేట్ జనరల్‌పెళ్లి పోరాటం చేయవలసిందే. జరిగిన అన్యాయం తీవ్రంగా ఉంది కాబట్టి, I know the intensity of the problem కాబట్టి, భారతదేశంలో ఒక కొత్త చరిత్ర

సృష్టించే విధంగా అవసరమైతే ఆ ట్రిబ్యునల్ ముందుకి ముఖ్యమంత్రి హోదాలో నేనే పోయి వాదిస్తానని మనవి చేస్తున్నాను. హక్కులు మాత్రం వదులుకోవడానికి సిద్ధంగా లేమని మనవి చేస్తున్నాను. జరిగిన అన్యాయాన్ని సవరించడానికి ఇంత కంటె మార్గం మరొకటి లేదు. ఆ పద్ధతిలో జరగాలి. అది నాగార్జునసాగర్ కథ.

ఇక యస్‌యల్‌బిసి విషయానికి వస్తే – అది 35 ఏళ్ల కథ. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అయిపోతుంది, వెలుగోడు అయిపోతుంది, వెలిగొండ అయిపోతుంది, సొరంగాలు అయిపోతాయి, వందల కిలోమీటర్ల కాలువలు తవ్వుతారు కానీ 35 ఏళ్ల నుంచి ఉన్న యస్‌యల్‌బిసి మాత్రం ఎక్కడ వేసిన గొంగిలి అక్కడే ఉంది. శ్రీశైలం టన్నెల్ పని పూర్తి కాదు. పోతిరెడ్డిపాడు, వెలుగోడు మొదలైన వాటికి రాని సాంకేతిక సమస్య ఒక్క శ్రీశైలం ప్రాజెక్టుకే వస్తోందా? కానీ ఇప్పుడు తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది. ఎట్టిపరిస్థితుల్లో నల్గొండ జిల్లా బాధ తీరడానికి, 12 నియోజకవర్గాలలో 12 లక్షల ఎకరాలలో నీళ్లు కళ్ల చూడడానికి టాప్ ప్రయారిటీ ఇచ్చి ఖచ్చితంగా అందరమూ కాన్‌సంట్రేట్ చేసి, తప్పకుండా జిల్లాకి టాప్ ప్రయారిటీ ఇచ్చి సత్వరమే ఒకటిన్నర, రెండు సంవత్సరాలలో యస్‌యల్ బిసి పూర్తి చేయాలి. టన్నెల్‌కి వాళ్లు ఏవిధంగానైతే 30రోజుల ఫ్లడ్ నీళ్లు తీసుకుంటున్నారో మనం కూడా అలాగే ఫ్లడ్‌లో తీసుకోవాలి, బాజాప్తా చట్ట ప్రకారం తీసుకోవాలి. అదే విధంగా మూసీ ప్రాజెక్టును పెంచుకోవాలి. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు మూసీ ప్రాజెక్టు నీళ్లు పోతాయా అనే విషయాన్ని సాంకేతిక నిపుణులను అడగాలి. అన్ని బాధ్యతలు తీసుకుని చేయాలి.

పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో మీకు తెలుసు. ఆర్‌డియస్ ప్రాజెక్టు బచావత్ ట్రిబ్యునల్ దయతలచి ఇచ్చిన ప్రాజెక్టు. దాన్ని బాంబులు పెట్టి గేట్లు పగలగొట్టి ఏవిధంగా నాశనం చేశారో మీకు తెలుసు . జూరాల నిన్న మొన్నటి వరకు కుంటి నడక నడిచింది. మా ఉద్యమం పుణ్యమా అని జూరాల ప్రాజెక్టుకి టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొంత డబ్బు ఖర్చు పెడితే ఇప్పుడిప్పుడే ఈ మధ్యే ఆయకట్టు లక్ష ఎకరాలకు టచ్ అవుతోంది. ఆర్‌డియస్ నాశనం అయిపోయింది. దాని ఆయకట్టు పునరుద్ధరణ కావాలి. ఆ ప్రాజెక్టుకి

సంబంధించిన 15.9టియంసిల నీళ్లు మనకు రావాలి. తెలంగాణా అనగానే లిఫ్ట్ అంటారు, మీకు నీళ్లు ఎక్కడ వస్తాయని అంటారు. లిఫ్ట్ కాదు, బ్రహ్మాండంగా అవకాశాలున్నాయి. జూరాల నుంచి పాకాల వరకుండే కెనాలు 400 కిలోమీటర్ల లెంగ్త్ నిట్టనిలువున మహబూబ్‌నగర్‌ను ।లుస్తూ, నల్గొండ జిల్లా సౌత్ నుంచి ఈస్ట్ వరకు చీలుస్తూ , వరంగల్ జిల్లాను సౌత్ నుంచి ఈస్ట్ వరకు చీలుస్తూ, 400కిలోమీటర్లు ఒక లిఫ్ట్ లేకుండా, ఒక మోటరు లేకుండా, ఒక యూనిట్ విద్యుత్ అవసరం లేకుండా గ్రావిటీ ద్వారా ప్రవాహంగా నీళ్లు పోతాయి. అద్భుతమైన ప్రాజెక్టు ఇది. దీన్ని టేకప్ చేయమంటే ఆంధ్రా పాలకులకు చేతులు రాలేదు. కానీ ఆరు నూరైనా ఎట్టి పరిస్థితుల్లో దాన్ని వందశాతం సాధ్యం చేస్తాం. జూరాల క్రింద గుర్రంగడ్డ అనే ఊరు ఉంటుంది. అక్కడ కృష్ణా నది రెండుగా ।లుతుంది. మధ్యలో 1500ఎకరాల జాగా ఉంటే దాన్ని ఒక గ్రామంగా చేసుకుని , దానికి గుర్రంగడ్డ అనే పేరు పెట్టుకున్నారు. అక్కడ ఒక కట్ట, ఇక్కడొక కట్ట వేసుకుంటే కృష్ణా రివర్‌కి డైవర్షన్ ఆనకట్టగా ఉంటుంది. సబ్‌మెర్జెన్స్ రాదు. అక్కడి నుంచి నీరు కాలువల ద్వారా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు సాగునీరు, మంచినీరు ఇస్తూ, చెరువులు నింపుతూ బ్రహ్మాండంగా ముందుకు సాగుతుంది. ఆ కాలువ త్రవ్వి తీరుతాం, దాన్ని రియాలిటీ చేసుకుంటాం . దీనికి మనమందరమూ కలిసి పూనుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, దానికి మించిన ప్రాజెక్టు పాలమూరు ఎత్తిపోతల పథకం. పాలమూరు జిల్లాకు ఒక అద్భుతమైన వరప్రదాయిని . ఒక పాలమూరు జిల్లాకే కాదు, నాలుగు జిల్లాలకు అద్భుతంగా పని చేసే ప్రాజెక్టు పాలమూరు ఎత్తిపోతల పథకం . ఇంతకు ముందు మిత్రులు యం.యస్. ప్రభాకర్ రావుగారు మాట్లాడుతూ – హైదరాబాదులో మూడు, నాలుగు రోజులకు ఒకసారి తాగు నీరు వస్తోందని చెప్పారు. వాస్తవం, అంతటా కాకపోయినా కొన్ని ప్రాంతాలలో సమస్య ఉంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలు గా పని చేస్తున్న వాళ్లు పోతుంటే వారిని ప్రజలు నిలదీస్తారు. అందువల్ల వారు ఇక్కడ సభలో చెబుతున్నారు. అది వాస్తవం .

హైదరాబాదుకి నీళ్లిచ్చే విషయానికి సంబంధించి ఇన్ని రోజులు మనల్ని గందరగోళానికి గురి చేశారు. Hyderabad city is very much in Krishna basin. Hyderabad deserves a share in Krishna river. గోదావరి నుంచి నీళ్ల తెచ్చే అవసరం లేదు. అయితే మన సిటీ మన అవసరాలు కాబట్టి అక్కడి నుంచి కూడా నీళ్ల తెచ్చుకుంటాం. కానీ వాటాల ప్రకారం, లెక్కల ప్రకారం Hyderabad has a share in Krishna river. హైదరాబాదు, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలు ఖచ్చితంగా కృష్ణా బేసిన్‌లో ఉంటాయి. రంగారెడ్డి జిల్లా మధ్యలో వచ్చింది. Hyderabad district as a whole కృష్ణా బేసిన్‌లో ఉంటుంది. ఇక్కడొక మాట మనవి చేయాలి. ఒకప్పుడు రంగారెడ్డి జిల్లా ప్రాంతాన్ని కూడా కలిపి హైదరాబాదు డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేశారు, పెద్దలు డి.శ్రీనివాస్ గారికి ఆ విషయం తెలుసు.

యన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి అయిన సందర్భంలో చెన్నై సిటీకి, అప్పట్లో మద్రాసు అనే వారు, మంచినీళ్లు కావాలని అడిగితే ఇచ్చారు. అది మన కృష్ణా బేసిన్‌లో లేదు, మన రాష్ట్రానికి సంబంధించిన పట్టణం కాదు. అయినా మానవతా దృక్పథంతో రాష్ట్రాలు వేరైనా, దేశమంతా ఒక్కటే కాబట్టి ఒక సాంప్రదాయం ఉండాలని మహారాష్ట్ర– 5టియంసిలు, కర్ణాటక–5టియంసిలు, ఆంధ్ర ప్రదేశ్–5టియంసిల నీటిని మద్రాసుకి ఇచ్చారు. కాలువ తవ్వారు, నీళ్లు సుభిక్షంగా పోతున్నాయి, పెద్దలందరికీ ఆ విషయం తెలుసు . ఆరోజు యాక్ట్‌లో ఉంది. మద్రాసుకి ఇచ్చిన ఐదు టియంసిల వాటాలో మన తెలంగాణ షేర్ కూడా ఉంది. 1.3టియంసిలు కట్ చేశారు, ఎక్కడో చూపించారు. నా సిటీ కాదని నేను మద్రాసుకి నీళ్లిచ్చినపుడు, కృష్ణా బేసిన్‌లో ఉన్న నా సిటీ సంగతేమిటి? నా సిటీ యొక్క పారిశ్రామిక అవసరాలు ఏమిటి? నా సిటీ యొక్క తాగునీటి అవసరాలు ఏమిటి? International and National Water Laws ప్రకారం, అంతర్జాతీయ, జాతీయ జల విధానాల ప్రకారంగా drinking water takes top priority over every thing. More over, historical city like Hyderabad deserves top priority. కాబట్టి రేపు మేము బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు పెడతాం, 30, 40ఏళ్ల ప్రణాళికకు సరిపడేలా నా హైదరాబాదు సిటీకి 50టియంసిలా,

60 టియంసిలా, లేక 70 టియంసిలా ముందు ఆ నీటి కేటాయింపును అక్కడ పెట్టిన తర్వాతే కృష్ణానది జల పంపిణీ చేయాలని మేము పట్టుపడతాం . మద్రాసుకి ఎలా ఇచ్చారో అదే విధంగా హైదరాబాదుకి కూడా నీళ్లను కేటాయించుకుంటాం . కేటాయించుకున్న తర్వాత సింగూరుని ఫిల్ చేసుకుంటాం. అది లాంగ్ రన్ స్ట్రేటజీలో మనకి ఉంటుంది. ఆ ప్రకారం స్ట్రేటజీ ఏర్పాటు చేసుకుంటాం.

అధ్యక్షా, హైదరాబాదుకి నీళ్లు కావాలి. ఎన్ని కథలు చెప్పారు అధ్యక్షా! ఎన్ని వినాలి మనం ! పుట్టంగడి, అక్కంపల్లి రిజర్వాయర్, సుంకిశాల అంటారు, శ్రీశైలం నుంచి తేవాలని అంటారు, నాగార్జునసాగర్ నుంచి తేవాలని ఇంకొకరు అంటారు. పుణ్యాత్ములు కొందరు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తేవాలని అంటున్నారు. ఎక్కడ ఎల్లంపల్లి, ఎక్కడ హైదరాబాదు? 200 కిలోమీటర్ల పంపింగ్‌కి ఎన్ని వేల మెగా వాట్ల విద్యుత్ కావాలి? సిటీ ప్రజలకి తాగునీరు ఇవ్వడానికి మెట్రో వాటర్ వర్క్స్/ జలమండలి ఎన్ని వేల కోట్ల కరెంటు బిల్లు కట్టాలి? ఇది ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మాయ ! నేను చెబితే నమ్మబుద్ధి కాదు. వింతగా అనిపిస్తుంది, కానీ అది సత్యం. పాలమూరు ఎత్తిపోతల పథకంలో 400కిలోమీటర్ల గ్రావిటీ కెనాలు ద్వారా నీళ్లు ఇవ్వబోతున్నాం. జూరాల టు కొందుర్గు వరకు జస్ట్ 51టు 52 కిలోమీటర్లు లిఫ్ట్ చేస్తారు, నాలుగు జిల్లాలకు ఇది వరప్రదాయిని. మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గంలో కొందుర్గు అనే మండలం ఉంది. ఆ మండలంలో లక్ష్మీదేవిపల్లి అనే గ్రామం ఉంది. అది 670మీటర్ల కాంటూరులో ఉంది. అది మొత్తం మహబ్యూబ్‌నగర్ జిల్లాలో highest contour and highest contour in Telangana also. అక్కడ ఒక ప్రాజెక్టు కట్టి 52కిలోమీటర్లు లిఫ్ట్ చేస్తే, అది కూడా వన్ గోల్ లిఫ్ట్ కాదు . తక్కువ మెగావాట్ల కరెంటుతో, కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉండేలా నీళ్లు తెచ్చుకోవచ్చు.

5.20 సా. తక్కువ విద్యుత్‌తో, తక్కువ కాస్ట్‌తో జూరాల ప్రాజెక్ట్ నుండి ఇప్పుడు నేను చెప్పిన గుర్రం గడ్డ కృష్ణా ఆనకట్ట నుండి లిఫ్టు పెట్టుకున్నట్లైతే, పాలమూరు ఎత్తిపోతల పథకం కొందుర్గు మండలం, లక్ష్మీదేవ పల్లిలో వంద టిఎంసీల నీటి ప్రాజెక్టును నిర్మించుకుంటే మొత్తం మహబూబ్ నగర్ జిల్లాకు

నెత్తిమీద కుండ పెట్టుకున్నట్టు ఉంటుంది. అలాగే భీమా ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి. నెట్టెంపాడుకు మినహాయింపు నిచ్చారు. నెట్టెంపాడు కల్వకుర్తికి అవతల ఉంటుంది. కాని కల్వకుర్తి, భీమాను దీనిలోకే ఇంటిగ్రేడ్ చేసుకుంటే, భీమాకున్న 20 టిఎంసీల అలొకేషన్ కూడా దీనిలోకే పెట్టుకున్నట్లైతే, అద్భుతమైన సిస్టమ్‌ని ఇంటిగ్రేడ్ చేసుకున్నట్లైతే, ఈ పాలమూరు ఎత్తిపోతల పథకం నాలుగు జిల్లాలకు వరప్రదాయిని అవుతుంది. మొత్తం మహబూబ్ నగర్ జిల్లాలోని 14 నియోజక వర్గాలకు నీరందించవచ్చు. నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీరందించడమే కాకుండా నల్గొండ జిల్లాలోని దక్షిణ ప్రాంతమైన దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు కాలువల ద్వారా నీరు అందించవచ్చు. అదేవిధంగా, పశ్చిమ రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, వికారాబాద్, పరిగి, చేవెళ్ల నియోజక వర్గాలకు గ్రావిటీ నీరు వస్తుంది. వీటన్నింటిని మించి హైదరాబాద్‌కు కొందూరు నుండి కాలువల ద్వారా లిఫ్టు అవసరం లేకుండా మంచినీరు మొత్తం లభిస్తుంది. చాలా తక్కువ ఖర్చుతో 365 రోజులు రెండు సార్లు నీరందించవచ్చు.

హిమాయత్ సాగర్ మరియు ఉస్మాన్ సాగర్‌లు రెండు కూడా పూర్తి నీటి మట్టంతో ఎప్పుడూ కళ, కళ లాడుతూ నిండి ఉంటాయి. అవసరమైతే మధ్యలో ఇంకొక రిజర్వాయరు మనం కట్టుకున్నా ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఆ విధంగా హైదరాబాద్‌కు నీరు అద్భుతంగా పుష్కలంగా అందించవచ్చు. "అన్నీ ఉన్నా, అల్లుని నోట్లో శని అన్నట్లు" ఇదివరకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాం కాబట్టి, అక్కడ ఉన్నది ఒకటి, చూపించింది ఇంకొకటి, మార్గం పట్టించింది ఇంకొకటి. కాబట్టి ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం, మన నిపుణులైన ఇంజనీర్లను కూడా పిలిపిస్తాను. మొత్తం అన్ని పార్టీల నాయకులం కూర్చుందాం, అన్ని జిల్లాల నాయకులం కూర్చుందాం చర్చించుకుందాం. సమిష్టిగా నిర్ణయం తీసకుందాం. మాకేం గర్వం లేదు, మేమేమి గర్వపడతలేము. ఎందుకంటే, తల్లితండ్రులు నా జీవితానికి ఈగడ్డమీద జన్మను ఇచ్చిన దానికి "తెలంగాణ ఉద్యమానికి ఛాంపియన్ చేసిన గౌరవమే" నాకు పెద్ద గౌరవం. రాష్ట్రం వచ్చింది. నాకు ఒక లక్ష జన్మలకు సంతృప్తినిచ్చే పేరు వచ్చింది. నాకు దానికి మించిన పేరు ఏమి అక్కరలేదు.

కొన్ని కారణాల వల్ల రాజకీయాల్లో నేను ఉండాల్సి వచ్చింది. పోటీ చేయడం జరిగింది. రాష్ట్రతొలి ముఖ్యమంత్రిగా పని చేసే అవకాశం వచ్చింది. దీని తరవాత ఇంకేదో పొముకుందామని నాకు లేదు. ఒకవేళ ఉందంటే, అది ఒకటే ఉంది. మనం పోరాటాలు చేశాం, మనం జైలుకు వెళ్లాం. మనలాగా మన బిడ్డలు పోరాటాలు చేస్తూ జైలుకు వెళ్లకుండా తెలంగాణ బిడ్డలు భవిష్యత్తులో బంగారు బ్రతుకు బ్రతకాలని నా కోరిక. అందుకే రాజకీయ అవినీతిని బొంద పెడతానని నేను ప్రతిజ్ఞ తీసుకున్నాను. వంద శాతం ట్రాన్స్‌పరెంట్‌గా జీరో శాతం పొలిటికల్ కర్షన్‌తోని, చిత్తశుద్ధితోని ఈ ప్రణాళికలు అమలు చేసే బాధ్యత నేనే తీసుకున్నాను. దానికే పెద్దలందరి సహకారం నేను కోరుతున్నాను. ప్రజలందరి సహకారంతో, అన్ని పార్టీల సహకారంతో ప్రాజెక్టులు నిర్మించుకొని ముందుకు పోదామని మనవి చేస్తున్నాను.

చిన్న నీటిపారుదల అంశాన్ని తీసుకుంటే, మనది కాకతీయ రెడ్డి రాజుల గొప్ప రాజ వంశం. 11వ శతాబ్దంలోనే అద్భుతంగా ప్రపంచానికి వాటర్ షెడ్ అంటే ఏమిటో ప్రాక్టికల్‌గా ఆచరించి రుజువు చేసి చూపించిన రాజ వంశం మన కాకతీయ రెడ్డి రాజుల వంశం. నీరు పారుడంటే ఏమిటో గొలుసుకట్టు చెరువుల ద్వారా నిరూపించారు. లక్షా పైచిలుకు గొలుసుకట్టు చెరువులు పోయి, ఇప్పుడు చాలా తక్కువగా ఉన్నాయి. ఉన్న వాటికి కూడా ఏ చెరువుకట్ట మీద, కుంటమీద చూసినా కాకతీయుల శిలాశాసనం ఉంటుంది. మైనర్ ఇరిగేషన్ చెరువులను చాలా బ్రహ్మాండంగా చేయవచ్చని నిన్న గౌరవ సభ్యులు డా.కె. నాగేశ్వర్ గారు మాట్లాడింది కూడా నేను టీవీలో చూడడం జరిగింది. ఈ మైనర్ ఇరిగేషన్ చాలా ప్రాధాన్యత కలిగి ఉంది. దీనిగురించి ఒక మాట నేను చెప్పాలి. 1974లో జస్టిస్ బచావత్ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు సందర్భంలో తెలంగాణలో గోదావరి బేసిన్ క్రింద 112 టిఎంసీల నీటిని కేటాయించారు. కృష్ణా నది బేసిన్ క్రింద 93 టిఎంసీల నీటిని మైనర్ ఇరిగేషన్ క్రింద కేటాయించడం జరిగింది. అంటే మొత్తం 200 టిఎంసీల పైచిలుకు కేటాయించారు.

అప్పటికే తెలంగాణలో కాకతీయుల రెడ్డి రాజులు, కులీ కుతుబ్‌షా నవాబులు, ఆజాంజాహి నిజాం నవాబులు కొనసాగించిన పరంపర, కొల్లాపూర్ రాజులు,

వనపర్తి రాజాలు, సరళాసాగర్, సప్త సముద్రాలు మన గద్వాల రాజాలు కూడా చెరువులు నిర్మాణం చేసేటువంటి సంస్కృతిని కొనసాగించారు. సప్త సముద్రాల్లో ఒకటి సరళా సాగర్. సరళాదేవి అని రాజా గారి భార్య పేరు ఉంటే, ఆమె పేరు మీద కట్టినదే సరళాసాగర్. ఆరోజుల్లో సైఫన్ సిస్టమ్‌తో కట్టినటువంటి చెరువు అది. దీనివల్ల తెలంగాణలో మైనర్ ఇరిగేషన్ అద్భుతంగా ఉంటుంది. ఇలా 200టిఎంసీల నీటి నిలువ సామర్థ్యం కలిగినటువంటి చెరువులు, కుంటలు అప్పటికే మనకు ఉన్నవి కాబట్టి, ఇది తెలంగాణ హక్కు, Telangana possesses this అని బచావత్ గారు 200 టిఎంసీలను మనకు కేటాయించారు. కేటాయిస్తే, ఈరోజు ఏమైంది, మొత్తం నాశనమైంది. ఇంకొక మాట చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్‌లో మనం కలిసేనాటికి మేజర్, మీడియం ఇరిగేషన్ మనకు 5 లక్షల ఎకరాలే. 15 లక్షల ఎకరాలు ఈ చెరువులు, కుంటల క్రిందనే ఉంది. Minor irrigation, Major irrigation during the course of the Budget. నిజాంసాగర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్. కాకతీయ రెడ్డి రాజులు కట్టినటువంటి పాకాల, రామప్ప, గనపురం, లక్నవరం చెరువులు, శనిగరం చెరువు, నిజాం కట్టినటువంటి అప్పర్ మానేరు, మహబూబ్‌నగర్‌లో కోయిల్‌సాగర్, ఆదిలాబాద్‌లో సదర్‌మాటు. వాటిద్వారా వచ్చేది 5లక్షలు, చెరువులు, కుంటల ద్వారా వచ్చేది 15లక్షలు. కావాలని కుట్రతోని దానికి మైనర్ ఇరిగేషన్ అని పేరు పెట్టి ఈరోజు దానిని సర్వనాశనం చేశారు. ఒక్కొక్కసారి జీరో బడ్జెట్ ఉండేది. అప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉండే వాడిని. ఆ సమయంలో సంవత్సరానికి ఒక్క రూపాయి రాని సందర్భం కూడా ఉండేది. కావాలని బడ్జెట్‌లో పెట్టలేదు. ఈరోజు ఆ నీళ్లన్ని ఎక్కడికి పోతున్నాయి. ఈరోజు నేను మనవి చేసినట్లుగా.. కృష్ణా, గోదావరి నుండి మొత్తం నీరు క్రిందకే పోతుంది. Then, I have a right to take all the water which I have lost in these irrigation schemes. కాబట్టి, ఈరోజు ట్రిబ్యునల్ ముందు ఎఫెక్టివ్‌గా వాదించాలి. ఆ నీటి వాటా కూడా మనం తెచ్చుకోవాలి. తెచ్చుకొని తెలంగాణలో ఉండే చెరువులు, కుంటలన్నింటినీ rejuvenate చేయాలి. గ్రామాలలో పెద్ద ప్రాజెక్టులకు అడ్మిషన్ కష్టం గాని, ఉన్న చెరువులను కొద్దిగా పెద్దగా చేసుకుందామంటే చాలా సులభంగా చేసుకోవచ్చు. నా దగ్గర చాలా కాంక్రీట్ ప్రణాళికలు ఉన్నాయి. అఖిలపక్ష

సమావేశంలో తమరందరి ముందు కూడా పెడతాను. తెలంగాణాలో గ్రావిటీ, లిఫ్టు కమ్ గ్రావిటీ, మైనర్ ఇరిగేషన్ ఈ మూడు ప్రణాళికలతో మనం ముందుకు వెళ్లాలి. ఇంకా నాయకులు, యువకులు ఎవరి దగ్గరైనా ప్రణాళికలుంటే చెప్పచ్చు. అలా అందరి ఆలోచనలు కలబోసుకొని మనం ముందుకు వెళ దాం.

**పవర్ :**

పవర్ విషయంలో తెలంగాణ రాష్ట్రం చాలా కొరతలో ఉంది. ఒరిజినల్‌గా తెలంగాణాలో 2280 MW థర్మల్ పవర్ ఉంది. సుమారుగా 2,200 హైడల్ విద్యుత్ ఉంది. హైడల్ నమ్మదగింది కాదు. వర్షాలు కురిస్తే ఉంటుంది, లేకపోతే ఉండదు. సంవత్సరానికి యావరేజ్‌గా చూసుకుంటే దానినుండి 20 నుండి 30 శాతం కూడా మనకు విద్యుత్తు లభించదు. కాని సభ్యులకు వివరాలు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. కాబట్టి, గతించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో Installed Capacity of Andhra Pradesh, Hydel, Central Sector, Private PP and Thermal is equal to 16,700 MW. అప్పుడు శ్రీమతి సోనియాగాంధీ గారికి చెప్పడం జరిగింది. అమ్మా మేము విద్యుత్తు కొరతలో ఉన్నాం. మీరేదో పాత పద్ధతి అంటే కుదరదు. గత ఐదు సంవత్సరాల వినియోగం చూసి విద్యుత్తును కేటాయించాలి. ఈలోపు మా బాధలు మేం పడతాం. కాబట్టి మాకు విద్యుత్తును తక్కువ చేయద్దని చెబితే వారు ప్రధానమంత్రి గారికి తెలపడంతో, దానిని సవరించి పెట్టడం జరిగింది. అందులో వేరేగా ఉంటే దానిని తరవాత డ్రాఫ్టు చేశారు. డ్రాఫ్టు చేసి తెలంగాణాకు 53.89 శాతం ఇవ్వడం జరిగింది. మిగిలింది ఆంధ్రాకు కేటాయించారు. దాని ప్రకారం తెలంగాణాకు వచ్చే విద్యుచ్ఛక్తి హైడల్, థర్మల్ సెంట్రల్ సెక్టార్ అన్నీ కలిపి 8899 MW. కాని దీనిలో మోసం ఉంది. కొంతమంది మహనీయులు, నేను పార్టీల పేరు చెప్పను, నేను విమర్శలకు పోయేందుకు నాకు టైం కూడా లేదు. ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా చేసుకున్న PPA(Power Purchase Agreement)ల వల్ల మోసం ఉంది. మోసం ఏమిటంటే.. కంబైన్డ్‌గా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ విద్యుత్ ప్లాంట్ల వద్ద చేసుకున్న అగ్రిమెంట్ 4000 మెగా వాట్లకి. కాని as it is గా ఈరోజు వారు సప్లై చేస్తున్నది 1800మెగా వాట్లు మాత్రమే. 2200 మెగావాట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ఇవ్వడం లేదనే నెపం క్రింద ఇవ్వడం

లేదు. కాని అగ్రిమెంట్ చేసుకున్నవారు ఎంత గొప్పవారంటే, విద్యుత్ ఇవ్వకున్నా వారికి మనం డబ్బులు చెల్లించాలి. వచ్చేది 1800మెగావాట్లు, అది 1800మెగావాట్లు కూడా రాదు. యావరేజ్‌గా చూసుకుంటే 1600మెగావాట్లే వస్తుంది. కానీ, what we are paying today is for 4000 MW. ఇంతకన్నా ఘోరం ఉంటుందా? అధ్యక్షా. ప్రజాధనం ఇంత అన్యాయంగా, ఇంత దుర్మార్గంగా దుర్వినియోగం అవుతుంటే ఎలా? అది మన ఖర్మ? ఆ పాపం మన నెత్తిమీద పడ్డది. 53.89మెగా వాట్ల పాపంలో మనకు కొంత వచ్చి పడుతోంది. అది Power Purchase Agreement shall be an Act లో ఉంది. అది కేంద్ర ప్రభుత్వ పార్లమెంట్ యాక్టు కాబట్టి మనం ఇప్పుడు చేసేది ఏమీలేదు. మౌనంగా ఆ PPA expire అయ్యేదాకా మనం అనుభవించాల్సిందే. దీనిలో మోసం జరిగిన తరువాత లెక్కలు తీస్తే, చివరగా మనకు వచ్చేది తగ్గుతోంది. 16,700 మెగావాట్లలో 4000మెగావాట్లు ఉంది కాబట్టి, మనకు వచ్చేది కేవలం 7706మెగావాట్లు మాత్రమే. దీనివల్ల విద్యుత్తు కొరత చాలా భయంకరంగా ఉంటుంది. గౌరవ సభ్యులందరూ కూడా విద్యుత్ కొరత గురించి చెప్పి ఉండవచ్చు. ప్రజల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి. మేము చేయగలిగింది కూడా ఏమీ లేదు. మార్గాలు కూడా మనకు ఏమీ లేవు. యథాతథంగా మనకున్న పరిస్థితి ఇది. దీనిని మనం ఏమి చేయాలి? దీని తరువాత ఒక చిన్న పాయింట్ ఉంది. దానిని సభ దృష్టికి తీసుకురావడం నా బాధ్యత. కొన్ని అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. Rayalaseema Thermal Power Project, Muddanuru 600మెగా వాట్ల వరకు ఉంటుంది. అది వచ్చే సంవత్సరానికి వస్తుంది. Jurala Hydro Electrical Project అది 240మెగా వాట్లు ఉంటుంది. అది 2015కి వస్తుందని అంటున్నారు.

Singareni నుంచి 1200మెగా వాట్ల వరకు వచ్చే సంవత్సరానికి వస్తుంది. పులిచింతల నుండి అలాగే, Bhoopalapalli నుండి కూడా 600మెగా వాట్లు రాబోతుంది. వెరసి 2700 మెగావాట్లు కొత్తగా ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల లోపల విద్యుత్తు అదనంగా మనకు లభిస్తుంది. ఎందుకంటే ఇవి ongoing projects కాబట్టి దీనిలో కూడా మనకు 53.89 శాతం వాటా మాత్రమే

వస్తుంది. అగ్రిమెంట్ కాలం పూర్తయిన తరవాత మొత్తం మనవి మనకే వస్తాయి. కాబట్టి మనంగా మనం ముందుకు పోవాల్సి వస్తది. నేను ఎలక్షన్స్ సమావేశాల్లో కూడా క్లియర్‌గా ఒక సంవత్సరం వరకు ఏమీ చేయలేనని చెప్పాను. ఒక సంవత్సరం తరవాత కొంచెం మెరుగవుతుంది. మూడు సంవత్సరాల తరువాత మాత్రం 24గంటలు విద్యుత్తు సరఫరా ఉంటుంది. ఈ విషయం ప్రజలకు కూడా చెప్పాను. నేను దానికి నిలబడి ఉంటాను. కేంద్రంతోని వాదించి బిల్లు తయారయ్యే సందర్భంలో ఈ విద్యుత్ విషయాలను వివరిస్తే వారు దయతలచి ఆరోజు మ్యాన్‌డేటరీ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో వేరే ప్రభుత్వం వచ్చినా అది చేపట్టాల్సిందే. ఎందుకంటే అది మ్యాన్‌డేటరీ. 4000 మెగావాట్లు కలిగిన ఎన్‌టిపిసి పవర్ ప్రాజెక్టును తెలంగాణలో ఏర్పాటు చేయాలని చెప్పాం. అది కూడా మొత్తం విద్యుత్తు కేవలం తెలంగాణాకే ఇవ్వాలని కేంద్రంలో పెట్టారు. మొన్న నేను ప్రధానమంత్రి గారిని కలిసినప్పుడు కూడా వారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. వారు కూడా నాకు ప్రామిస్ చేశారు. ఖచ్చితంగా చేయిస్తామని మాటిచ్చారు. భారతీయ జనతా పార్టీ మిత్రులతో కూడా చెప్పి ఏమైనా ఆ 4000మెగావాట్ల విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవాలి.

ఒక శుభవార్త ఉంది. మన ప్రక్కనే ఉన్నటువంటి North Grid and South Grid అనుసంధానం చేశారు. దానిలో 1500మెగావాట్ల స్లాట్ వచ్చింది. మిత్రుడు శ్రీ ఈటెల రాజేందర్ ఇక్కడే ఉన్నారు. వారితోపాటు ఒక పది మంది ఎమ్మెల్యేలను శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దగ్గరకు దాదాపుగా పదిసార్లు పంపించాను. పంపించి మనకు 1500మెగావాట్ల విద్యుత్తు వచ్చింది, దయచేసి మీరు బుక్ చేయండని చెబితే ఆయన పట్టించుకోలేదు. ఆయనకు తెలుస్తదో, తెలియదో గాని పూర్తిగా పట్టించుకోలేదు. తత్ఫలితంగా ఇప్పుడు తమిళనాడు రాష్ట్రం వారు 1200మెగావాట్ల విద్యుత్తును బుక్ చేసుకోవడం జరిగింది. దానిలో 300మెగావాట్లే దానిలో మిగిలి ఉంది. అంతకుమించి దానిలో వచ్చే అవకాశం లేదు.

కానీ, ఒక శుభవార్త నిన్ననే వచ్చింది. షోలాపూర్, రాయచూర్ విద్యుత్ ప్రాజెక్టులకు కనెక్టయి, మరో విద్యుత్ ప్లాంటు 2800మెగావాట్లతో అనుసంధానం

కాబోతుంది. దీనిలో దక్షిణాది రాష్ట్రాలు కొనుక్కొనే అవకాశం ఉంది. కాబట్టి దానిలో దాదాపుగా 1500మెగా వాట్ల విద్యుత్తు కొనుక్కోడానికి లభ్యమయ్యే అవకాశం ఉంటుంది. ఇది సంవత్సరం పాటు ఆ విద్యుత్తు మనకు అందుబాటులో ఉంటుంది.

ఇంకో అవకాశం ఏమంటే.. పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్‌లో 5000మెగావాట్ల విద్యుత్తు ఉన్నదని తెలుసుకొని అక్కడి ముఖ్యమంత్రి గారైన శ్రీ రమణ్ సింగ్ గారితో విద్యుత్తు కొనుగోలు విషయమై మాట్లాడితే వారి దగ్గర విద్యుత్తు ఉన్నదని చెప్పడం జరిగింది. మనల్ని రమ్మనమని తెలిపారు. కాని అక్కడినుండి విద్యుత్తును తీసుకురావడానికి మనకు విద్యుత్ లైన్స్ లేవు. ఆ విద్యుత్‌ను ఎలా తెచ్చుకోవాలి అర్థం కాని పరిస్థితి ఉంది. ఈమధ్య High Frequency Voltage Wire అని వచ్చాయి. అవి 750మెగావాట్లు carry చేస్తవి. ఇప్పటిదాకా మన ఇండియాలో 400మెగావాట్లను carry చేసేటువంటి లైన్సు మాత్రమే ఉన్నాయి. కాని ఈమధ్యనే High Frequency Wires వచ్చాయి. 750మెగావాట్లు carry చేసేటువంటివి రెండు గాని మూడు గాని లైన్స్ మనము నిర్మాణం చేసుకుంటే దాదాపుగా 2000మెగావాట్ల విద్యుత్తును అక్కడినుండి మనం తెచ్చుకొనే ఆస్కారం ఉంటుంది. అయితే లైన్స్ నిర్మాణం చేసేటువంటి కంపెనీ వారిని పిలిచి మాట్లాడడం జరిగింది. వారు చేస్తామని చెప్పారు. ఎంత తొందరగా చేసినా కనీసం సంవత్సర కాలమన్నా పడుతుందన్నారు. ఎందుకంటే, అవతలి ప్రక్కన, ఇవతలి ప్రక్కన అడవులున్నాయి, మధ్యలో గోదావరి ఉందని చెప్పారు. అంటే సంవత్సరం దాటితే తప్ప ఛత్తీస్‌ఘడ్ నుండి విద్యుత్తును మనం కొనుక్కోలేం. నేను పదవి తీసుకున్న తరువాత ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి వెంటనే మనం కూడా విద్యుత్తును తయారు చేసుకోవాలనే ఉద్దేశ్యంతోని నేను పనిని ప్రారంభించాను. ఈ సందర్భంగా మరొక విషయం చెప్పాలి. ఎందుకంటే దీనిపై కొందరి సభ్యులకు అవగాహన ఉండవచ్చు, కొందరికి లేకపోవచ్చు. అసలు విషయమేమిటనే దానిని ప్రొద్దున శాసనసభలో చెప్పడం జరిగింది.

**5.40 సా.** అధ్యక్షా, అందుకని మన కౌన్సిల్‌లో కూడా చెపుతున్నాను. మన సభలో కూడా సింగరేణిలో పనిచేసిన సభ్యులు శ్రీ బి.వెంకట్రావు తదితరులు ఉన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో బొగ్గు తయారు చేసే కంపెనీలు ఉండవు. కోల్ ఇండియా, ఎన్‌టిపిసి మొదలైన వాటిల్లో కూడా ఉత్పత్తి ఉండదు. మనకు బొగ్గు గనులు ఉన్నాయి, వాటిల్లో 51 శాతం చొప్పున వాటా ఉంది అయినా సింగరేణి నుంచి మనకు పెద్దగా బొగ్గుతీసుకునే అధికారం లేదు. కాబట్టి, ప్రస్తుతం మనకు, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ద్వారా చెరొకటి అలాట్ అయినాయి. ఒకటి ఒరిస్సాలోనూ, మరొకటి మధ్యప్రదేశ్‌లోని సింగూర్ అనే ప్రాంతంలో ఈ బొగ్గు గనులున్నాయి. వాటినుంచి సుమారు 4,000 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యే ఆస్కారం ఉంది. మిగిలినవి ఎక్కడయితే షార్టేజి ఉందో అక్కడ అంతర్జాతీయ స్థాయిలో బొగ్గును దిగుమతి చేసుకునే ఆస్కారం ఉంది. అది అంత ఎక్కువ ఖరీదు కూడా కాదు. ఇవన్నీ కూడా దాదాపు మూడుసంవత్సరాలలో మనకు వచ్చే విధంగా చేయమని చెప్పి నేను జెన్‌కోకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ చేస్తున్నారు. ఈ గనులన్నీ మనం చూసుకుంటే సుమారు 6,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇక రెండవ విషయం ఏమిటంటే బొగ్గును కొనుక్కోవాలనుకుంటే ఎక్కడి నుంచైనా లభిస్తుంది. సుమారు 4,000 మెగావాట్ల విద్యుత్‌ను కేంద్రం ద్వారా పర్చ్యేస్ చేసుకున్నట్లయితే, సుమారు 14,000 మెగావాట్లు విద్యుత్ మనకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే మనకు మిగులు ఉంది.

ఈ విధంగా చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌కన్నా మనకు సుమారు ఐదున్నర నుంచి ఆరువేల మెగావాట్ల విద్యుత్తు మనకు కనిపిస్తోంది. అంటే, తెలంగాణా రాష్ట్రంలోనే సుమారు 20,000 మెగావాట్ల విద్యుత్తు థర్మల్ పవర్ ద్వారా వస్తుంది. మిగిలిన రెండున్నరవేల మెగావాట్ల విద్యుత్తు హైడల్ పవర్ నుంచి మనకు ఉంటుంది. నేను ఈ మధ్యనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని కలిసినప్పుడు ఈ విషయాలన్నీ వారికి కూడా చెప్పాను. గతించిన ఆంధ్రప్రదేశ్ హైడల్ పవర్ ప్రాజెక్టులలో లోయర్ సీలేర్ ఒక్కటే హైడల్ ప్రాజెక్టు. దానిద్వారా

సుమారు11నెలల పది రోజుల సమయం పెట్టుకుని సుమారు 400 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. ఇది దాదాపు 30 నుంచి 40 పైసలలోనే చాలా తక్కువగా ఉత్పత్తి చేయడం జరిగింది. మనది చిన్న రాష్ట్రం, మనం క్రొత్తగా ఏర్పాటయ్యాము. ఈ విషయాలను వారు సావధానంగావిన్నారు .

اس مسئلہ کو اچھی طرح دیکھا جاسکتا ہے، آپ ہمارے علم میں لاؤ، ہم اس مسئلہ کو حل کردیں گے۔

వారు ఆ విధంగా చేస్తారని ఆశిద్దాము. పోలవరం మరియు సీలేరును మన ప్రాంతానికే ఉంచమని ఆయనకు చెప్పాను. అవసరమైతే మన కౌన్సిల్‌నుంచి కూడా అందరం కలిసి వెళ్ళి ఆయనతో మాట్లాడదాము. వీలైనంత తొందరలోనే మనమందరం కలిసి వెడదామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రకంగా మనకు పవర్ సిస్టం ఉంది. ఇక ఎస్సీ, ఎస్టీ, బిసి వెల్ఫేర్‌లకు సంబంధించి కూడా ప్రయత్నిద్దాము. అందరం కలిసి 24 గంటల పాటు పనిచేసి అయినా రాబోయే మూడు సంవత్సరాలకల్లా మన తెలంగాణా రాష్ట్రాన్ని సర్‌ప్లస్ పవర్ సిటీగా చేస్తామని నేను తమ ద్వారా సభ్యులకు మాట ఇస్తున్నాను.

(సభ్యుల చప్పట్లు)

గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్ ప్రభాకర్ గారు హైదరాబాదులో నీళ్లు లేవు గానీ విశ్వనగరమని ప్రకటించారని అన్నారు. అయినప్పటికీ మేము ఎక్కడా తప్పించుకోము. జంటనగరాలను అభివృద్ధి చేసుకుందాము. శ్రీమతి సోనియాగాంధీగారిని కూడా కలిసి ఈ విషయాలన్నీ తెలియజేస్తాను. ఆవిడ Mr. Rao, why don’t you accept even a small problem for Hyderabad?.... అందువల్ల మనం హైదరాబాదు నగరాన్ని బాగుచేసుకుందాము. నేను జిహెచ్ఎంసి నుంచి నివేదికలు అడిగి తీసుకున్నాను, సీవరేజ్ నుంచి కానీ, స్టాక్ వాటర్ గానీ డ్రింకింగ్ వాటర్ కానీ ఎక్కడా లేదు. ఈ మహానగరంలో గట్టిగా వాన కురిస్తే రహదారులన్నీ జలమయమయ్యే పరిస్థితి ఉంటోంది. మన శాసనసభ ముందు

గట్టిగా వర్షం పడితే కార్లు మునిగిపోయే పరిస్థితి ఉంటోంది. ఇక్కడ వాటర్ స్టాగ్నేషన్ ఎక్కువగా ఉంది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలోకి కూడా నీళ్లు వచ్చాయి.

ఈ హైదరాబాదు మహానగరంలో కొంచెం పెద్ద వర్షం పడిందంటే లోతట్టు ప్రాంతాలలోని కాలనీలలోకి నీళ్ళన్నీ వచ్చేస్తాయి, అక్కడి ప్రజలు ఇళ్ళల్లోకి వచ్చిన నీళ్ళను తోడుతూ ఉంటారు. ఈ రకమైన పరిస్థితులు మన ఇమేజ్‌ను దెబ్బకొడతాయి. ఇది దక్కన్ పీఠభూమి. ఇక్కడ భూకంపాలు రావు కాబట్టి, సెస్మోగ్రాఫిక్ డిజాస్టర్లు లేవు కాబట్టి, మన అదృష్టంకొద్దీ అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న నగరం కావున మనకు ఐటిఐఆర్ ప్రాజెక్టు వచ్చింది. ఈ ఐటిఐఆర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ వచ్చింది. దీనిద్వారా సుమారు రెండుకోట్ల 13 లక్షల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కేంద్రప్రభుత్వం కూడా సుమారు రూ.6,000కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది. ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టు ఇక్కడ గ్రౌండ్ కావాలంటే, ఇక్కడ మరొక హైదరాబాదు నగరం అభివృద్ధి జరగాలి. దాదాపు కోటిన్నర జనాభా పెరిగే అవకాశం ఉంది. మన దేశంలోనే బిగ్గెస్టు సిటీగా హైదరాబాదు నగరం ఆవిర్భవించనుంది. ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టు ద్వారా మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయి విశ్వనగరంగా తీర్చిదిద్దుకోవాలి. అందుకు ఇక్కడ విద్యావిధానం, రవాణా సౌకర్యాలు, మెట్రో రైలు వివిధ రకాల మౌలికసదుపాయాలను మనం ఏర్పాటు చేసుకోవాలి. మన హైదరాబాదుకు శాటిలైట్ టవర్సు రావాలి. ఇవన్నీ జరిగితే తప్ప మనకు అభివృద్ధి సాధ్యం కాదు. మన నగరంలో సరైన సేవరేజ్ సిస్టమ్ ద్వారా, డ్రింకింగ్ వాటర్ ద్వారా ఈ నగరాన్నీ పచ్చదనంగా తీర్చిదిద్దుదాము. మన నగరాన్ని అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు, విలువలతో కూడినదిగా రూపొందిద్దాము. ప్రస్తుతం మనకున్న విమానాశ్రయం కూడా సరిపోదు కాబట్టి, మరొకవైపున ఇంకొక విమానాశ్రయాన్ని కూడా ఏర్పాటు చేసుకుందాం. ఈ విషయంపై నేను జిఎంఆర్ అధికారులతో కూడా మాట్లాడాను. మనకు అద్భుతమైన రైల్ ట్రాన్స్‌పోర్టు, రేడియల్ రహదారులు, శాటిలైట్ టౌన్ షిప్పు కూడా రావాలి. ఈ విధంగా అన్ని వనరులను

సమకూర్చుకుంటూ మనం మన నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. గతంలో హైదరాబాదును ఒక రియల్ ఎస్టేట్ బిజినెస్‌గానే చూశారు గానీ దీని నేటివిటీ గురించి తెలియచెప్పలేదు. ఆ దిశలో మనం తగిన ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు వెడదాము.

ఇక ఉద్యమకారుల కేసులకు సంబంధించిన విషయంలో ఆయా కేసులను ఎత్తివేసే ఆలోచనలో ఉన్నాము. కేవలం నా మీదే సుమారు 490వరకూ కేసులు ఉన్నాయి. నాకు సమన్లు కూడా వచ్చాయి. నేను ఎక్కడికి వెడితే అక్కడ పట్టుకుందామని ప్రయత్నించారు. ఇందులో కొన్ని ఫాల్స్ కేసులు కూడా ఉన్నాయి. లీగల్‌గా మరికొన్ని కేసులు కూడా ఉన్నాయి, వాటికి సంబంధించి కూడా మాట్లాడతాము. అలాగే విద్యార్థులు, ఉద్యోగులకు సంబంధించిన కేసులు కూడా ఉన్నాయి క్రమేణా వాటిని కూడా ఎత్తేసేవిధంగా తగిన చర్యలు తీసుకుంటాము. మనకు త్వరలోనే రంజాన్, మహంకాళి అమ్మవారి బోనాలు పండుగలు రాబోతున్నాయి. అలాగే లండన్‌లో, న్యూయార్కులో సిసి కెమెరాల వ్యవస్థ బాగుంది. అక్కడి నుంచి ఆధునిక టెక్నాలజీని మన నగరానికి తెప్పించుకోవడం ద్వారా మన నగరంలో క్రైమ్ రేటు దాదాపు 8 శాతానికి తగ్గడానికి అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు. ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా మనవిచేస్తున్నాను. వీటికి సంబంధించి ఒక సీనియర్ అధికారుల బృందాన్ని కూడా లండన్ పంపించి అక్కడి విధానాన్ని పరిశీలించమని చెప్పడం జరిగింది. గతంలో దిల్‌సుఖ్‌నగర్‌లో బాంబ్ బ్లాస్ట్ కారణంగా ఐటిఐఆర్ కంపెనీ పెట్టడానికి వాళ్లు సుముఖంగా లేరు. కాబట్టి మన నగరంలో లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా నెలకొల్పుకుందాము. జంటనగరాలలో హెచ్ఎండిఎ పరిధిలో ప్రతి అంగుళం కూడా పోలీసు అధికారులకు సిసి కెమెరాల ద్వారా అందుబాటులో ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నాను.

ఇక ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలను కూడా కొనసాగిస్తాము. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వచ్చేవరకూ ఈ సేవలన్నీ కొనసాగుతాయి. ప్రస్తుతం వాటికి నిధులు లేకపోయినా త్వరలోనే వాటికి నిధులు కల్పించి పకడ్బందీగా ఆ సేవలన్నీ ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకుందాము.

ఖమ్మం జిల్లాలో బయ్యారం దగ్గర ఒక స్టీల్ ప్లాంటును కూడా ఏర్పాటు చేద్దాము. ఇది న్యాయమైన కోరికే. నేను ఈ విషయాన్ని కూడా ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారికి కూడా విన్నవించాను. మనమందరం తప్పకుండా ఈ విషయంపై పోరాటం చేద్దాము. అదేవిధంగా జీవోనెం.767 వలన గీతకార్మికులకు జరిగిన నష్టాన్ని నివారించాలి. తప్పకుండా ఆ జీవోను రద్దు చేసి గీతకార్మికులకు న్యాయం చేద్దాము.

మన హైదరాబాదులో కూడా జనాభా ఎక్కువగా ఉన్నది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు నిజాం కాలం నుంచి ఉన్న పెద్ద ఆసుపత్రులు. వాటిని కూడా నిమ్స్ స్థాయిలోకి తీసుకువచ్చేవిధంగా సమగ్రంగా అభివృద్ధి చేద్దాము. అదేవిధంగా గ్రామపంచాయతీలను కూడా అభివృద్ధి చేయడానికి అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తాను. విద్యావ్యవస్థకు సంబంధించి మన హైదరాబాదులో మంచి కళాశాలలు ఉన్నాయి. అక్కడి విద్యార్థులకు ఫీజు–రీయింబర్సుమెంటుకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటాము. మనకు సిబిఐటి, వాసవి, శ్రీనిధి మొదలైన పెద్ద పెద్ద ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. అలాగే ఉస్మానియా, గాంధీ మెడికల్ కళాశాలలు కూడా ఉన్నాయి. దాదాపు 10 సంవత్సరాలు ఆంధ్రాప్రాంతంతో కలిసి కంబైన్డ్‌గా సౌకర్యాలను ఇచ్చారు. ఈ రకంగా అయితే మనకు కొన్ని వందల కోట్ల రూపాయలు నష్టం వచ్చే అవకాశం ఉంది. వీటికి సంబంధించి పరిస్థితులను బట్టి తప్పకుండా రెండు రాష్ట్రాలు కలిసి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇకపరిశ్రమలకు సంబంధించి **definitely, we are going to have best Industrial policy.**

ఇక గృహ నిర్మాణానికి సంబంధించి పేదవారికి సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు బెడ్‌రూములు, ఒక బాత్రూమ్‌తో వారికి గృహాలు నిర్మిస్తామని చెప్పాము. వందశాతం వాటిని అమలుచేస్తాము. వీకర్ సెక్షన్స్‌కు సంబంధించిన వారు కూడా సెల్ఫ్‌రెస్పెక్ట్‌తోనూ, నాగరికతతోను బ్రతకాలి కాబట్టి మేము ఎన్నికల సమయంలో ఈ నిర్ణయం చెప్పడం జరిగింది. దీనిని వందశాతం తు.చ. తప్పకుండా అమలుచేస్తాము. అదేవిధంగా, సిఎం హౌసింగ్ స్కీముకు

సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకుంటాము. ఇది ప్రభుత్వానికి కొంచెం భారమైనప్పటికీ, వీకర్‌సెక్షన్స్ అభివృద్ధికోసం తగిన చర్యలు తీసుకుంటామని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. నాకు ఒక విషయంలో అన్ని పార్టీల సభ్యుల యొక్క సలహాలు, సూచనలు కావాలి. ఎందుకంటే, మన రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఇక హౌసింగ్ స్కీముకు సంబంధించి మొత్తం ఇప్పటివరకూ తెలంగాణా రాష్ట్రంలో మంజూరై నిర్మించిన ఇళ్ళ సంఖ్య సుమారు 55 లక్షలు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో సుమారు 84,21,000 కుటుంబాల సంఖ్య ఉంది.

**6.00 సా.** మరి 55లక్షల ఇళ్లు కడితే ఎవరికి పోయాయి, ఎక్కడికి పోయాయి, 50శాతం ఎప్పుడో దాటిపోయింది. దీని లెక్క ఎలా తేలాలి, దీంట్లో జరిగిన కుంభకోణం ఏమిటి? ఇంతకంటె దారుణం ఇంకొకటి ఉండదు. This is a shame on the part of administration. ఇది ప్రజాధనం . దీని ప్రకారం చూస్తే –where is the need for constructing houses? మీ మీ జిల్లాలలో, నియోజకవర్గాలలో మీమీద ఒత్తిడి ఉంటుంది. సార్, మాకు ఇళ్లు రాలేదని పేద వాళ్లు అంటుంటారు. అవసరం లేదా అంటే .. ఉన్నది. ఎవరు ఎత్తుకుపోయారు, కొట్టేసిన వాళ్లెవరు, ఈ అక్రమార్కులు ఎవరు? This needs to be stopped somewhere at some point. There is a limit for every thing. ఈ అక్రమార్కులు ఎవరో, చండమార్కులెవరో తెలుసుకోవాలి. తప్పకుండా సీరియస్ ఎంక్వైరీ ఆర్డర్ చేసి వాళ్లెవరైనా సరే, వాళ్లు ఎంత పెద్ద వాళ్లయినా సరే, వాళ్లను జైళ్లకు పంపించి ఆ సొమ్ము రికవరీ చేయవలసిందే. లేకపోతే ఈ అరాచకాలు ఆగవు. మనకి అంతకంటె ప్రత్యామ్నాయం మరొకటి లేదు. దయచేసి మీరు కూడా దీని మీద సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. This is one of the astonishing things.

ఇక రేషన్ కార్డుల విషయానికి వస్తే – ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఈవిధంగా ఉండదు. ఇండియాలో ఏ రాష్ట్రంలో కూడా ఉండదు. ప్లానింగ్ కమిషన్ సభ్యులంటే ఏమిటో అనుకున్నాను. ఫ్యాక్ట్స్ ఇలా వున్నాయి. 2000 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో 84,21,000 ల కుటుంబాలు/households

ఉన్నాయి. తెల్ల రేషన్ కార్డులను బిపియల్ కార్డులంటారు. ఇవి 91,94,880 ఉన్నాయి. అంటే కుటుంబాల సంఖ్య కంటె ఇవి ఎక్కువగా ఉన్నాయి. అంత్యోదయ కార్డుల సంఖ్య తక్కువగా ఉంది. ఇవే కాకుండా గులాబి కార్డులు 1,57,500 ఉన్నాయి. మొత్తం కలిసి 1,07,02,479 కార్డులు సర్క్యులేషన్‌లో ఉన్నాయి. అంటే కుటుంబాల సంఖ్య కంటె 22,81,800 కార్డులు అదనంగా వున్నాయి. ప్రపంచం మొత్తంలో గానీ, ఇండియాలో ఏ రాష్ట్రంలో గానీ ఎక్కడైనా ఉంటుందా ఇటువంటి పద్ధతి? ఇప్పుడు ఇంకా 25లక్షల రేషన్ కార్డులకు డిమాండ్ ఉందని అంటున్నారు.

డాక్టర్ కె. నాగేశ్వర్: అధ్యక్షా, ఈ కార్డులను తొలగించాలంటే ధైర్యం కావాలి, ఎందుకంటే ఓట్లు పోతాయి కాబట్టి . ప్రతి గ్రామంలో అన్ని పార్టీలకు చెందిన వారితో ఒక కమిటీ వేయండి. ప్రతి పార్టీ నుండి ఒకరిని తీసుకోండి. గ్రామ సభ పెట్టండి. ఆ గ్రామంలో ఉన్న రేషన్ కార్డుల లిస్టు పెట్టండి, కుటుంబాల లిస్టు పెట్టండి. గ్రామ సభలో నలుగురైదుగురి సలహాలు తీసుకుని, వాళ్ల సంతకాలు తీసుకుని బోగస్ కార్డులను ఏరేయండి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : ఆల్ పార్టీ మీటింగు పెడితే ఈ విషయం తేలేది కాదు. తమకు ఓట్లు వేసే వారి కార్డులను తీసేయమని ఏ పార్టీకి చెందిన వారూ చెప్పరు. కార్డులలో చాలా వరకు డీలర్ల దగ్గరే ఉంటాయి. ఇది వరకు కూడా ఇలాగే ఆలోచించి చేస్తే అది వర్కవుట్ కాలేదు. గ్రామంలో మొహమాటానికి పోయి కార్డులు తీయమని ఎవ్వరూ చెప్పరు. అది అయ్యే పని కాదు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: తహసీల్దార్ అండ్ డీలర్ రెసిప్రోకల్ అగ్రిమెంటు ప్రకారం ఇది జరిగింది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: ఈ కార్డుల సంఖ్య కుటుంబాల సంఖ్య కంటె అత్యధికంగా ఉంది. ఈ జిల్లా, ఆ జిల్లా అన్నది కాకుండా ప్రతి జిల్లాలో ఈ విధంగా ఉంది . Exceptional గా రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో కుటుంబాల సంఖ్య కన్నా కార్డుల సంఖ్య తక్కువగా ఉంది. మిగతా 8 జిల్లాలలో మాత్రం కుటుంబాల సంఖ్య తక్కువ, ఈ తెల్ల రేషన్ కార్డుల సంఖ్య ఎక్కువ. గులాబీ

కార్డుల గురించి చెప్పనక్కర్లేదు. సభ్యులు కొన్ని సూచనలు చేశారు, వాటి మీద కూల్‌గా ఆలోచిద్దాం . పబ్లిక్‌ని కూడా ఎడ్యుకేట్ చేద్దాం . ఆ పద్ధతిలో ముందుకు పోదాం . ట్రాన్స్‌పరెంటుగా ప్రజల ముందు పెడదాం . మనం కూడా ఒక concensus evolve చేద్దాం . ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు. The only reason is that... ఈరోజు మనది కొత్త రాష్ట్రం, ఒక్కొక్క రూపాయి చాలా కాస్ట్‌లీ మనకి. కాబట్టి ఎట్టిపరిస్థితుల్లో ప్రజాధనం దుర్వినియోగం కావడానికి వీలు లేదు. అందువల్ల గౌరవ సభ్యులు తమ సలహాలను అందించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ముగించే ముందు ఈ మీడియా వ్యవహార శైలిని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. కొంత బాధ ఉంది. I must share with the Hon'ble Members. ఈ విషయంలో ఏమి చేయాలో ఒక నిర్ణయం తీసుకోవాలి. రేపు అవసరమైతే ఉభయ సభల సభ్యులతో ఒక స్పెషల్ బిఏసి పెట్టుకుందాం, లేదా మొత్తం అందరం కూర్చుందామంటే నాకు అభ్యంతరం లేదు. సహనానికి కూడా హద్దు అన్నది ఉంటుంది. There is limit for everything. సమైక్య రాష్ట్రంలో కుమిలి కుమిలి ఏడ్చేలా కుళ్లబొడిచారు. భాష మీద, యాస మీద, మనుష్యుల మీద ఇష్టమొచ్చినట్లుగా ప్రచారం చేశారు, నీలాపనిందలు ప్రచారం చేశారు. అడ్డూ అదుపు లేకుండా దాడి జరిగింది, అయినా భరించాం. But there is a limit. తెలంగాణ ఉద్యమంలో చాలా మంది పిల్లలు చనిపోయారు. ఆత్మ త్యాగాలు చేశారు . ఉస్మానియా విద్యార్థులు గొడ్లలా దెబ్బలు తిన్నారు. చివరికి చావు నోట్లో తలలు పెట్టి, అనేక కష్టాలు పడి ఈరోజు తెలంగాణా తెచ్చుకున్నాం . సచ్చే చెడో 60 ఏళ్ల కల సాకారమైంది. ఒక రాష్ట్రంగా ఏర్పడ్డాం . ఇప్పుడిప్పుడే రాజ్యాంగ విహితమైన బాధ్యతలు నిర్వహించే స్థాయికి వెళుతున్నాం . ఈరోజు దీంతో ముగిస్తే constitutional obligation పూర్తి అవుతుంది. అయితే కొన్ని రెజల్యూషన్స్ వున్నాయి. అమరవీరులకు నివాళులు, హిమాచల్‌ప్రదేశ్ సంఘటన, పోలవరం ప్రాజెక్టుకి సంబంధించిన ఆర్డినెన్స్ మొదలైన వాటిపై తీర్మానాలు చేయవలసి ఉంది కాబట్టి మరొక రోజు సమావేశాలను పొడిగించాం .

తెలంగాణ రాష్ట్రం లాంచ్ అయిపోవాలి, తెలంగాణ లెజిస్లేచర్ లాంచ్ అయిపోవాలి, దాని తర్వాత మిగతా విషయాలు తీసుకుందామని అనుకున్నాం. కానీ చాలా బాధ కలిగింది, ఆంధ్రా మీడియాకి ఎందుకు ఇంత అక్కసు? ఇంత దాడి ఏమిటి? నిన్న శాసనసభలో, శాసనమండలిలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తే, టి.వి.9 అనే ఛానల్‌లో సభ్యులను కించపరుస్తూ సీన్స్ చూపించాడు. ప్రొటెమ్ స్పీకర్‌గా సీనియర్ సభ్యులు జానారెడ్డిగారిని కూడా కించపరుస్తూ సీన్స్ చూపించారు. టి.వి.9 ఛానలోడు కామెంట్ చేస్తూ .... అసలు వాడికి ఎన్ని గుండెలు? ఈ రాష్ట్రంలో ఉంటూ, ఈ రాష్ట్రంలో బతుకుతూ మన గురించి కామెంట్ చేస్తాడా? వాళ్లు మాట్లాడిన మాటలు ఈవిధంగా ఉన్నాయి ... 'రాసిచ్చిన దాన్ని చదవ రాని మొహాలు, వీళ్లు ఎమ్మెల్యేలా ! వీళ్లమొహాలకు ల్యాప్‌టాప్‌లా ! తెలంగాణాలో ఒక ఉర్దూ సామెత ఉంది.. జాహిల్ కా క్యా మాలూమ్ జాఫరాంకా .. అని. ఎవరికో ఏదో ఇస్తే ఎక్కడో మడచి పెట్టుకున్నట్లు – వీళ్లకి ఐపాడ్‌లు ఇస్తే ఎక్కడ మడిచిపెట్టుకుంటారో! వీళ్ల మొహాలకు ఐపాడ్‌లా ! పాచికల్లు తాగిన మొహాలు తెలంగాణా సభ్యులవి, తెలంగాణా మంత్రులవి, తెలంగాణా స్పీకర్లవి ' అని మాట్లాడుతున్నారు. నాదేమో సిలుము పట్టిన ముఖమట. తెలంగాణ ముఖ్యమంత్రిది సిలుము పట్టిన ముఖమట. ఇంకా చాలా వుంది, ఆ ఫూటేజీ తెప్పించాను. మీకు చూపిస్తాం . ' టూరింగ్ టాకీసులో సినిమాలు చూసిన ముఖాలను మల్టీప్లెక్స్‌లో కూర్చోబెడితే ఎలా ఉంటుందో మన ఎమ్మెల్యేలు శాసనసభకి వస్తే అలా ఉంటుందట . తెలంగాణ శాసనసభ్యులు టూరింగ్ టాకీస్‌లో సినిమాలు చేసే ముఖాలా? అసెంబ్లీకి రావడమన్నది మల్టీప్లెక్స్‌కి వచ్చినట్లా? This is direct comment on screen. (ఈ దశలో కొంత మంది సభ్యులు ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారికి సూచించారు. ) ప్రివిలేజ్ అన్నది చాలా చిన్నది, admonish తో పోతుంది. కానీ అంతకంటే తీవ్రంగా ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం ఇది.

ఇక ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన విషయం గురించి ప్రస్తావిస్తాను. ఎంత విషం కక్కుతారు అధ్యక్షా వీళ్లు మన మీద ! నిన్న మొన్న భయంకరమైన

వార్తలు రాశారు. ఈరోజు వార్త ఏమంటే – '' ఆంధ్రా నుంచి హైదరాబాదుకి ఇక రవాణా బంద్ – అంతర్రాష్ట్ర నిబంధనలతో పెరుగుతున్న ధరలు – ఎ.పి. నుంచా? వేసెయ్యి పన్ను– వంద కోట్ల రాబడే లక్ష్యం – చెక్‌పోస్టు వద్ద తెలంగాణ ప్రభుత్వ నిర్వాహకం " . మనం ఏమైనా చెప్పామా పన్ను విధించమని? ఎవరైనా మంత్రి స్టేటుమెంటు ఇచ్చారా? ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారా? ఎందుకు రాశారు ఇలా? తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేయాలా? అభూత కల్పనలు చెప్పాలా?

ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయింది. వాహనాలకు సంబంధించి మన సిరీస్ నెంబరు వేరవుతుంది. ఇంటర్ స్టేట్ ట్యాక్సెస్ ఉంటాయి. సీనియర్ సభ్యులందరికీ ఇది తెలిసిన విషయమే, తెలియంది కాదు. వాహనాలకు రిజిస్ట్రేషన్ నెంబర్లుంటాయి. ఆంధ్రప్రదేశ్ అయితే ఎ.పి., మహారాష్ట్ర అయితే యం.హెచ్, రాజస్థాన్ అయితే ఆర్.యస్. అని ఉంటాయి. రకరకాల నెంబర్లుంటాయి. ఎందుకంటే ఈ వాహనాలు వేరే రాష్ట్రాలలో ply అయినపుడు, ఆ రాష్ట్రాలకు పోయినప్పుడు ఆ స్టేటు ట్యాక్సులు కట్టవలసి ఉంటుంది. ఆ స్టేటుకి ఆ పన్ను వెళుతుంది. That is called inter- state taxes.

ఆ సౌలభ్యం కోసం వాళ్ల వాళ్ల నెంబర్లు పెట్టుకుంటారు. ఇప్పుడు మన తెలంగాణ స్టేటుకి టి.యస్. సీరీస్ వచ్చింది. టియస్–1, టియస్–2 అనే నెంబర్లుంటాయి. రవాణ శాఖామంత్రి మహేందర్ రెడ్డి గారు కూడా ఇక్కడే ఉన్నారు. వారు వచ్చి నన్ను కలిసి – అన్నా, ఇలా వచ్చింది, మనం నెంబర్లు డిక్లేర్ చేయాలంటే కొన్ని నెంబర్లు చెప్పాం. ఆదిలాబాదు జిల్లాకి 01 పెట్టండి, హైదరాబాదుకి 09 అనే సెంటిమెంటు ఉంది కదా , దానికి 09 నుంచి 14 పెట్టండి అని ఒక కమిటీ వేసి నిర్ణయం తీసుకుని చెప్పాం . తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టి ఇప్పుడు వాహనాల నెంబర్ ప్లేట్లు మార్చుకోవలసి ఉంటుంది. ఒక యాభయ్యో, నూరో ఖర్చు అవుతుండొచ్చు. చాలా సింపుల్. అసలు ఇష్యూనే కాదు. రాష్ట్రమే మారిపోయినప్పుడు తప్పకుండా నెంబర్ ప్లేట్లు మార్చుకుంటాం, మార్చుకోవాలి . దానికి ఈ పత్రికలో ఏమి రాశారంటే – నెంబర్ ప్లేట్ల మార్పిడి,

రూ.500కోట్ల బాదుడు ! మేము ఏమైనా డిక్లేర్ చేశామా, చెప్పామా, అదేమైనా ట్యాక్సా? ఇంత దుర్మార్గమైన వార్తలు ఎందుకు రాస్తున్నారు? అంటే తెలంగాణ ప్రభుత్వం సెటిల్డ్‌గా, కంఫర్టబుల్‌గా, గౌరవంగా, సెల్ఫ్ రెస్పెక్ట్‌తో పని చేయకూడదా? ఇటువంటి మీడియా మనకెందుకు అధ్యక్షా! ఇంత న్యూనత పరచి, మన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే మీడియా ఎవరి ప్రయోజనాల కోసం? ఎందుకు టోలరేట్ చేయాలి?

మేము ఎన్నో పోరాటాలు చేశాం, సాయుధ పోరాటం నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి ఈ సమాజం తట్టుకుంది. ఈ చిల్లర ప్రయత్నాలకు, ఈ దుర్మార్గమైన ప్రయత్నాలకు బెదిరిపోయే వాళ్లెవరూ లేరు. వీటికి తట్టుకుంటాం, వీటిని కాళ్ల క్రింద వేసి తొక్కుతాం, ముందుకు పురోగమిస్తూనే ఉంటాం తెలంగాణ ఒక సమాజంగా . కానీ బెదిరిపోయి బేజారు కాము. రాష్ట్రం వచ్చిన శుభ సందర్భంలో, మనం వేడుకలు జరుపుకునే సమయంలో ఇంత విషం కక్కే విధంగా, ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. పొరుగు రాష్ట్రం మీద ప్రేమ ఉంటే పోయి మీ దుకాణం, డబ్బా అక్కడ పెట్టుకోండి, మా రాష్ట్రంలో ఎందుకు? ఈ మీడియా హౌస్ మీద ఏమి చర్యలు తీసుకోవాలో దయచేసి శాసన మండలి గౌరవ సభ్యులు ఆలోచన చేయండి. మీరు ఏది ఆదేశిస్తే అది పాటించడానికి సిద్ధంగా ఉన్నాం . ఇంత దారుణమా? మీరు భరించలేరు అధ్యక్షా ! ప్రామిస్‌గా చెబుతున్నాను, ఇక్కడికి తక్కువ సమాచారమే తీసుకుని వచ్చాను. ఆ ఫూటేజీ ఉంది, పోలీసు డిపార్టుమెంటులో తెప్పించి పెట్టాను, రేపు శాసనసభ, శాసన మండలి సభ్యులు జాయింట్‌గా దాన్ని చూడండి. దయచేసి గౌరవ సభ్యులు ఈ మీడియా విషయంపై నిర్ణయం చేయండి, మేము ఫాలో అవుతామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, మొట్టమొదటి తెలంగాణా రాష్ట్రంలో, మొట్టమొదటి శాసన మండలి సమావేశాలలో, మొట్టమొదటి ముఖ్యమంత్రిగా తెలంగాణా ముఖ చిత్రాన్ని, వారి ఆలోచనల్ని, ప్రజలు ఇచ్చిన మ్యాండేట్‌కి అనుగుణంగా, అన్ని రకాలుగా దెబ్బ తిన్న , ఇబ్బందులు పడినటువంటి తెలంగాణ

బిడ్డలు గాని, తెలంగాణ గడ్డ గానీ, మా నీళ్లు మాకే, మా గనులు మాకే, మా నిధులు మాకే, మా ఉద్యోగాలు మాకే అనే నినాదంలో, సకల జనుల కోరిక మేరకు మా నాయకురాలు ప్రియతమ సోనియాగాంధీగారి చొరవతో తెలంగాణ రాష్ట్రం వచ్చిన నేపథ్యాన్ని ముఖ్యమంత్రి గారు చిత్రీకరించి వాస్తవ దృక్పథంతో చూపించి నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మేమందరమూ కూడా తెలంగాణా రాష్ట్ర పునర్నిర్మాణంలో రాబోయే రోజుల్లో మనసా వాచా తెలంగాణ అభివృద్ధికి, ప్రతి ఒక్క పనికి, మన హక్కులు కాపాడుకోవడానికి మనఃస్ఫూర్తిగా పని చేస్తాం . అది ఇరిగేషన్ ప్రాజెక్టు గానీ, పారిశ్రామికంగా గానీ, ఏదైనా సరే తెలంగాణ హక్కులను కాపాడడంలో, కేంద్రం నుంచి నిధులను తెచ్చుకోవడంలో, న్యాయపరంగా చట్టపరంగా మన భౌగోళిక హద్దులను కాపాడుకోవడంలో ఇన్క్లూడింగ్ పోలవరం ఇష్యూతో సహా అన్ని విషయాలలో ప్రభుత్వంతో ఉంటామని, అన్ని రకాలుగా నిర్మాణాత్మకమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

తెలంగాణా అభివృద్ధిలో మీకు కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభాపక్షం తరపున సంపూర్ణమైన, నిర్మాణాత్మకమైన సహకారంతో కలిసి వస్తామని తెలియజేస్తున్నాను. ప్రతిపక్షపార్టీగా ప్రజాపక్షంగా ఉండాలి కాబట్టి, వాచ్‌డాగ్‌లా ఉంటాం . మేము కూడా పరిపాలనలో ఉన్నాం కాబట్టి చెబుతున్నాం . మీరిచ్చిన హామీలన్నింటినీ ఇప్పటికిప్పుడు కాకపోయినా కొంచెం సమయం తీసుకున్నప్పటికీ, ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు కాబట్టి, చిత్తశుద్ధితో అమలు చేస్తారని, ఆ రకంగా భగవంతుడు అన్ని రకాలుగా మీకు శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నాను. మేము తప్పకుండా ప్రజల పక్షాన మా పాత్ర పోషిస్తామని స్పష్టం చేస్తున్నాం .

పోలవరం విషయంలో రెండు సభలలో తీర్మానం పెట్టాలని గౌరవ సభ్యులందరూ కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి మీరు రెప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నుంచి రిప్లై కూడా వచ్చింది. కానీ తెలంగాణా లెజిస్లేచర్ పరంగా మనం కూడా తీర్మానం చేయాలి. అక్రమంగా తీసుకొచ్చినఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలి. గిరిజన హక్కులను,

మన హక్కులను కాపాడుకోవడంలో, తెలంగాణ ఆస్తులను కాపాడుకోవడంలో మనం ముందడుగు వేయాలి. ఇందిరాసాగర్ ప్రాజెక్టుతో సహా నాలుగు గిరిజన గ్రామాల అస్తిత్వం ప్రశ్నార్థకమైన పరిస్థితుల్లో మీరు నాయకత్వం వహించండి. అఖిలపక్షాల వాళ్లు కూడా మీకు సపోర్ట్ చేస్తారని తెలియజేస్తున్నాను.

ఆ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇచ్చిన నేపథ్యంలో మనకు కూడా ఇవ్వాలి. అన్ని రకాలుగా నష్టపోయిన, వెనుకబడిన మన రాష్ట్రానికి కూడా స్పెషల్ స్టేటస్ ఇవ్వాలనే విషయాన్ని మీరు మెన్షన్ చేయలేదు. దాని గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

అడ్వకేట్స్‌కి కొంత కార్పస్‌తో సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారు. తెలంగాణా రాష్ట్రసాధనలో తమ వంతు పాత్ర పోషించిన కళాకారులకు, రచయితలకు కూడా ఆవిధమైన నిధిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఆవిషయం మీ ప్రసంగంలో చెప్పలేదు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న వారి గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. చెరువులు కబ్జా అయ్యాయి, వక్ఫ్ ప్రాపార్టీస్ కబ్జా అయ్యాయి, ఎండోమెంట్స్ భూములు అన్యాక్రాంతం అయ్యాయి, వీటన్నింటిని తిరిగి పొందడానికి ఒక కమిషన్ వేయండి. మేము పూర్తిగా సహకరిస్తాం . చెరువులను రక్షించుకోవాలి, అనేక రకాలుగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రక్షించుకోవడానికి ఒక కమిషన్ వేయండి. మేమందరమూ సహకరిస్తాం, ప్రభుత్వ ఖజానాని రక్షించుకోవలసిన బాధ్యత ఉంది. మీరు చేసే ప్రతి మంచి పనికీ మా నిర్మాణాత్మకమైన సహకారం ఉంటుంది. ప్రజలకి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలని, ఆ సందర్భంలో ప్రజా పక్షంగా మాపాత్ర తప్పనిసరిగా ఉంటుందని మొదటి సభలో మొదటి స్పీచ్ సందర్భంగా చెబుతూ ఈ మూడు విషయాలపై క్లారిఫికేషన్ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

6.20pm

6.20
సా.

جناب محمد علی شبیر (Sri Md.Ali Shabbir): جناب چیرمین صاحب! آج ہندوستان کی 29ویں نئی ریاست تلنگانہ کے چیف منسٹر جناب کے چندر شیکھر راؤ صاحب نے پہلی دفعہ کونسل کو مخاطب کرتے ہوئے تلنگانہ کیسا ہونا چاہئے، اس کا outlook انہوں نے بتایا کہ irrigation خاص طور پر، اور اسی طرح welfare اور power generation پر زور دیا جانا چاہئے، کیونکہ یہ تینوں ترقی کے لئے ضروری ہیں۔ جب تک پاور نہیں ہوگا، جب تک کوئی industries نہیں آئیں گے، کوئی I.T.companies نہیں آئیں گے، اور ہمارا نوجوان بے روزگاری کی طرف اور آگے بڑھے گا۔ اس لئے پاور بہت ضروری ہے، اور آپ نے کہا کہ میں بھی پانچ سال پاور منسٹر رہا۔ میں نے تلنگانہ میں بھوپال پلی جب پاور پلانٹس قائم کرنا چاہا تو لوگوں نے اعتراض کیا، لیکن ہم نے 1900 میگاواٹس کے تین پلانٹس وہاں پر قائم کئے۔ لوگ کہتے تھے کہ کتہ گوڈم میں بھی ممکن نہیں ہے، لیکن میں نے خود 500 میگاواٹ کا وہاں بھی foundation رکھا۔ لوگوں نے کہا کہ وہاں جو foundation لگاتے، اس کی منسٹری یا سی ایم کی سیٹ چلی جاتی، اس لئے واستو کی چکر میں وہاں کوئی سی ایم نہیں جاتے۔ میں نے کہا کہ جہاں واستو خراب ہے، وہاں میں جاتا ہوں، میں نے جا کر وہاں 500 میگاواٹ کا اس کا سنگ بنیاد رکھا۔ آپ کا action plan دیکھنے کے بعد ایسا معلوم ہو رہا ہے کہ آپ نے بہت زیادہ study کی ہے، ہمیں خوشی ہے کہ آپ بغیر دیکھے تلنگانہ کے ہر ضلع کے، ہر منڈل کے، اور ہر constituency کے بارے میں آپ نے جو study کی، میں آپ کو مبارک باد دیتا ہوں۔ میں اپوزیشن ہونے کے ناتے آپ سے وہ clarifications پوچھ رہا ہوں، کیونکہ آپ نے welfare کے قلمدان اپنے پاس رکھے ہیں۔ Welfare میں آپ نے ایس سیز کے لئے بارہ فیصد اور اقلیتوں، بالخصوص مسلمانوں کے لئے آپ نے بارہ فیصد تحفظات کا وعدہ کیا، لیکن آپ اپنی تقریر میں یہ بات نہیں بول پائے مگر آپ نے گورنر کے خطبہ میں اس بات کا ذکر کیا، آپ قابل مبارک باد ہیں، ان پچھڑے طبقات کو آگے بڑھانے کے لئے آپ کی بہت اچھی سوچ ہے، لیکن میں آپ سے گزارش کر رہا ہوں کہ ایمسیٹ کے نتائج آگئے ہیں، 29 جون کو کونسلنگ ہونے والی ہے۔ آپ یا تو کونسلنگ کی تاریخ کو آگے بڑھائیے یا پھر کونسلنگ سے پہلے آپ کو جو بھی دینا ہے، اقلیتوں کو یہ چار فیصد سے بڑھا کر بارہ فیصد، اور ایس سیز اور ایس ٹیز کو چھ فیصد سے بڑھا کر بارہ فیصد دینا ہے، وہ ابھی کونسلنگ سے پہلے ہی دینا پڑے گا، کیونکہ کونسلنگ کا notification نکلنے کے بعد آپ ایک سال تک کچھ نہیں کر سکتے، آپ next academic year تک ان کو کوئی benefit نہیں دے سکتے، اس کے اوپر آپ آفسرس کو بلا کر غور کیجئے اور technical طور پر بھی غور کیجئے کہ اس کو آپ کیسے کر سکتے ہیں۔ دوسری چیز ضلع نظام آباد بیڑی ورکرس کا ضلع ہے۔ آپ نے کہا کہ بیوہ عورتوں کی طرح بیڑی ورکرس کو بھی ہم ہزار روپے دیں گے، لیکن مرکزی حکومت کا ایک Circular آیا ہوا ہے اور اس میں اپریل 2014 سے جو بھی Provident Fund میں ممبر ہیں، ان کے لئے مرکزی حکومت نے امداد دینے کا وعدہ کیا تو کیا آپ کی ریاستی حکومت الگ دے گی اور مرکزی حکومت سے ہزار روپے، دو ملا کر دیں گے یا الگ الگ ہوگا؟ یا آپ جو بیڑی ورکرس Provident Fund میں ممبر نہیں ہیں، ان کو آپ الگ سے دیں گے؟ آپ اس میں تھوڑا clarity دیجئے، کیونکہ میرے پاس وہ Circular ہے، جس کی کاپی ابھی تو میرے پاس نہیں ہے جس میں مرکزی حکومت نے

اپریل 2004 سے بیڑی ورکرس کے لئے دو سو روپے سے بڑھا کر ایک ہزار روپے کئے ہیں۔ اقلیتوں کی بہبود کے لئے آپ نے کہا کہ آپ نے ایک ہزار کروڑ روپے کا بجٹ دیا، جبکہ متحدہ آندھرا پردیش کے اندر 1,027 کروڑ روپے کا بجٹ تھا، لیکن اب تلنگانہ بننے کے بعد آپ نے اس کو ہزار کروڑ روپے کیا ہے، 27 کروڑ تو ایسے ہی کم ہو گئے لیکن اضلاع بھی کم ہو گئے، مگر آپ جانتے ہیں کہ تلنگانہ کی مسلم آبادی 2001 کے census میں 9.2% تھی، لیکن اب تلنگانہ بننے کے بعد 14% سے زیادہ مسلم آبادی ہو گئی ہے، لہٰذا میں آپ سے گزارش کر رہا ہوں کہ آپ نے جو 1,000 کروڑ کا بجٹ کیا ہے وہ ذرا کم دکھائی دے رہا ہے۔ SC/ST کے لئے 50,000 کروڑ، 25,000 کروڑ رکھے گئے ہیں، جبکہ اقلیتوں کے لئے پانچ سال میں صرف پانچ ہزار کروڑ کئے ہیں تو اسی لئے میں چاہتا ہوں کہ پانچ ہزار کروڑ کے بجائے آپ دس ہزار کروڑ کر دیجئے کیونکہ ان لوگوں کے لئے اس سے پہلے 1,027 کروڑ کا بجٹ تھا، اب ایک ہزار کروڑ کا بجٹ ہے، یہ نہیں بولیں گے کہ یہ تلنگانہ کا ہے وہ آندھرا کا ہے۔ جب آپ نے مسلمانوں کو بارہ فیصد تحفظات دینے کا وعدہ کیا ہے، اور آپ نے ایک مسلمان کو ڈپٹی چیف منسٹر بنا کر ایک تاریخ بنائی ہے، اور ساتھ ہی ساتھ ریونیو منسٹر بھی دے کر ایک اور تاریخ بنائی ہے، میں آپ کو مبارکباد دیتا ہوں کہ آپ نے اچھا decision لیا، کیونکہ ریونیو کے ذریعہ جتنی ہماری مصیبتیں ہیں، آپ جانتے ہیں کہ حیدرآباد کی تاریخ میں یہاں نواب تھے، یہاں کے مسلمان جاگیردار تھے، ان سب کی زمینات ختم ہو گئیں، majority ہمارے آندھرا کے بھائیوں نے آ کر قبضہ کر لیا۔ تو اب ریونیو کے ساتھ ہی سب کیس ہیں، جتنی سرکاری زمینات تھیں، حکومت نے سیلنگ ایکٹ میں G لکھ دیا۔ اب آپ نے ایک مسلمان کو ریونیو منسٹر بنایا ہے، اقلیتوں کی زمینات اور جاگیریں چلی گئیں، آج ایکڑوں پر جا کر بے چارے فٹوں پر رہ گئے، فلاٹوں میں آ گئے، ایسی چھوٹی زندگی گزار رہے ہیں، جبکہ ان کے پاس ہزاروں ایکڑ زمین تھی، تو میں چاہتا ہوں کہ آپ ان لوگوں کے بارے میں سوچئے۔ اوقاف کے جتنے بھی ریونیو سے جھگڑے ہیں، 90% جھگڑے اوقاف اور ریونیو کے درمیان ہیں۔ آپ ریونیو اور اوقاف کے آفسرس کو بٹھا کر عدالتوں سے ان کو چھٹکارا دلائے۔ اگر وہ اوقاف کی زمین ہے تو اوقاف کو دلایئے، اگر حکومت کی زمین ہے تو حکومت کو دلایئے۔ یہ تصفیہ کروا کر آپ مسلمانوں کو اوقافی جائیدادوں کے ذریعہ بھی، حکومت کے علاوہ بھی ان اوقافی جائیدادوں سے بھی آپ مسلمانوں کو آپ فائدہ پہنچا سکتے ہیں۔ میرا آخری clarification یہ ہے کہ آپ کی manifesto book میں تلگو میں الگ ہے، انگریزی میں الگ ہے۔ تلگو manifesto کے اندر:

English Manifesto میں ابھی ہمارے سدھاکر ریڈی صاحب بتا رہے تھے کہ اس میں Crop loan below Rs.1.00 lakh بول رہے ہیں۔ یہاں جھگڑا ہے۔ Crop Loan اور رائیتو رونا لو، اس میں long term loan, short term loan, land development, other loans, gold loans رہتے، اس میں کافی چیزیں ہیں، یہاں تھوڑا clarity نہیں ہے، آپ وہ بھی clarity دے دیں، کیونکہ عوام میں crop loan اور agricultural loan پر difference of opinion آ رہا ہے۔ کیونکہ یہ کافی لوگ پوچھنے والے ہیں، میں زیادہ نہ پوچھ کر یہ چاہتا ہوں کہ آپ اہم چیز کا جواب دیں۔

**"ప్రతి ఒక్క రైతుకి లక్ష రూపాయల లోపు రుణమాఫీ"**

శ్రీ కె.చంద్రశేఖర రావు : సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు సహకారం అందిస్తామని చెప్పారు. వారికి ధన్యవాదాలు. పోలవరం తీర్మాన విషయాన్ని వారు ప్రస్తావించారు. మనం ఉభయ సభలను కూడా పొడగించుకొని పోలవరం తీర్మాన విషయం మీద మాట్లాడుదాం. పోలవరంతోపాటు హిమాచల్ ప్రదేశ్ దుర్ఘటన ఉంది. గతంలో తెలంగాణ అమరవీరులకు శాసనసభలో సంతాపం ప్రకటించలేదనే వెలితి మనకుంది. వాటితోపాటు మన రాష్ట్రప్రయోజనాలు మరియు బలహీన వర్గాల ప్రజల ప్రయోజనాలు కాపాడేటటువంటి తీర్మానాలు కూడా కొన్ని ఉన్నాయి. నాకు తెలిసి అవన్నీ కూడా దాదాపు 8, 9 తీర్మానాలు ఉండచ్చు. ప్రభుత్వమే ప్రవేశపెడుతుంది. మనం ఆ తీర్మానాలు రేపు ప్రవేశపెట్టుకుందామని కోరుతున్నాను. కబ్జాల మీద కమీషన్ వేయమని చెప్పారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల భయంకరమైన కబ్జాలున్నాయి. తప్పకుండా 100 శాతం వాటిపై కమీషన్ వేసుకుందాం. కళాకారులకు కార్పస్ ఫండ్ పెట్టడం సాధ్యం కాదు. ఎందుకంటె వారు కొన్ని వేల సంఖ్యలో ఉన్నారు. దానిని ఎలా చేయాలనే దాని గురించి మనం సానుభూతిగా ఆలోచించుదాం. కొన్ని ప్రొవిజన్స్ ఉన్నాయి. ప్రభుత్వంలో వాటిని ఎక్స్‌టెండ్ చేద్దాం.

جناب شبیر علی صاحب نے جو مسائل اٹھائے، میں ان کے بارے میں clarify کرنا چاہوں گا۔ یہاں پر دو چیزیں ہیں شبیر صاحب۔ جہاں تک reservations کا مسئلہ ہے، میں صاف کہہ چکا ہوں کہ تلنگانہ ریاست ایک weaker sections State ہے، اس میں کوئی شک نہیں ہے۔ اسی لئے، جس انداز میں ٹامل ناڈو ریاست تحفظات دے رہا ہے اور کرناٹک ریاست دے رہا ہے، اسی انداز سے ہمیں کرنا ہے۔ آپ تلگو بھی اچھا سمجھتے ہیں، اس لئے میں تلگو میں بولوں گا تا کہ ہمارے سب لوگ بھی سمجھ سکیں۔

తమిళనాడులో రామస్వామి నాయకర్ గారి నాయకత్వంలో చాలా పెద్ద ఎత్తున బలహీన వర్గాల కొరకు ఉద్యమం జరిగింది. ఉద్యమం ఫలించి, అక్కడ అన్నాదొరై శిష్యురాలు పేద ప్రజల కొరకు, ఏ బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని అనుకుంటున్నామో వారికోసం పార్టీ టపెట్టాలని నిర్ణయం చేసి, తమిళనాడులో రాజ్యాధికారం తీసుకోవాలని చెప్పి వారు పార్టీ పెట్టడం జరిగింది. ఆ పార్టీ పేరు

డి.కె. (ద్రవిడ కజగం) పార్టీ. ఆపార్టీ అద్భుతంగా గెలిచింది. ఉద్యమం చేసినవారే అధికారంలోకి వచ్చారు కాబట్టి, వారు అన్ని పనులు కూడా అద్భుతంగా ఇంప్లిమెంట్ చేశారు. అందువల్లనే తమిళనాడు వారు మొట్టమొదట 50 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. అది రిజెక్ట్ అయింది. కోర్టు కొట్టివేసింది. దాని తరవాత వారు Act No.45 of 1994 పేరుతో తమిళనాడు శాసనసభలో చట్టం పాస్ చేశారు. చట్టం పాస్ చేసుకొని, కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి దానిని 9వ షెడ్యూల్డ్‌లో పెట్టించుకున్నారు. దానివల్ల వారికి ఏ కేసులు అడ్డం వస్తలేవు. 69% of reservation is being implemented now. మొన్నీమధ్యనే ఇంకా కొంచెం పెంచారు. అది బహుశా 70 శాతం కూడా దాటిపోవచ్చు. It is being implemented on similar lines with that of Karnataka State. భారతదేశంలో ఎప్పుడైతే రెండు రాష్ట్రాలు చేయగలుగుతున్నాయో, we are not encroaching in to the powers of Government of India. మన రాష్ట్రపరిధిలో ఉండేటువంటి దానిలో మనం అడుగుతున్నాం. కాబట్టి, మనకు కూడా when it is possible for Tamil Nadu and Karnataka States, it has to be possible for Telangana State too. అకడమిక్ ఇయర్ అని మీరు చెప్పారు (శ్రీ షబ్బీర్ అలీ గారు) విజ్ఞులు.

اسی لئے اس academic year میں نہیں کر سکتے شبیر صاحب۔ اس میں کوئی court اس کو نہ روکے، اس لئے ہم بھی strategy سے آگے جائیں گے۔ دو چار مہینے کی بات ہے، کوئی بڑی بات نہیں ہے۔ ہم لوگ اچھی طرح سے کر سکتے۔ ہو سکتا انشاء اللہ اگلے بجٹ سیشن کے اندر ہی میں پھر ایک بار legislature کو بلاؤں گا خاص یہی resolution پاس کرنے کے لئے۔ اگر ضرورت پڑے تو پندرہ بیس دن میں رمضان کا مبارک مہینہ آرہا ہے تو اسی مہینے کے اندر ہی ہم لوگ اس کو پاس کر سکتے ہیں، وہ ہم کر سکتے ہیں۔ یہی طریقہ گریجنوں کے لئے بھی اپنایا جائے گا تو ان لوگوں کے لئے بھی ہوگا، اسی لئے reservations بالکل عمل میں آئیں گے، میں پورا یقین رکھتا ہوں۔ جن لوگوں کے ارادے پکے ہوں، ان کے لئے راستے نکل آتے ہیں، جو لوگ نیک امید سے جاتے ہیں، بالکل ان کے ساتھ انصاف ہوتا ہے، اللہ تعالی کا بھی کرم ہوتا ہے تو وہ ضرور ہو جائے گا۔ بیڑی ورکرس کا مسئلہ بھی آپ نے اٹھایا، اس کے لئے بھی ہمیں تھوڑا وقت لگے گا کیونکہ اس کو enumerate کرنا پڑے گا۔ آپ کے ضلع میں بھی کافی بیڑی ورکرس ہیں، میرے پاس بھی تھے تو ایک وقت ہماری ریاست میں سات لاکھ بیڑی ورکرس تھے، ابھی کم ہوتے جا رہے ہیں، بیڑی کمپنیز بھی بند ہوتے جا رہے ہیں، جیسے جیسے سگریٹ بڑھ رہا ہے، ویسے وہ بند ہوتے جا رہے ہیں۔ تو یہ لوگ حقیقت میں کتنے لوگ ہیں، مرکز کتنے لوگوں کی امداد کر رہا ہے، مرکز نمبر دیکھ کر امداد کرتا ہے، جن کے پاس نمبر نہیں ہیں، مرکز ان کو امداد نہیں دیتا۔ مرکز جتنے لوگوں کی امداد کرتا ہے، وہ کرنے دیجئے، باقی جن کو وہ ہزار روپے نہیں ملتے، ہم ان لوگوں کو ریاست میں cover کر لیں گے۔ اس طرح سے کل ملا کر ان کو cover

کرلیا جائے گا۔ سبھی کو ایک ہزار روپے مل جائیں گے۔ اس کی ہم چھان بین کریں گے۔ مرکز سے بھی بات کریں گے۔ اگر وہ لوگ نہ بھی دیں تو ہم cover کرلیں گے۔ جہاں gap ہوتا ہے، اس کو ہم fulfil کرلیں گے، وہ ہزار روپے ان کو پہنچادیں گے۔ کسی بھی طرح سے ان کو ایک ہزار روپے ملنے چاہئیں، مرکز سے بھی ملے، ہمارے پاس سے بھی ملے، ان لوگوں کو آرام سے فائدہ پہنچ جائے گا۔ اسی طرح اقلیتوں کے بجٹ کے بارے میں بھی آپ نے ذکر کیا۔ میں نے کئی بار کہا کہ پہلے ایک فیصد بجٹ بھی نہیں دیا جاتا تھا لیکن اب اچھی شروعات کرنے کے مقصد سے میں نے اس کو شروع کیا۔ میرا یہ وعدہ تھا کہ ہم ہزار کروڑ کے بجٹ سے شروع کریں گے۔
دوسری بات میں آپ کو یہ بتانا چاہوں گا کہ میں نے پچاس ہزار کروڑ کی امداد کا دلتوں سے وعدہ کیا۔ دوسرے جو پچاس ہزار ہیں، اس میں ہمارے تین بھائی ہیں، بی سی بھائی بھی ہیں، گریجن بھی ہیں اور ہمارے مسلمان بھائی بھی ہیں۔ ان پچاس ہزار کروڑ میں مسلمانوں کا بھی حصہ ہے، اور وہ ہزار کروڑ کے علاوہ ہے، آپ مجھ پر یقین کیجئے، دیکھتے جائیے آپ کیا ہوتا ہے۔ مجھے پورا concern ہے، میں جانتا ہوں ، میں ایک اچھے خاندان میں پیدا ہوا، پل بڑھ کر کیسے جیتے ہیں، بچپن سے مجھے پڑوسیوں کا اندازہ ہے۔ آج تک بھی ہم لوگ بغیر حلال کے گوشت نہیں کھاتے ہو، وہ تلنگانہ کی تہذیب ہے۔ اسی لئے آپ بے فکر رہئے، 100% جس انداز سے کرنا چاہئے، مجھے پوری توجہ ہے، یہاں کے مسلمان اگر ادھورے ہیں تو یہ ریاست کے لئے اچھا نہیں ہے، یہ بات آپ بخوبی جانتے ہیں، میں نے خود یہ مسئلہ مرکز میں اٹھایا تھا جب میں مرکز میں منسٹر تھا، پھر کمیٹی کی تشکیل میری طرف سے ہی ہوئی تھی، پہلی میٹنگ میں میں نے ہی اس مسئلہ کو اٹھایا تھا کہ مسلمانوں کو اس طرح سے ادھورا نہیں چھوڑا جا سکتا ہے، یہ ملک کے لئے اچھا اور مناسب نہیں ہے، اور میں اچھی طرح سمجھتا ہوں کہ ریاست میں کوئی

మైనారిటీలకు రిజర్వేషన్ ఇవ్వాలి, ఎస్టీలకు రిజర్వేషన్ ఇవ్వాలి. ఇవ్వాలంటే ఏమి చేయాలి? రెండు అంశాలు అవలంభించాలి. మన దగ్గర కొన్ని అనుమానాలున్నాయి. గతంలో ఇచ్చినటువంటి 4 శాతం ఏదైతే ఉన్నదో అది బి.సీల నుండి తీసుకున్నారు. అదనంగా మనం మైనారిటీలకు ఇచ్చుకోవాలి, అధనంగా ఇంకో 6శాతం గిరిజనులకు ఇచ్చుకోవాలి. ఇంకో 18 శాతం అదనంగా మనకు పెరుగుతుంది. అప్పుడూ, రిజర్వేషన్ పెంచుకోవాలంటే అత్యవసరంగా క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకొని, మూడు మాసాల్లో రిపోర్టు ఇవ్వాలని చెప్పి, సిట్టింగ్ జడ్జీలతో గాని, రిటైర్ జడ్జీలతో గాని రెండు కమీషన్లు అపాయింట్ చేయాలి. ఆ స్టాటిస్టిక్స్ వ్యవహారమంతా తెప్పించి, ఎందుకు ఇక్కడ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సి వచ్చింది అనే దానిని మనం, What is the provocation? Why is that, there is a need for Muslim reservation in Telangana? These things need to be justified. దాని ప్రకారంగా మనం చట్టసభల్లో పాస్ చేసుకొని, ఇంప్లిమెంటేషన్ మొదలు పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి అడిగితే automaticగా మనకు వచ్చే ఆస్కారం ఉంటుంది.

بھی طبقہ neglected ہوجائے تو وہ ریاست کیلئے اچھا نہیں ہے۔ جیسا کہ ہمارے جسم میں ہر عضو اچھا ہونا چاہئے، ویسے ہی ہر قوم اچھی رہنی چاہئے، ہر مذہب کے لوگ اچھے رہنے چاہئیں۔ تو وہاں پر کچھ باتیں اٹھائی جارہی تھیں کہ مذہبی طور پر reservations نہیں دینا، اسمبلی میں میں نے ان کو بتایا کہ جو economically backward ہیں، ایک کمیشن قائم کریں گے، اس کی رپورٹ اور ریکارڈ لے لیں گے، اس کے مطابق عمل کریں گے، کیا آپ کو اس پر اعتراض ہے؟ تو ان لوگوں نے کہا کہ مسلمان بول کے نہیں بولنا، میں نے کہا کہ ٹھیک ہے، مسلمان بول کر نہیں بولیں گے۔ لیکن یہ مسلمانوں کے لئے ہوجائے گا، آپ جو criteria بول رہے ہیں، اسی کے مطابق ہم دیں گے، ہم کو کوئی اعتراض نہیں ہے، یہ میں نے کہہ دیا۔ اسی طرح آپ نے wakf lands کے بارے میں کہا۔ ابھی بھی کافی wakf lands موجود ہیں۔ جو چلے گئے، اس کے بارے میں ہم لڑیں گے، لیکن کل میں جائزہ لے رہا تھا تو 85 ہزار ایکڑ زمین ابھی بھی موجود ہے، اس کو محفوظ کرنے کے لئے میں نے کہا ہے، اس کو fencing کرنے کے لئے جتنی بھی رقم کی ضرورت ہو، آپ حکومت سے لے لو۔ جو وقف جائدادیں بچی ہوئی ہیں، وہ ہمارے ہاتھ میں ہیں، ان کو بچاؤ، باقی جو جائیدادیں چھینی گئی ہیں، ان کو کس طرح سے واپس لیا جائے، ہم لوگ اس کی ایک strategy بنالیں گے۔ مسلم دانشوروں کی جب میٹنگ ہوگی، انشا اللہ اس میں میں آپ لوگوں کو بلالوں گا، ضرور ہمارے مسلم نمائدے چاہے وہ ایم ایل ایز ہوں یا ایم ایل سیز ہوں، جتنے بھی لوگ ہوں گے، دانشوروں کے ساتھ بیٹھ کر ہم اس بارے میں فیصلہ لیں گے۔ اس وقت ہم اس پر زیادہ روشنی ڈال سکتے ہیں، یہ باتیں کہنے کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

రైతులకు సంబంధించిన వ్యవహారం ఏదైతే ఉందో, దానిని అప్పుడు చెప్పాం, ఇప్పుడు చెబుతున్నాం. ఇందాక నేను చెప్పినప్పుడు స్పష్టంగా చెప్పాను. పంట కోసం తెచ్చుకున్న రుణాలు వారు బంగారం పెట్టి తెచ్చుకున్నా ప్రభుత్వం వాటిని మాఫీ చేస్తది. నిన్ననే నేను బ్యాంకర్లతో మాట్లాడితే 22లక్షల నుండి 26లక్షల రైతు కుటుంబాలకు దీనితో లాభం జరుగుతుంది. 2011దా, 2014 క్రాఫ్ లోనా అనే restriction ఏమీ లేకుండా ఇచ్చేయాలని నిర్ణయం తీసుకున్నాం. మంచి పద్ధతిలో దాదాపు 98 శాతం కుటుంబాలకు లాభం జరుగుతుంది. కాబట్టి, దీనిని తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తాం. ఎవరికీ అనుమానం అవసరం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః గౌరవ ముఖ్యమంత్రి గారు గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపడానికి ఏదైతే కొన్ని అనుమానాలున్నాయో వాటిని చాలా మటుకు తీర్చడం జరిగింది. ప్రధానంగా సంతోషకరమైన వార్త ఏమంటే.. ముఖ్యంగా

నాలుగు సంక్షేమ శాఖలు ఏవైతే ఉన్నాయో, వాటిని తన దగ్గరే పెట్టుకొని, వెల్ఫేర్ స్కీమ్స్ ధనం దుర్వినియోగం కాకుండా వాటిని వారే స్వయంగా తన దగ్గర పెట్టుకొని పర్యవేక్షించడం చాలా సంతోషకరమైన వార్త. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే సంక్షేమ పథకాలకు కేటాయించిన డబ్బు ఏదైతే ఉన్నదో, వాటిని రోడ్లు, అవుటర్ రింగురోడ్డు వేయడానికి కాని ఇతరత్రా చాలా మార్గాల్లో డబ్బు దుర్వినియోగం కావడం జరిగింది. దాని దరిమిలానే ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్‌ని తీసుకురావడం జరిగింది.

**6.40 సా.** అదేవిధంగా బిసి సబ్‌ప్లాన్‌ని కూడా కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. మన తెలంగాణాలో సుమారు 85 శాతం మంది సామాజిక తెలంగాణాలో ఉన్నారని చెప్పవచ్చు. ఎందుకంటే, ఇక్కడ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఉన్నాయి కాబట్టే ఈ ప్రాంతం సామాజిక తెలంగాణాగా ఏర్పాటయింది. తమరు ఎస్సీలు, ఎస్టీలకు మైనారిటీలకు వ్యతిరేకం కాదని చెప్పారు. వీరికి కేటాయించిన డబ్బులు సుమారు 25కోట్లు మాత్రమే ఉంది. ఇది చాలా తక్కువ శాతంలో ఉంది.

శ్రీ కె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, ఒక్క విషయం దళితులతో బిసిలను పోల్చడం సరికాదు. ఎందుకంటే, మీరు కళ్లు మూసుకుని రాండం గా ఏ జిల్లా అయినా ఎంపిక చేసుకోండి మీ ఇష్టం. ఏ ప్రాంతంలో ఉన్న గ్రామ పంచాయతీలోనైనా మీరు అడిగితే ఎక్కువగా దళితులే ఉన్నారనే సమాధానం వస్తుంది కాబట్టి, దాదాపు 90 శాతం వరకూ పేదరికం, అంటరానితనం సమస్యలు ఉన్నాయి. దానితోపాటు వారిలో విద్యావంతుల శాతం కూడా చాలా తక్కువగా ఉంది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా వీకర్‌సెక్షన్ల అభివృద్ధికి తగిన ప్రణాళికలు రచించి, అవి అమలయ్యేలా తగిన చర్యలు తీసుకుందాం. కానీ దళితులతో కంపారిజన్ మాత్రం చేయవద్దు.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, దళితులతో కంపారిజన్ చేయడం లేదు. గతంలో బిసిలలో 93 కులాలు ఉండేవి. గతంలో డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మరికొన్ని కులాలను ఇందులో చేర్చడం జరిగింది.

దానివలన వీటి సంఖ్య పెరుగుతోంది. గతంలో మైనారిటీలకు, బి.సిలకు రిజర్వేషన్లలో 4 శాతం కేటాయించారని తమరే అన్నారు. వీటిల్లో కూడా బిసి'ఇ' అనే కేటగిరిని కూడా పెట్టారు. ఆ రకంగా రిజర్వేషన్లను కూడా కాపాడతారని చెప్పారు. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని మీరు సహృదయంతో బడ్జెట్ పెంచవలసినవసరం ఎంతైనా ఉందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ తెలంగాణా ఉద్యమంలో ఉద్యోగస్తులు కూడా పాలుపంచుకున్నారు కాబట్టి వారి పదవీ విరమణ వయస్సును కూడా 58 నుంచి 60 సంవత్సరములకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పై అంశాలను ముఖ్యమంత్రిగారు సహృదయంతో అంగీకరిస్తారని కోరుతున్నాను. మరొక విషయం ఏమిటంటే గిరిజన తండాలలో కల్తీ మద్యం త్రాగడం వల్ల ఎక్కువమంది చనిపోవడంతో చాలామంది స్త్రీలు చిన్నతనంలోనే విధవరాళ్లుగా మారవలసి వస్తోంది. కాబట్టి వీటిపైన కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే వైద్య కళాశాలలో సీట్లు కూడా తగ్గుతున్నాయి. అవి తగ్గకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఇండస్ట్రియల్ పాలసీ కూడా పెడతామని అన్నారు. అది చాలా మంచి ఆలోచన. భవిష్యత్తులో మన ప్రాంతంనుండి పరిశ్రములు తరలిపోకుండా, ఇంకా క్రొత్త పరిశ్రములు రావడానికి దీనివల్ల ఆస్కారం ఉంటుంది. అదేవిధంగా ఔటర్ రింగ్‌రోడ్డు, మెట్రోరైలు ప్రాజెక్టు పనులు కూడా పూర్తిఅయ్యే దశలో ఉన్నాయి కాబట్టి మన హైదరాబాదును త్వరితగతిన మరింత అభివృద్ధిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, ప్రధానంగా ముఖ్యమంత్రిగారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ కర్తగా యావత్ తెలంగాణా ప్రాంతంలో పోరాటం చేసి ఒక కీలకమైన పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ కూడా కీలకమైన పాత్ర పోషిస్తే, కేసిఆర్‌గారు టిఆర్ఎస్ పార్టీని స్వంతంగా స్థాపించి కీలకమైన పాత్ర పోషించారు. ఈరోజు గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తూ, చాలా విషయాలు ప్రస్తావించారు. 1990వ సంవత్సరంలో డా. మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా

ఉన్నప్పుడు ఆయన క్యాబినెట్‌లో నేను ఎక్సైజ్ మినిస్టరుగా ఉండేవాడిని. ఆ కాలంలో హైదరాబాదులోని ఓల్డ్ సిటీలో రైడ్స్ అయ్యాయి. హౌజ్‌లో లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి దాదాపు రెండురోజులపాటు చర్చ జరిగింది. నేను అన్ని అంశాలను నోట్‌చేసుకుంటున్నాను. రిప్లయ్ ప్రారంభించడానికి 10 నిముషాల ముందు ఆయన హౌజ్‌లోకి వచ్చి నన్ను పిలిచి నువ్వు రిప్లై చెపుతావా, నేను చెప్పనా అన్నారు. మీరే చెప్పండని నేను అన్నాను. నువ్వే చెప్పు నేను ఇక్కడే ఉంటానని అంటే సరేనని నేను వెళ్ళి నా స్థానంలో కూర్చున్నాను. అప్పటికి నాలుగైదు పేపర్లు అయిపోయాయి. ఆయన మళ్ళీ నన్ను పిలిచి నేనే రిప్లై ఇస్తాను, నువ్వు అన్నీ గమనించు, నీకు భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. అసలు ఆ చర్చలు ఎంత వివాదాస్పదంగా ఉన్నాయంటే, మా పార్టీ సభ్యులే మా ప్రభుత్వంమీద ఆరోపణలు చేయసాగారు. ఆ పరిస్థితులలో శ్రీ చెన్నారెడ్డిగారు రెండుగంటలపాటు ఆయన సరళిలో బ్రహ్మాండంగా జవాబు చెప్పారు. ఆ సమయంలో ప్రతిపక్ష నాయకులుగా శ్రీ ఎన్.టి.రామారావుగారు ఉన్నారు. శ్రీ మర్రి చెన్నారెడ్డిగారికి సగానికి సగం మంది నుంచి అభినందలు వచ్చాయి. సభలో లేవనెత్తిన అంశాలకు శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు చెప్పిన సమాధానానికి మనం కంపేర్ చేయడానికి వీలు లేదు. ఆయన ఎంత బ్రహ్మాండంగా సమాధానాలు చెప్పారంటే ఈ రోజున కేసిఆర్‌గారు చెప్పిన విధానానికి నాకు ఆయన జ్ఞాపకం వచ్చారు.

(సభలో సభ్యుల కరతాళ ధ్వనులు)

అందుకు వారిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తూ, కొన్ని విషయాలను నిర్మొహమాటంగా చెప్పాలి. ఎందుకంటే, కేసిఆర్‌గారు మొదటి నుంచి శ్రీమతి సోనియాగాంధీగారిని అభినందిస్తూనే వచ్చారు. ఈయనకి ఆవిడ మీద ఎంత అభిమానం ఉందో, ఆవిడకి కూడా ఈయన మీద అంతే అభిమానం ఉంది, ఆ విషయం నాకు తెలుసు. మేము ఊహించినదానికంటే ఎక్కువగా కేసిఆర్‌గారు శాసనసభలో కూడా నిర్మొహమాటంగా ఆవిడకి ధన్యవాదాలు తెలియజేశారు. అందుకు ఆయనకు మా తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే

మా శాసనమండలి సభ్యుల ఉద్దేశ్యం ఏమిటంటే, గవర్నరుగారి అడ్రస్‌లోనే శ్రీమతి సోనియాగాంధీ గారికి థాంక్స్ చెపుతారేమోనని అనుకున్నాము అయినప్పటికీ ఇప్పటికైనా ఆ ఆలోచన చేయండి.

ఇక ఇరిగేషన్‌కు సంబంధించి యావత్ తెలంగాణా ప్రజలు చాలా ఆందోళన పడ్డారు. తెలంగాణా ప్రాంతానికి మొత్తం లిఫ్ట్ ఇరిగేషనే ఉంది. ఇందుకోసం వేలకోట్లరూపాయలు ఖర్చు అవుతుంది. కేసిఆర్‌గారి భుజస్కంధాలపైన ఈ రాష్ట్రప్రభుత్వం ఉంది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. ఆయన గాలిలో మాట్లాడే మనిషి కాదు, ఆ నమ్మకం మాకు ఉంది. మరొక అంశం ఏమిటంటే, ఆంధ్ర పాలకులు మనయొక్క ఇంట్రెస్టును విస్మరించినప్పటికీ 2004 – 2007 వరకు అందరం కలిసే ఉన్నాము. మీరు అక్కడ, ఇక్కడ మంత్రిగా ఉన్నారు. మైనర్ ఇరిగేషన్ టిఆర్ఎస్ మంత్రికే ఉండేది. ఆనాడు వైఎస్ఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ పరిస్థితులలోనే తెలంగాణా అంశాన్ని మొదలుపెట్టి ఉంటే ఇంకా లాభం ఉండేదేమోనని నా యొక్క అభిప్రాయం.

ఏదిఏమైనా ముఖ్యమంత్రిగారు అనుకున్న కార్యక్రమాలను కచ్చితంగా చేపట్టి తెలంగాణా ప్రాంతం సస్యశ్యామలం అయితే అది చాలా హర్షదాయకమైన విషయం. కానీ, 10 సంవత్సరముల క్రిందటే ఇటువంటి అవగాహన ఉండి ఉంటే బాగుండేది. మనం విలువైన సమయాన్ని వృధా చేసుకున్నామేమోననేది నా భావన. ఇక రెండవ అంశానికి సంబంధించి ప్రభుత్వం చెప్పిన కార్యక్రమాలు, చేపడుతున్న అంశాలు, వీకర్ సెక్షన్స్ కొరకు ఏ రకంగా డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెపుతున్నారో ఇంకా ఇతర పథకాలు మొదలైనవన్నీ చేద్దామని అనుకుంటున్నారో వాటికి సంబంధించిన రెవెన్యూ రిసోర్సెస్ గురించి ఏమైనా ఆలోచన చేశారా? ఏ రకంగా ప్రభుత్వం నిధులను మొబలైజ్ చేద్దామని అనుకుంటున్నది? ఎందుకంటే, you have an ambitious plan in front of you, which definitely needs thousands of crores of money. దాని గురించి కూడా ఆలోచన చేసి ఉంటారు. వీటికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఏమైనా చెప్పదలచుకుంటే సరి, లేకపోతే ఎంబ్రాసింగ్‌గా ఉంటే మనసులో పెట్టుకుని సందర్భం వచ్చినప్పుడు చెప్పండి.

ఫీజు రీయింబర్సుమెంటుకు సంబంధించి రెండు రాష్ట్రాలు దాదాపు 10 సంవత్సరములని పెట్టుకున్నారు. దయచేసి ఈ ఫీజు రీయింబర్సుమెంటును ఆపకండి. తెలంగాణా ప్రాంతంలో చాలామంది పేదవారు చదువుకోవడానికి ఇబ్బందులు పడేవారు ఉన్నారు. ఈ ఫీజు రీయింబర్సుమెంటు వలన వారందరూ చదువుకోగలుగుతున్నారు. కాబట్టి, దీనికి సంబంధించి ప్రభుత్వం తగిన ఆలోచన చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఇప్పటికే విద్యాసంవత్సరం ప్రారంభమవుతోంది కాబట్టి దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవలసినవసరం ఎంతైనా ఉంది. మరొక అంశానికి సంబంధించి ఐటిఐఆర్ ప్రాజెక్టు ఇక్కడకు తీసుకురావడానికి ఏ అడ్డంకులు ఉన్నా, దానిని అధిగమించి మన హైదరాబాదుకు తీసుకువచ్చే ప్రయత్నం పూర్తిగా చేస్తే, అందుకు మా సహాయం ఎల్లప్పుడూ మీకు ఉంటుంది. అదేరకంగా రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలలో కూడా గతంలో మేము ఐదు శాతానికి మానిఫెస్టోలో పెట్టాము. దానికి చాలా ఇబ్బందులయ్యాయి. వీటికి సంబంధించి చాలామంది చాలారకాలుగా కోర్టుకు కూడా వెళ్ళారు. అదేరకంగా పోలవరానికి సంబంధించి కూడా గతంలోనే చెప్పాము. దానికి ఒక రిజల్యూషన్ను కూడా పెడతామన్నారు. వాటిని మనం ఎట్టి పరిస్థితులలో సాధించాలి. We cannot afford to lose so much of area. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మీకు అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తాయి. అలాగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 20 సంవత్సరముల నుంచి పనిచేస్తున్నవారు కూడా ఉన్నారు. వీటికి సంబంధించి కూడా తగిన ఆలోచన చేయాలి. వారందరూ మీ పైన చాలా ఆశలు పెట్టుకున్నారు కనుక దానిని కూడా మీరు సంపూర్ణంగా చేయడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఆరోగ్యశ్రీకి సంబంధించి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులను ఏ రకంగా చేస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులను కూడా నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలి. అలాగే నల్గొండ జిల్లాలోని నిమ్స్ ఆసుపత్రిని మరింత బలోపేతం చేయవలసినవసరం ఎంతైనా ఉంది. దయచేసి మేము అడిగిన అంశాలకు ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

7.00 రా.

శ్రీ అరికెల నర్సారెడ్డిః అధ్యక్షా, కొత్త రాష్ట్రంలో, కొత్త ముఖ్యమంత్రి గారు, కొత్త కౌన్సిల్‌లో రిప్లై ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా సుదీర్ఘంగా చెప్పారు. ముఖ్యంగా ఇరిగేషన్ మీద చాలా సమయం తీసుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి లిఫ్ట్ గురించి చెప్పడం జరిగింది. ముఖ్యంగా నాలుగైదు జిల్లాలకు సంబంధించిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు గురించి మాత్రం వారు మాట్లాడలేదు. ఆవిషయం గురించి మరచిపోయి మాట్లాడలేదా లేక మరేదైనా కారణం ఉందో తెలియదు. ప్రాణహిత–చేవెళ్ల క్రింద సుమారు 16లక్షల ఎకరాలుంది. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి పెద్ద ప్రాజెక్టు ఇది. దీనికి జాతీయ హోదా తెచ్చుకుని టేకప్ చేస్తే నాలుగైదు జిల్లాలలో సుమారుగా 16లక్షల ఎకరాలు సాగై సస్యశ్యామలమయ్యే అవకాశం ఉంది. కాబట్టి దీనిపై క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని అధికారంలోకి రాగానే తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి గారికి సవాలు ఎదురైంది. ధరలను నియంత్రిస్తామని గవర్నర్ గారి ప్రసంగంలో వాళ్లు చెప్పండం జరిగింది. సిమెంట్ బస్తా ధర రూ.200ల నుంచి రూ.300లకు పెరిగింది. వెంటనే చర్యలు తీసుకుని రూ.200లకు వచ్చేలా చూడాలి. లేకపోతే ఈ ప్రభుత్వం రాగానే సిమెంటు ధర పెరిగిందనే అపవాదు వస్తుంది కాబట్టి వెంటనే ఆ ధరలు తగ్గేలా చర్యలు తీసుకుంటారని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావుః అధ్యక్షా, పెద్దలు డి. శ్రీనివాస్ గారు కంగ్రాచ్యులేషన్స్ తెలిపారు. నాకన్నా వారు వయసులో పెద్ద వారు కాబట్టి నాకు దీవెనలు ఇచ్చినట్లుగా భావిస్తున్నాను. ITIR should come to Hyderabad, this is a prestigious project. International level లో software hub గా అమెరికాలోని సిలికాన్ వ్యాలీ, హార్డ్‌వేర్ హబ్‌గా చైనాలోని షాంజైన్ లు ప్రసిద్ధిగాంచాయి. ఈ రెండు చోట్ల చాలా పెద్ద ఎత్తున ఇంటర్నేషనల్ హబ్స్‌ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎవరైతే ఐటి దిగ్గజాలున్నారో ఈరోజు ఆ సిఇఓ ఆర్గనైజేషన్స్‌లో Hyderabad has been declared and defined as the second best destination for investments in the whole world, ఆ ప్రావోకేషన్స్‌తో ఐటిఐఆర్ ఇక్కడ పెట్టమని డిమాండ్

చేశారు. ఈ ఐటిఐఆర్‌ను అహ్మదాబాదుకు తరలించుకుపోవాలని ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు సుమారుగా వంద మంది లాబీయిస్టులను ఎంగేజ్ చేశారు. అయితే మనం డెక్కన్ పీఠభూమిలో ఉన్నాం, సిస్మోలాజికల్ డిజార్డర్స్ చాలా తక్కువ, హైదరాబాదులో ఉండే కాస్మోపాలిటన్ కల్చర్, ఫ్రీ లేబర్, ఫ్రీ ల్యాండ్స్, non-extreme climate, over cool , over heat లేకుండా ఉండే పరిస్థితులున్నాయి. ఈ విషయాలన్నీ చెప్పి ఐటి దిగ్గజాలు కేంద్ర ప్రభుత్వాన్ని ఇంప్రెస్ చేస్తే, అప్పటి గౌరవ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు ఈ ప్రాజెక్టును గ్రాంటు చేశారు. ఈ ప్రాజెక్టును యుపిఏ ప్రభుత్వం ఇచ్చింది. ఇక్కడే పెట్టాలని నిర్ణయం చేసి ఇచ్చింది. దీంట్లో భాగంగా రూ.6వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెడతామని చెప్పడం జరిగింది. హైదరాబాదుని విశ్వ నగరంగా చేస్తామని ఎందుకు చెబుతున్నామంటే, తెలంగాణాని సర్‌ప్లస్ పవర్ స్టేటుగా చేసి తీరుతామని ఎందుకు చెబుతున్నామంటే – ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టు గ్రౌండ్ అయితే వాళ్లు చెప్పిన ప్రకారం మొత్తం 50లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి, 20లక్షల మందికి డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ వస్తుంది, మరో 30లక్షల మంది ఇన్‌డైరెక్టుగా ఉపాధి ఏర్పడుతుందని చెప్పారు . ఇంత కంటె మించి మనకు ఇక ఏమి కావాలి. On any day, Hyderabad is bound to become the economic backbone of Telangana. అందువల్ల ఈ ప్రాజెక్టు గ్రౌండ్ కావాలంటే హైదరాబాదు ఒక అద్భుత నగరంగా మారితే తప్ప వాళ్లు రారు. congenial atmosphere వాళ్లకుండాలి. పెద్దలు డి. శ్రీనివాస్ గారికి హామీ ఇస్తున్నాను. సర్వశక్తులు ఒడ్డి ఈ ప్రాజెక్టు గ్రౌండ్ అయ్యేలా అందరమూ కలిసి నిర్ణయం తీసుకుందాం, ఆమేరకు చర్యలు తీసుకుంటాం .

రెవెన్యూ ఎలా సమకూరుస్తారో ఆలోచించండని అన్నారు. ఎలా ముందుకు పోవాలో కొన్ని స్ట్రేటజీస్ ఉన్నాయి. కొంచెం ధైర్యం కావాలి. కొన్ని ఎనామలీస్ ఉన్నాయి, ఇంతకు ముందు నేను చెప్పిన రేషన్ కార్డుల విషయాలాంటివి కొన్ని ఉన్నాయి. పడినప్పుడు కష్టాలు పడ్డాం, భగవంతుని దయ వల్ల ఐదేళ్ల వరకు ఎటువంటి ఎన్నికలు లేవు, except GHMC, అక్కడ ఇక్కడ మిగిలిపోయిన కొన్ని

మున్సిపాలిటీల ఎన్నికలు తప్ప ఐదేళ్ల వరకు no elections at all. మంచిగా కడుపు నిండా పని చేసుకోవచ్చు, I am ready to do that. అన్ని విషయాల గురించి చర్చించుకుని we will go ahead.

ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి కూడా శ్రీనివాస్ గారు చెప్పారు. I will keep it in mind. తాత్సారం చేయకుండా ఒక రెండు, మూడు రోజుల్లో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. విద్యార్థుల భవిష్యత్తు మనకి చాలా ముఖ్యం. ఇది మంచి స్కీము, చాలా మంచిగా నడుస్తోంది. I do not disturb that. At any cost, అది జరగవలసిందే. ఆంధ్రా పిల్లలను ఎలా అవాయిడ్ చేయాలో, దానికి ఏమి టెక్నిక్ అవలంబించాల న్నది అందరం కలిసి నిర్ణయం తీసుకుందాం. గవర్నమెంటు ఒక్కటే గాకుండా ఆల్‌పార్టీ మీటింగులో కూర్చుందాం. తెలంగాణ రాష్ట్రానికి చాలా ambitious programmes ఉన్నాయి కాబట్టి over burden గాకుండా ఏమి చేయాలో ఆలోచన చేద్దాం. రేపటికి అసెంబ్లీ అయిపోతుంది, very shortly, బహుశా ఎల్లుండి కావచ్చు, ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేద్దాం, క్విక్ డెసిషన్ తీసుకుందాం. పిల్లలకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో దెబ్బ తగలకుండా చూద్దాం. Fee reimbursement will be continued. I assure Sri D.Srinivas garu in this regard.

Contract employees ని రెగ్యులరైజ్ చేయమని కోరారు, ఆవిషయానికి సంబంధించి ఇబ్బంది లేదు. నర్సారెడ్డి గారు ప్రాణహిత–చేవెళ్ల గురించి మాట్లాడారు. గవర్నర్ స్పీచ్‌లో కూడా చెప్పాం . రైటింగ్‌లో ఉంది, అడ్రస్‌లో ఉంది . ఈ ప్రాజెక్టుకి నేషనల్ స్టేటస్ ఇవ్వమని ప్రధానమంత్రి గారిని ఆల్‌రెడీ అడిగాం . ఆల్‌రెడీ స్పీచ్‌లో ఉంది కాబట్టి మళ్లీ రిపీట్ చేయలేదు. For Pranahitha-Chevell project, we have all concern. నేను ఇంతకు ముందే చెప్పినట్లు – Telangana needs to be reinvented, Telangana needs to be reoriented, Telangana needs to be replanned. అందుకే అందరమూ కూర్చుని మాట్లాడుదాం . నేను అధికారులతో మాట్లాడి, ఇంజినీర్లతో, నీటిపారుదల నిపుణులతో మాట్లాడి వివరాలు మీముందు ఉంచుతాను. Whichever is better for us, ఏ స్ట్రేటజీ మంచిది, ఏ లైన్ మంచిది, ఏ లైన్ ముందు తీసుకుందామో అందరమూ కలిసి

సమిష్టిగా నిర్ణయం తీసుకుందాం . నేను చాలా బలంగా నమ్ముతున్నదేమంటే – ఇప్పుడు ఒక చిన్న పొరపాటు జరిగినా అది ముందు తరాలకు పెద్ద దెబ్బ కొడుతుంది. ఏ ఒక్కరు ఒంటెద్దు పోకడలకు పోయి తప్పు నిర్ణయాలు చేయ కూడదు. ఆదరాబాదరాగా పిచ్చిపిచ్చి పనులు చేసే సమయం కాదు ఇది. కొత్త రాష్ట్రం అవతరించిన సందర్భం ఇది. ఎంత కొత్తగా వచ్చిందో అంత అద్భుతంగా, అంత బలంగా ముందుకు పోవలసిన అవసరం ఉంటుంది కాబట్టి సంయమనం పాటిద్దాం, మనమందరమూ ఓపిక ఉన్న వాళ్లమే, మనమందరమూ సీనియర్ సభ్యులమే. చక్కని పద్ధతిలో తెలంగాణాని ముందుకు తీసుకపోవడానికి ప్రయత్నం చేద్దాం . ఆ భేషజాలు నాకు లేవని చెబుతున్నాను. I am with open mind. ఖచ్చితంగా ఆ ప్రకారం చేద్దామని మనవి చేస్తున్నాను.

సిమెంట్ ధరల గురించి సర్వారెడ్డి గారు చెప్పారు. వాస్తవంగా చెప్పా లంటే government has no control on the cement prices. That is in open competition. నార్మల్‌గా గవర్నమెంట్ ప్రాక్టీసు ఎలా ఉంటుందంటే, అబ్‌నార్మ ల్‌గా పెంచారు కాబట్టి వాళ్లను పిలిచి మాట్లాడుతాం, ఇంత పెద్ద ఎత్తున పెంచకూ డదు కాబట్టి పిలిచి నెగోషియేట్ చేద్దాం . రేపు తీర్మానాలు అయిపోయిన తర్వాత కొంత సమయం పడుతుంది. ఆ తర్వాత సిమెంట్ ఫ్యాక్టరీల వాళ్లతో మాట్లాడి చెబుతాం . అవసరమైతే నేను కూడా పర్సనల్‌గా వాళ్లతో మాట్లాడి ధరలు తగ్గించే పని చేద్దాం . గతంలో కూడా ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెంచారు. బిజినెస్‌మెన్ చాలా ఇంటెలిజెంట్స్. వాళ్లకు కూడా తెలుసు, పెంచినంత ఉండదు, గవర్నమెంటు interfere అవుతుందనే విషయం వాళ్లకు కూడా తెలుసు . కాబట్టి తప్పకుండా ఆవిషయంపై చర్యలు తీసుకుని ధరలు తగ్గించే ప్రయత్నం చేద్దామని మనవి చేస్తున్నాను. Contract employees will be regularised, 100% commitment ఉంది. ఆ పిల్లలు బాధ పడుతున్నారు, వాళ్లకు సోషల్‌రెస్పెక్ట్ లేకుండా పోయింది. ఎంత భారమైనా సరే 100% చేద్దాం .

డాక్టర్ కె. నాగేశ్వర్ః అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. తెలంగాణ సమాజానికి మీరు ఒక మంచి పిలుపుని ఇచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణా ఉద్యమానికి ఒక సింబల్. మీరు కూడా చదివిన యూనివర్శిటీ. 2018లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని Centenary Celebrations జరుపుకోబోతోంది. ఈ నాలుగేళ్లలో national standards తో యూనివర్శిటీని తీర్చిదిద్దడానికి మీ ప్రభుత్వ హయాంలో ఒక perspective plan evolve చేస్తే తెలంగాణ self-respect కి సింబల్‌గా ఉంటుంది. Knowledge hub development చేయడంలో ఒక initial step అవుతుంది. కాబట్టి దాన్ని పరిశీలించమని కోరుతున్నాను.

ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఆశతో అన్ని యూనివర్శిటీలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలలో పాల్గొన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా పరిమితులుంటాయి, దానికి మేము కూడా అంగీకరిస్తాం . కానీ ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి – యుపియస్‌సి మాదిరిగా ప్రతి సంవత్సరమూ ఒక జాబ్ క్యాలండర్‌ని పెట్టుకుని, వంద ఉద్యోగాలు ఇస్తారా, ఐదు వందలు ఇస్తారా, లేక వెయ్యి ఇస్తారా అన్నది నిర్ణయించుకుని, ఒక ఫిక్స్డ్ టైమ్ టేబుల్ పెట్టి సివిల్ సర్వీసెస్ తరహాలో నిర్వహించగలిగితే యూత్‌లో ఫ్రస్ట్రేషన్ పోతుంది. ఇప్పుడు ఐదేళ్లకు ఒకసారి డియస్సీ ఉంటుందా, పదేళ్లకు ఒకసారి గ్రూప్–1 ఉంటుందా అని అనుకుంటున్నారు. ఎటువంటి ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ ఉండవు కాబట్టి దాని గురించి ఆలోచించమని కోరుతున్నాను.

కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ గురించి ఆల్‌రెడీ చెప్పారు, చాలా సంతోషం . బయట ఇంకా కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఆందోళన ఉంది. కెసిఆర్ గారు ముఖ్యమంత్రి కాకముందు చాలా పవర్‌ఫుల్‌గా చెప్పారు, ముఖ్యమంత్రి అయిన తర్వాత కొద్దిగా వీక్‌గా చెబుతున్నట్లుంది అని అనుకున్నారు. అయితే ఈరోజు పవర్‌ఫుల్‌గానే చెప్పారు. మరొకసారి పవర్‌ఫుల్‌గా చెప్పి కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేస్తామని చెప్పండి.

చాలా ప్రైవేటు స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్, ఆఫీసులలో చిరుద్యోగులున్నారు. తెలంగాణా మూమెంటులో యాక్టివ్ రోల్ ప్లే చేశారు

వీళ్లంతా. దురదృష్టవశాత్తు వాళ్లకు ఏవిధమైన సెక్యూరిటీ లేదు. మేము గతంలో కూడా చెప్పాం, Comprehensive social security plan ని ఏ రూపకంగా చేస్తారో డీటెయిల్స్ వర్కవుట్ చేయండి.

ఐటిఐఆర్ గురించి మీరు చెప్పింది నిజం . 50లక్షల ఉద్యోగాలు వస్తాయి. కానీ అవి ప్రైవేటు రంగంలో వస్తాయి. ట్యాలెంట్ ఎక్కడ ఉంటే అక్కడ తీసు కుంటారు. ఈ ప్రాజెక్టు గ్రౌండ్ అయ్యే లోపల, ఈ మూడు సంవత్సరాల లోపల మన ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్‌ని మొత్తానికి ఒక క్వాలిటేటివ్‌గా టర్న్ ఎరౌండ్ చేయకపోతే మన బిడ్డలు ఆ అవకాశాలను అందుకోలేరు. దేశంలోనే పది శాతం ఎంప్లాయిబిలిటీ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ది. తెలంగాణా బిడ్డలు ఆ అవకాశాలను అందుకోవాలంటే మన ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్‌లో, హయ్యర్ ఎడ్యుకేషన్‌లో క్వాలిటేటివ్ టర్న్‌ఎరౌండ్ తెచ్చుకోవడానికి ఒక యాక్షన్ ప్లాన్ ఆలో చించండి. We will support that. ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఒక రియల్ కమిట్‌మెంటుతో మాట్లాడినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తూ, వీటిని పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, నాగేశ్వరరావు గారు being an academician చాలా చక్కగా ఉస్మానియా యూనివర్శిటీ సెంటీనరీ సెలబ్రేషన్స్ గురించి చెప్పారు. మనమంతా ఉస్మానియా యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వాళ్లమే. ఆ కన్‌సర్న్ మనకుంది. Osmania University is the pride of Telangana. Centenary celebrations చాలా గొప్పగా జరిగేలా, తప్పకుండా మీరు ఆశించిన విధంగా చర్యలు తీసుకుంటాం . I assure you, త్వరలో దానికి సంబంధించి ఒక మీటింగు పెట్టుకుంటాం . Accordingly, we will plan for Centenary celebrations of Osmania University and let us also try to keep up, improve and step up the dignity and decency of Osmania University on the national standards.

ఎంప్లాయిమెంటు గురించి చెప్పారు. ఈరోజు ఫ్యాషన్ మారిపోయింది, ప్రైవేటా లేక గవర్నమెంటా అన్నది సమస్య కాదు. ఇప్పుడు వాళ్లకు ఉపాధి చూపెట్టాలి, either private or government. గవర్నమెంటులో కొన్ని ఖాళీలున్నాయి,

కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం . కొత్త వ్యవస్థ ఉంది, ఒక సారి ఉద్యోగుల పంపిణీ జరిగి ఆ పంచాయితీ తెగిపోతే where do we stand అన్న దాని మీద ఒక అవగాహన వస్తుంది. I think it will take another two/ three months. దాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుందాం . నాగేశ్వర్‌గారూ, Exact గా మేము ఏది ప్రయత్నం చేస్తున్నామో అదే మీరు ఇంతకు ముందు చెప్పారు. ఐటిఐఆర్‌లో మన పిల్లలకి ఉద్యోగాలు రావాలంటే, ఐటి కంపెనీలలో అబ్జార్బ్ అయ్యేలా మన పిల్లల విద్యా సామర్థ్యాలను పెంచవలసిన అవసరం ఉంది, దాన్ని టర్న్ ఎరౌండ్ చేయవలసిన అవసరం ఉంది. Mere engineering గాకుండా ఆ ఐటిఐఆర్ ప్రాజెక్టులో పని చేయడానికి అర్హులుగా వారిని తయారు చేయవలసిన అవసరం ఉంది. తప్పకుండా దాన్ని చేద్దాం . దానికి సంబంధించిన డిస్కషన్ ఉంది. విద్యావేత్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం . తమరిని కూడా ఆహ్వా నించడం జరుగుతుంది. ఆ సందర్భంగా మీ అమూల్యమైన సలహాలను స్వీకరిస్తాం . ఈరోజు మంచి సలహాలు ఇచ్చినందుకు నాగేశ్వర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి రిప్లైపై స్పందించ డానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధనను సింగిల్ ఎజెండాగా పెట్టుకుని, తెలంగాణ ప్రజల మన్ననలను పొంది, ముఖ్యమంత్రి పదవి చేపట్టి, వారి నాయకత్వంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు పిఆర్‌టియు ఫ్రంట్ తరఫున చంద్రశేఖర్ రావు గారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

Employees friendly ప్రభుత్వంగా ప్రకటించినందుకు, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులకు ఒక ప్రత్యేక ఇంక్రిమెంటు ఇస్తామని గవర్నర్ ప్రసంగంలో తెలియజేసి నందుకు ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నేను వారికి కృతజ్ఞతలుతెలియ జేస్తున్నాను. ఒక విజన్‌తో వారు ముందుకు పోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో

వెనుకబడిన హరిజన, గిరిజన, మైనారిటీ మరియు వెనుకబడిన తరగతులకు సంబంధించిన శాఖలు తన దగ్గరే పెట్టుకుని ప్రత్యేకంగా దానికి బడ్జెటు కేటాయించి వారి అభివృద్ధిని కాంక్షించే విధంగా కార్యక్రమాలు చేపట్టినందుకు అభినందిస్తున్నాను. కానీ ఒక సూచన ఏమంటే – వాళ్లలో కూడా అభివృద్ధి చెందిన వాళ్లే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా అట్టడుగున ఉన్న ప్రతి కుటుంబం మనం కల్పించే ప్రయోజనాలను పొందే విధంగా కార్యాచరణ రూపొందిస్తే ఏ విజన్‌తోనైతే ముందుకు పోవాలనుకుంటున్నారో ఆ విజన్ సాకారం అవుతుంది కాబట్టి దాని మీద ఆలోచన చేయాలని కోరుతున్నాను. విద్యాపరంగా ఎలాంటి వసతులు లేక అట్టడుగున ఉన్న వాళ్లు చాలా ఉంది ఉన్నారు. మేము గతంలో ముఖ్యమంత్రిగారిని కలిసినపుడు – విద్య మీద వారికి ఒక ప్రత్యేక శ్రద్ధ మాకు కనిపించింది. బడుగు బలహీన వర్గాల విద్యార్థులలో మేము కార్పోరేటు విద్యను అభ్యసించలేకపోతున్నామనే భావనను తొలగించే విధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తామన్నందుకు నిజంగా నేను ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అభినందిస్తున్నాను. నాగేశ్వర్ గారు చెప్పినట్లుగా, నూతన ప్రభుత్వం మీద నిరుద్యోగులు, విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మన ప్రభుత్వం, మన పాలన మన రాష్ట్రంలో ఏర్పడినపుడు మాత్రమే మనకు న్యాయం జరుగుతుందని ఎంతో మంది నిరుద్యోగులు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొన్నారు. వాళ్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఆంధ్రా ప్రాంతం నుంచి తెలంగాణా ప్రాంతంలోని రంగారెడ్డి, హైదరాబాదు, ఇతర జిల్లాలలో అక్రమ పద్ధతుల ద్వారా వచ్చి ఉద్యోగాలను కొల్లగొట్టి వేలాది మంది పని చేస్తున్నారు. అక్రమ పద్ధతుల ద్వారా వచ్చిన వాళ్లను తిరిగి వాళ్ల ప్రాంతాలకు పంపి మన ప్రాంతంలో ఉండే నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇది నిరుద్యోగులకు, విద్యార్థులకు సంబంధించిన విషయం . తెలంగాణ ఏర్పడిన తర్వాత రిక్రూట్‌మెంటులో 20శాతం కోటా విషయంలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. 20శాతంలో ఆంధ్రా ప్రాంతంలో సెలెక్ట్ అయి తెలంగాణా జిల్లాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు వాళ్ల ప్రాంతాలకు వెళ్లడానికి సుముఖంగా ఉన్నారు . వారిని వాళ్ల

ప్రాంతాలకు పంపినట్లయితే మన ప్రాంతంలో ఉండే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీసు రూల్స్ లేకపోవడంతో ఆ వ్యవస్థ దశ, దిశ లేకుండా ఉంది. సర్వీసు రూల్స్ పెండింగులో ఉన్నాయి కాబట్టి లోకల్ కేటగిరీ క్రింద పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులను ఆర్గనైజ్ చేసి, విద్యా వ్యవస్థకి నష్టం జరగకుండా అన్ని ప్రమోషన్స్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలి. తెలంగాణా రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరిగేలా అపాయిమెంట్స్ విషయంలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది, ఆమేరకు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రాజేశ్వరరావుః అధ్యక్షా, ఎమ్మెల్యే, ఎంపీలకు వాళ్ల నియోజకవర్గాలలో కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా ఎమ్మెల్సీలకు కూడా ప్రభుత్వపరంగా కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: There are 14 amendments to the Motion of Thanks on Governor’s Address and they are before the House.

Now, the question is:

“That the Members of Telangana Legislative Council assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 11th June, 2014.”

(PAUSE)

The amendments are lost.

MR. CHAIRMAN: Now, the question is that the following motion moved by Sri Paturi Sudhakar Reddy is before the House.

“That the Members of Telangana Legislative Council assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 11th June, 2014.”

(PAUSE)

The motion was carried and adopted unanimously.